ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శనివారం 03, అక్టోబర్ 2026 | 16 పేజీలు



16లో...

## ఎస్ఐఆర్ పెండింగ్‌పై కలెక్టర్ సీరియస్

**ఇంటింటికీ వెళ్లాల్సిందే..**

**ఓటర్లను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు**

కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త: ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ దృష్టి సారించారు. నోటీసుల డెలివరీ నుంచి ఫామ్–6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం







వివరాలు లోపలి పేజీల్లో...

# గాంధీ బాటలోనే సమాజ ప్రగతి

**సత్యం.. అహింస.. శాంతి మార్గాల్లో పయనించాలి**

**ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్**

జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు దివాకర్ టిఎస్, అంకిత్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయా జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో కలెక్టర్లు పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సత్యాగ్రహం, అహింసాయుత పోరాటంతో స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ మార్గం సుగమం చేశారని అన్నారు. ఆయన సిద్ధాంతాలు దేశానికే కాకుండా ప్రపంచానికి మార్గదర్శకంగా నిలిచాయని పేర్కొన్నారు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా జరిగిన కార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు, రాజకీయ నాయకులు తదితరులు పాల్గొన్నారు.





సీఎస్‌లో...

## 8న ఖమ్మంలో ఇండియా కూటమి సమరశంఖం

**ఎలక్షన్ కమిషన్ ఓట్ల చోరీకి నిరసనగా ఈ నెల 2 నుంచి 8 వరకు నిరసన కార్యక్రమాలు**

**విలేకరుల సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్**

ఖమ్మం అక్టోబర్ 2, ప్రభాతవార్త

కేంద్రంలోని అధికార భారతీయ జనతా పార్టీ (బీజేపీ) ఒత్తిళ్లకు తలొగ్గి ఎలక్షన్ కమిషన్ ఆఫ్ ఇండియా (ఈసీఐ) రాజ్యాంగ విరుద్ధంగా వ్యవహరిస్తోందని, ఓటర్ల ఓట్ల చోరీకి పాల్పడుతూ ప్రజాస్వామ్యాన్ని విధ్వంసం చేస్తోందని జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుడు నూతి సత్యనారాయణ గౌడ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. స్థానిక సంజీవరెడ్డి

# కనగిరి గుట్టల్లో.. గ్రీన్ గోల్డ్



- మూడు దశాబ్దాల పాటు జూలూరుపాడు కేంద్రంగా డిపో, విస్తృతంగా వేలంపాటలు
- తెలంగాణతో పాటు ఏపీ నగరాల నుంచి వ్యాపారులు రాక లాంగ్ బాంబుకు ఇప్పటికీ భారీ డిమాండ్
- జిల్లాల పునర్వ్యవస్థీకరణ తర్వాత ఏన్కూరు కేంద్రంగా సేకరణ, నిల్వ, వేలం
- టెండర్ల ద్వారా కాంట్రాక్టర్లకు వెదురు సేకరణ పనులు
- ఛత్తీస్‌గఢ్, ఒడిశా కూలీలతో గుట్టల్లోనే వెదురు సేకరణ
- డిపోకు తరలింపు కోసం గుట్టలపై రోడ్లు, రవాణా మార్గాల అభివృద్ధి
- ఏటా ఎంత వెదురు సేకరణ !?.. ఖజానాకు ఎంత ఆదాయం !?

**1896లోనే కనకగిరి అటవీ ప్రాంత సర్వే**

జూలూరుపాడు, ప్రభాతవార్త : కనకగిరి గుట్టలు.. ప్రకృతి అందాలకు మాత్రమే కాదు.. విలువైన అటవీ సంపదకు కూడా నిలయాలు. ఎత్తయిన కొండలు, దట్టమైన పొదలు, విస్తారమైన వెదురు తోటలతో ఈ ప్రాంతం దశాబ్దాలుగా అటవీశాఖ దృష్టిని ఆకర్షిస్తోంది. ఇక్కడి వెదురు సాధారణ అటవీ ఉత్పత్తి కాదు... ప్రభుత్వానికి ఆదాయ వనరుగా, వ్యాపారులకు మార్కెట్ సరుకుగా, వందలాది కుటుంబాలకు ఉపాధి ఆధారంగా నిలిచిన 'గ్రీన్ గోల్డ్'....



సీఎస్‌లో...

## కోయ భాష పరిరక్షణకు సమష్టి కృషి అవసరం

**ఐటీడీఏ పీవో బి. రాహుల్**



సీఎస్‌లో...

భద్రాచలం, అక్టోబర్ 2(ప్రభాతవార్త): ఆదివాసీల భాష, సంస్కృతి, సంప్రదాయాలను పరిరక్షించేందుకు సమష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గిరిజన భవన్‌లో నిర్వహించిన 12వ కోయగోండి భాషా వర్క్‌షాప్‌లో ఆయన కోయ భాషలో ప్రసంగించారు. దేశంలోని వివిధ

## అక్రమ మైనింగ్‌పై ఉక్కుపాదం

సీఎస్‌లో...

**జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్**

**నిబంధనలు ఉల్లంఘించి ఖనిజాలు కొనుగోలు చేస్తే లైసెన్సుల రద్దు**

**వెలుగుమట్ల ప్రాంతంలో అక్రమ మైనింగ్ పై తనిఖీలకు ఆదేశించిన కలెక్టర్**

ఖమ్మం కలెక్టరేట్ అక్టోబర్ 2: (ప్రభాతవార్త)

అక్రమ మైనింగ్ ను సహించేది లేదని, ఉక్కుపాదం మోపి, కఠిన చర్యలు

# ములకలపల్లిలో ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

### బస్టాండ్ సెంటర్‌ను ఖీఎంజీ రోడ్‌ఖీగా నామకరణం చేయాలని
### ఏఐటీసీ రాష్ట్ర కార్యదర్శినరాటి ప్రసాద్ ప్రతిపాదన



**ములకలపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త :** ములకలపల్లి మండల కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ జయంతి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ములకలపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ కొరస చంద్రలేఖ, ఉప సర్పంచ్ పువ్వాల లలితారావు, ఆర్యవైశ్య సంఘం మండల ప్రెసిడెంట్ కొదుమూరి గోపాల్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ కొరస చంద్రలేఖ మాట్లాడుతూ.. భారతదేశ స్వాతంత్ర్య సంగ్రామంలో మహాత్మా గాంధీ పోషించిన పాత్ర అద్వితీయమైనదని కొనియాడారు. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే ఆయుధాలతో బ్రిటిష్ పాలనను గడగడలాడించి దేశానికి స్వాతంత్రం సాధించి పెట్టిన మహనీయుడు గాంధీజీ అని స్మరించుకున్నారు. ఆయన చూపిన శాంతి మార్గం ప్రపంచ దేశాలన్నింటికీ ఆదర్శప్రాయంగా నిలిచిందని, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ తమ జీవితంలో అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు.

**బస్టాండ్ సెంటర్‌కు ఎంజీ రోడ్‌గా నామకరణం చేయాలి**

ఏఐటీసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ మాట్లాడుతూ.. ముల కలపల్లి బస్టాండ్ సెంటర్‌ను ఖీఎంజీ రోడ్‌ఖీ (మహాత్మా గాంధీ రోడ్)గా నామకరణం చేయాలని ప్రతిపాదించారు. ఇందుకు సంబంధించి స్థానిక సర్పంచ్, ఉప సర్పంచ్, గ్రామ సెక్రెటరీల సమక్షంలో గ్రామ పంచాయతీ ద్వారా తక్షణమే తీర్మానం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ రాజకీయ నాయకులు బండి కొమరయ్య, శనగపాటి సీతారాములు, గోపి డాక్టర్, కరుటూరి కృష్ణ, బికమళ్ళ వేణు, శనగపాటి సుదర్శన్, మెరిసేటి సూరయ్య, వార్డ్ సభ్యురాలు ఊకె వెంకటమ్మ, ముదిగొండ శ్రీను, శనగపాటి రవి, కోదు మూరి నాగయ్య, ఓబులశెట్టి ప్రభాకర్, బికమల్ల సుధాకర్, చిరునవ్వుల శ్రీను, పైడమర్రి వెంకన్న, గంగిశెట్టి కామేశ్వరరావు, వాసురావు, అచ్చం సాయి, నరాటి రమేష్, చెవ్వ ప్రసాద్, పుష్పాల సాయి, ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.



## ఎస్ఐఆర్ పెండింగ్‌పై కలెక్టర్ సీరియస్

### ఇంటింటికీ వెళ్లాల్సిందే..
### ఓటర్లను కార్యాలయాల చుట్టూ తిప్పొద్దు

**కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** ఎస్ఐఆర్–2026 ప్రక్రియలో పెండింగ్ అంశాలపై జిల్లా కలెక్టర్ అంకిత్ దృష్టి సారించారు. నోటీసుల డెలివరీ నుంచి ఫామ్–6, 7, 8 దరఖాస్తుల పరిష్కారం వరకు ప్రక్రియను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో 5,858 నోటీసులు సర్వ్ చేయాల్సి ఉండగా.. ఐదు రోజులకు పైగా పెండింగ్‌లో ఉన్న 132 నోటీసులను వెంటనే పరిష్కరించాలని సూచించారు. భద్రాచలంలో 1,260 నోటీసులు పెండింగ్‌లో ఉండటంతో అక్కడ ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. బీఎల్ఓలు ఇంటింటికీ వెళ్లి పత్రాలు సేకరించాలని, ఓటర్లను అనవసరంగా కార్యాలయాలకు పిలిపించవద్దని స్పష్టం చేశారు. నోటీసులు అందని వారిని పునఃసందర్శించి సంప్రదించాలని, పేదలు, నిరక్షరాస్యులు, బలహీన వర్గాల అర్హులైన ఓటర్లకు అవసరమైన సహకారం అందించాలని తెలిపారు. మరోవైపు ఫామ్–6, 7, 8 దరఖాస్తుల్లో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న వాటిని ప్రాధాన్యతతో పరిష్కరించాలని ఆదేశించారు. అశ్వారావుపేటలో 1,910 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్న నేపథ్యంలో ప్రత్యేకంగా పర్యవేక్షించాలని సూచించారు. బల్క్‌గా వచ్చే ఫామ్–7 దరఖాస్తులను నిబంధనల ప్రకారం క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాతే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ స్పష్టం చేశారు.



## మహాత్మా గాంధీకి పోలీస్ కమిషనర్ నివాళులు

**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త** గాంధీ జయంతి సందర్భంగా ఖమ్మం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయబాబు, ఏసీపీలు నర్సింహారావు, సాంబరాజు, ఆర్ ఐ కామ రాజు, ఇన్స్పెక్టర్ సర్వయ్య, ఏవో కళావతి, పోలీస్ అసోసియేషన్ అధ్యక్షులు హేమనాథ్, పోలీస్ అధికారులు, సిబ్బంది మహా త్మాగాంధీకి నివాళులు అర్పించారు.

## గాంధీజీ సత్యం.. అహింసా మార్గాలు ఆదర్శం

### జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**కొత్తగూడెం క్రైమ్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ క్యాంపు కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ రోహిత్ రాజు గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పోలీసు అధికారులు, సిబ్బంది గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. కార్యక్రమంలో ఏఆర్ డీఎస్పీ సత్యనా రాయణ, సీఐలు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, ఇంద్రసేనారెడ్డి, కరుణాకర్, ఆర్ఐలు సుధాకర్, రవి, లాల్ బాబు, కృష్ణారావు, ట్రాఫిక్ ఎస్ఐ ప్రవీణ్ కుమార్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రతకు జాతీయ చట్టం తీసుకురావాలి



### హెల్త్ కార్డులు, పక్కా గృహాలు మంజూరు చేయాలి

**భద్రాచలం ప్రభాతవార్త, అక్టోబర్ 2:** జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు డిమాండ్ చేశారు. ఐజేయూ పిలుపు మేరకు టీయూడబ్ల్యూజే భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం భద్రాచలంలోని అంబేద్కర్ సెంటర్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి, పాత మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. జర్నలిస్టుల రక్షణ కోసం ప్రత్యేక జాతీయ చట్టం తీసుకురావాలని ఐజేయూ జాతీయ కౌన్సిల్ సభ్యుడు బి.వి. రమణారెడ్డి కోరారు. రద్దయిన వర్కింగ్ జర్నలిస్టుల చట్టాల కింద గతంలో ఉన్న చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త వేతన మండలి ఏర్పాటు చేసి జర్నలిస్టులకు హెల్త్ కార్డులు, క్యాష్‌లెస్ వైద్య సదుపాయం కల్పించాలన్నారు. అర్హులైన జర్నలిస్టులకు పక్కా గృహాలు మంజూరు చేయడంతో పాటు వారి పిల్లలకు పాఠశాల ఫీజులో 50 శాతం రాయితీ ఇవ్వాలని కోరారు. జర్నలిస్టులపై దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి సోముల గిరిప్రసాద్, పట్టణ అధ్యక్షుడు విజ్జిగిరి రాజాకిరణ్, బోనాల లక్ష్మీనరసింహారావుతో పాటు పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

### ఏడుగురు పట్టుబాటు..
### 4,870 నగదు, 52 పేకముక్కలు, నాలుగు సెల్‌ఫోన్లు స్వాధీనం



**ఖమ్మం క్రైమ్, ప్రభాతవార్త** కల్లూరు సబ్‌డివిజన్, ఏసీపీ వసుంధర యాదవ్ ఆదేశాల మేరకు ఎన్కూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని తిమ్మరావుపేట గ్రామంలో పేకాట స్థావరంపై పోలీసులు దాడి నిర్వహించారు. శుక్రవారం సాయంత్రం సుమారు 5:00 గంటల సమ యంలో తిమ్మరావుపేట గ్రామంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఏడుగురిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి ..4,870 నగదు, 52 పేకముక్కలు, నాలుగు సెల్‌ఫోన్లను పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనకు సంబంధించి చట్ట ప్రకారం కేసు నమోదు చేసి తదుపరి చర్యలు చేపడుతున్నట్లు ఏసీపీ వసుంధర యాదవ్ తెలిపారు. డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడటం లేదా ఇటువంటి పేకాట స్థావరాలను నిర్వహించడం చట్టపరంగా నేరమని, ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఏసీపీ హెచ్చరించారు. పేకాట, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచారం తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## దేశ సమగ్రత, ప్రజాస్వామ్యాన్ని కాపాడుదాం

### రాజ్యాంగ వ్యవస్థల నిర్వీర్యాన్ని అడ్డుకోవాలి
### సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్2 ప్రభాతవార్త**



దేశ సమగ్రతను, ప్రజాస్వామ్య విలువలను కాపాడుకోవడానికి ప్రతిఒక్కరూ నడుం బిగించాలని, మతోన్మాదం లేని సమసమాజ నిర్మాణం కోసం ప్రజలంతా ఐక్యంగా పోరాడాలని సిపిఐ జిల కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా పిలుపునిచ్చారు. జాతిపిత మహాత్మ గాంధీ జయంతిని పురస్కరించుకుని సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ పిలుపు మేరకు శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని రైల్వే స్టేషన్ సెంటర్లో శ్రీమత సామరస్య దినోత్సవంఘ ఘనంగా నిర్వహించారు. గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి దేశ సమగ్రతను, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తామని ప్రతిజ్ఞ చేశారు. సలిగంటి శ్రీనివాస్ అధ్యక్షత జరిగిన సభలో మేయర్ మూడ్ గణేష్, నాయకులు కంచర్ల జమలయ్య, వి పూర్ణచందర్ రావు, వాసిరెడ్డి మురళి, భూక్య దస్రు, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్ కె ఫహీమ్, కందుల భాస్కర్, కొమారి హన్మంతరావు, వి పద్మజ, రత్నకుమారి, శాంతి శ్రీ, నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు, జక్కుల రాములు, ఎండి యూసుఫ్, బండి నర్సింహా, దుర్గయ్య, బోయిన విజయ్ కుమార్, సత్యనారాయణాచారి, మండల రాజేశ్వరరావు, అన్నారపు వెంకటేశ్వర్లు, యాంద్ర మహేష్, జనార్దన్, నిమ్మల రాంబాబు, గిరి, షాహీన్, గుత్తుల శ్రీనివాస్ పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి..

**కొణిజర్ల అక్టోబర్ 02ప్రభాత వార్త:**



అర్హత కలిగిన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ టీయూడబ్ల్యూజే-ఐజేయూ ఆధ్వర్యంలో శాంతియుత ఆందోళన నిర్వహించారు. శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని కొణిజర్ల మండల కేంద్రంలోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఐజేయూ జిల్లా నాయకులు మోటపోతుల బాబురావు,కొర్లపాటి సురేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల సంక్షేమంపై పాలకవర్గాలు నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తున్నాయని అన్నారు. అర్హత ఉన్న ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో పగడాల మధు, ముత్తనబోయిన శ్రీనివాసరావు, అనంతోజు చంద్రశేఖర్, కవిద రాము, పాపగంటి నాగేశ్వరరావు, కంచేటి రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## టిప్పర్ ఢీకొని ఒక మహిళ మృతి, మరో మహిళ పరిస్థితి విషమం

**రఘునాథపాలెం, ప్రభాతవార్త అక్టోబర్ 2:**





ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం రేగులచలక సమీపంలో శుక్రవారం ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. కూలీలతో వెళ్తున్న ఆటోను టిప్పర్ ఢీకొనడంతో ఒక మహిళ అక్కడికక్కడే మృతి చెందారు. మరో మహిళ పరిస్థితి విషయమం ఖమ్మం రూరల్ కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రఘునాథపాలెం మండలంలోని వంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు 15మంది వెళ్లి ఆటోలో తిరిగి వస్తుండగా టిప్పర్ లారీ ఢీకొన్న ప్రమాదంలో దొంతు సరుపు భారతమ్మ(55) అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందగా, మరో మహిళ తలకి బలమైన గాయము తగలడంతో పరిస్థితి విషయమంగా ఉండడం, మిగతా 12 మంది గాయాలు పాలయ్యార ప్రస్తుతం వాళ్ల ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు.

## పేకాట స్థావరంపై పోలీసులు దాడి

**దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 2)**

దుమ్ముగూడెం మండల పరిధిలోని లచ్చిగూడెం గ్రామశివారులో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు దుమ్ముగూడెం ఎస్ ఐ శ్యాంప్రసాద్ తమ సిబ్బందితో కలిసి శుక్రవారం దాడి చేశారు ఈ దాడిలో పేకాట ఆడుతున్న ఆరుగురు వ్యక్తులను నాలుగు మోటార్ సైకిల్ లను అదుపులోకి తీసుకొని దుమ్ముగూడెం పోలీస్ స్టేషన్ కు తరలించారు దీనిపై ఎస్ ఐ శ్యాంప్రసాద్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## గాంధీకి ఘన నివాళులు

**వైరా టౌన్ అక్టోబర్ 2 (ప్రభాతవార్త)**

మున్సిపాలిటీ కార్యాలయంలో జాతిపిత మహాత్మా గాంధీ చిత్రపటానికి మున్సిపల్ చైర్పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ మురళీకృష్ణ పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కమిషనర్ రామచంద్రరావు గాంధీ



సేవలను స్మరించుకున్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమము లో ఎలక్ట్రికల్ డి ఈ రమేష్, ఏడి కిరణ్ మేనేజర్, ఏ ఈ నాగేశ్వరావు, సుధీర్, కౌన్సిలర్స్ ఫణితి సైదులు, నల్లమోతు శైలజ సురేష్, వేమూల రత్నాకర్, ఉండ్రు శ్యామ్ బాబు, లైన్ మెన్ జార్జి, కాంగ్రెస్ నాయకులు వువాళ్ళ రాము, తోటకూర శ్రీకాంత్, వుయ్యూరు రామకృష్ణ, బీర్యా నాగేశ్వరావు, మున్సిపల్ సిబ్బంది వెంకట్రావు, వెంకటకృష్ణ, పాషా, రాకేష్, రెడ్డి, గజ్జల శ్రీను, చింటు తదితరులు పాల్గొన్నారు.

## వన్య ప్రాణుల సంరక్షణపై పోస్టర్ ఆవిష్కరించిన సబ్ కలెక్టర్



**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

వన్యప్రాణుల సంరక్షణ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్ పోస్టర్ ను ఆవిష్కరించారు తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ టీ కరుణాకర్ రెడ్డి ఎంపీడీవో అంబటి శ్రీధర్ రాజు రేంజర్ ఉమా ఏడి నాగభూషణం తో కలిసి పోస్టర్ను ఆవిష్కరించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ వన్యప్రాణుల సంరక్షణ కోసం ప్రతి ఒక్కరు పాటుపడాలని వన్య ప్రాణుల కోసం ఉన్న చట్టాలను అమలు చేయాలని కోరారు

## బాల్యవివాహాలకు అవకాశం లేకుండా చేస్తాం మల్లవరంలో ప్రతిజ్ఞ



**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని మల్లవరం గ్రామంలో బాల్య వివాహాల నిర్మూలనకు అవకాశం ఇవ్వమని సర్పంచ్ కటి కి కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో ప్రజా ప్రతినిధులు అధికారులు ప్రతిజ్ఞ చేశారు శుక్రవారం బాల్య వివాహాల నిర్మూలన పై యాక్షన్ వర్క్ చిల్డ్రన్ తో కలిసి ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజు ఉపసర్పంచ్ యశోద పంచాయతీ కార్యదర్శి షేక్ సిద్ధిక్ మియా ఆధ్వర్యంలో పోస్టర్లు ఆవిష్కరించారు

## గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల నియామకం కోసం దరఖాస్తు చేసుకోండి

**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

మండల పరిధిలోని కుర్నవల్లి గ్రామంలో ఉన్న గెస్ట్ స్పెషల్ ఎడ్యుకేటర్ల పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలని కుర్నవల్లి హెచ్ఎం వట్టికుంట రూస్సీ రాణి తెలిపారు 2026 2027 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు విద్య అందించడం కోసం నియామకం చేపట్టడం జరిగిందని తెలిపారు అభ్యర్థులు స్పెషల్ ఎడ్యుకేషన్ లో బీఈడీ అర్హత కలిగి స్థానికుడై ఉండాలని అర్హులైన వారు ఈనెల 3 నుండి ఎనిమిదో తేదీ సాయంత్రం వరకు తమకు అందజేయాలని కోరారు

## ప్రణాళిక బద్దంగా పనులు పూర్తి చేస్తాం

**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**



తల్లాడ మేజర్ పంచాయతీలో ప్రణాళిక బద్దంగా పెరిగిపోయిన పనులు పూర్తి చేస్తామని తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు వెల్లడించారు శుక్రవారం తల్లాడ గ్రామపంచాయతీ గ్రామసభ సర్పంచ్ అధ్యక్షతన జరిగింది ఈ సందర్భంగా పంచాయతీలో సమస్యలు పేరుకుపోయాయని మండల స్థాయి అధికారులు గైర్హాజరవుతున్నారని సమస్యలు ఎవరికి చెప్పుకోవాలని మండల బిజెపి అధ్యక్షుడు చల్లానాగులు తీవ్రస్థాయిలో విరుచక పడ్డారు మన గ్రామసభలు మొన్న గ్రామసభలో పలు సమస్యలను అధికారులు దృష్టికి తీసుకురాగా ఈ గ్రామసభలో ఆ సమస్యలను ప్రశ్నించడం కోసం రాగ రాలేదని పంచాయతీలో అనేక సమస్యలు కుప్పలు తెప్పలుగా ఉన్నాయని వెల్లడించారు దీంతో సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు పంచాయతీ కార్యదర్శి ఆర్ శ్రీహరి కృష్ణ వచ్చే సమావేశం కల్లా కొన్ని పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్ శ్రీధర్ రాజుఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి

# నేరాలు-దారుణాలు

## అంగన్వాడి వర్కర్లకు సన్మానం



**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా తల్లాడ మండలం బిజెపి అధ్యక్షుడు చల్లా నాగులు ఆధ్వర్యంలో అంగన్వాడి వర్కర్లను ఘనంగా సన్మానించారు పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని కూడా చేపట్టారు ఈ కార్యక్రమంలో తల్లాడ సర్పంచ్ పెరిక నాగేశ్వరరావు ఉప సర్పంచ్ కర్నాటి లక్ష్మారెడ్డి పెరిక కిరణ్ సత్తుపల్లి నియోజకవర్గ ఇంచార్జ్ నంబూరు రామలింగేశ్వరరావు పాల్గొన్నారు

## ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో జెండా ఆవిష్కరణ



**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తల్లాడ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వాసవి కళ్యాణ మండపం ఆవరణలో మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా జెండాను ఆర్య సంఘం మండల అధ్యక్షుడు నంబూరి మోహన్రావు ఆవిష్కరించారు ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి ఆర్య వైశ్యులు నివాళులర్పించారు గతంలో ఎన్నడు లేని విధంగా గాంధీ జయంతికి ఆర్యవైశ్యులు ఉదయాన్నే మండపం వద్దకు చేరుకున్నారు కళ్యాణ మండపం నిర్మాణం తో మంచి ఊపులో ఉన్న ఆర్యవైశ్యులు మొన్న గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా కుటుంబ సభ్యులందరూ పాల్గొనడంతో ఉత్సాహభరిత వాతావరణం లో ఆకర్షణగా నిలిచారు ఏది ఏమైనా ఆర్యవైశ్యులు ఏదో చేయాలి నే తపనతో ముందుకు పరుగులు తీస్తున్నారు ప్రస్తుతం మండల అధ్యక్షుడిగా ఉన్న నంబూరి మోహన్రావు ఫెర్టిలైజర్ వ్యాపారుల సంఘం అధ్యక్షుడిగా వాసవి కళ్యాణ మండపం నిర్మాణంలో కీలకంగా మారిన నంబూరి భవిష్యత్తులో ఏదో చేయాలని స్థాపనతో ముందుకు సాగుతున్నట్లు తెలుస్తుంది కళ్యాణ మండపం నిర్మాణ విషయంలో కొంతమందిఆర్యవైశ్యుల నుండి ఇబ్బంది ఎదురైనా నిర్మాణం పూర్తి చేయడంలో సఫలీకృతులయ్యారని చెప్పవచ్చు జెండా ఆవిష్కరణ లో జవ్వాజి నగేష్ అను మోలు సర్వేశ్వరరావు కే కృష్ణారావు షరాబు మణికంఠ మిట్టపల్లి కృష్ణ వేమిశెట్టి సంతోష్ శంకర్ నంబూరి కనకయ్య బుస్సా పురుషోత్తం పసుమర్తి మురళి వేమిశెట్టి జగదీష్ పసుమర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

**తల్లాడ అక్టోబర్ 2 ప్రభాతవార్త**



అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు ఇవ్వాలని ఐజేయు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా తల్లాడలో శాంతియుతంగా జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న టీయూడబ్ల్యూజే (ఐజేయూ) తల్లాడ మండల కమిటీ బాధ్యులు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎండి బహదూర్, దాసరి శ్రీనివాసరావు, గొడ్ల బాబురావు, ఇసనపల్లి శ్రీనివాసరావు, పగిడిపల్లి వెంకటేశ్వర్లు, నారపోగు ప్రసాద్, గొడ్ల నరసింహారావు, కాంపాటి రవి, కొత్తపల్లి విజయ్, దేవళ్ల ఉపేంద్ర, రేగళ్ల శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




## దుమ్ముగూడెం లో ఘనంగా గాంధీ జయంతి

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 2)



దుమ్ముగూడెం మండలంలో జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పలువురు రాజకీయ నాయకులు గ్రామ పెద్దలు పూలమాలవేసి నివాళులర్పించారు గాంధీజీ ఆశయాలను కొనసాగించాలని గ్రామ స్వరాజ్యాన్ని నిర్మించాలని పలువురు వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీ కార్యాలయం లక్షీ మనగరంలో గాంధీజీ జయంతిని ఆ పార్టీ శ్రేణులు నిర్వహించారు ఆ పార్టీ మండల అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ములకపాడు గ్రామం వద్ద తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు కొమరం దామోదర్ రావు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు అలాగే మండలంలోని అనేక గ్రామాల్లో గాంధీజీ జయంతిని నిర్వహించారు స్వాతంత్ర ఉద్యమంలో గాంధీజీ భారతదేశ కోసం చేసిన త్యాగాలను నేటితరం ప్రజలకు పిల్లలకు వివరించారు

## ఫ్రీజర్ బాక్స్ విరాళం

దుమ్ముగూడెం: ప్రభాతవార్త (అక్టోబర్ 2)



దుమ్ముగూడెం మండలం కె.లక్షి మపురం గ్రామానికి చెందిన ఆనంతుల నర్సయ్య-రమాతార జ్ఞాపకార్థం వారి కుమారుడు ఆనంతుల సత్యనారాయణ దంపతులు ఫ్రీజర్ బాక్స్ను విరాళంగా అందజేశారు పెద్దనల్లబెల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ సారక్క సమక్షంలో ఈ ఫ్రీజర్ బాక్స్ను గ్రామపంచాయతీకి అందజేశారు గ్రామ ప్రజలకు అత్యవసర సమయాల్లో ఉపయోగపడేలా ఈ ఫ్రీజర్ బాక్స్ను అందించడం అభినందనీయమని పలువురు అన్నారుసామాజిక సేవా దృక్పథంతో తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం ఫ్రీజర్ బాక్స్ను అందించిన ఆనంతుల సత్యనారాయణ దంపతులను గ్రామస్థులు అభినందించారు ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ మల్లికార్జునరావు మాజీ సర్పంచ్ మట్ట శివాజి భద్రాచలం మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కణితి సమ్మయ్య మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తెల్లం హరికృష్ణ డీసీసీ మీడియా కమ్యూనికేషన్స్ కోఆర్డినేటర్ కనుబుద్ధి దేవా కొన్నే రాములు గంధసిరి వెంకన్న ఆనంతుల రమేష్ కొన్నే దేవయ్య ఫీల్డ్ ఆసిసెంట్ పర్షిక రామకృష్ణ వార్డ్ మెంబర్స్ మట్టా లింగమూర్తి పూసం దాసు మట్టా రమణ పర్షిక నర్సింహారావు పూసం మణి తదితరులు పాల్గొన్నారు

## నరసాపురంలో పోషణ మాసోత్సవాలు

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 2) ఐసిడిఎస్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పోషణ మాసోత్సవాలు దుమ్ముగూడెం మండలం నరసాపురం గ్రామపంచాయతీలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు నరసాపురం అంగన్వాడీ కేంద్రంలో గర్భిణీ స్త్రీలు బాలింతలకు పోషక విలువలు ఉన్న ఆహారంపై అవగాహన కల్పించారు గర్భిణీలకు సీమంతాలు చిన్న పిల్లలకు అన్న ప్రసన్నాలు అక్షరాభ్యాసం తదితర కార్యక్రమాలను నిర్వహించారు పిల్లల ఎదుగుదలకు పోషక విలువల ఉన్న ఆహారం అందించాలని అంగనవాడి సిబ్బంది తల్లులకు అవగాహన కల్పించారు తొలుత గాంధీ జయంతి వేడుకలను అంగన్వాడీ కేంద్రంలో నిర్వహించారు గాంధీజీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ పలువురు ప్రజాప్రతినిధులు అంగన్వాడి సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తి

**అహింసే ఆయుధంగా.. సత్యమే మార్గంగా..**

**భారతీయులందరినీ ఏకతాటిపై**

**నడిపిన బాపూజీ**

**గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి పునాది**

**గాంధీజీ ఆశయాల ఆచరణే నిజమైన నివాళి**

భద్రాచలం, అక్టోబరు 2(ప్రభాతవార్త):



సత్యం, అహింస, శాంతి, సహనం, మానవత్వం వంటి మహోన్నత విలువలను ఆచరిస్తూ కోట్లాది భారతీయులను స్వాతంత్ర్య ఉద్యమం వైపు నడిపించిన జాతిపిత మహాత్మా గాంధీ జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని ఐటీడీఏ పీవో బి.రాహుల్, భద్రాచలం సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. గాంధీజీ 157వ జయంతి సందర్భంగా శుక్రవారం ఐటీడీఏ సమావేశ మందిరంలో, సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అహింసే ఆయుధంగా.. సత్యమే మార్గంగా.. బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ఎలాంటి ఆయుధాలు లేకుండా సత్యాగ్రహం, అహింసా మార్గాల్లో ప్రజలను ఏకతాటిపైకి తెచ్చి స్వాతంత్ర్య ఉద్యమాన్ని బలోపేతం చేసిన మహనీయుడు గాంధీజీ అని రాహుల్ పేర్కొన్నారు.

### గ్రామ స్వరాజ్యమే దేశ ప్రగతికి పునాది

దేశానికి గ్రామాలే పట్టుకొమ్మలని, గ్రామాల అభివృద్ధితోనే దేశ ప్రగతి సాధ్యమని గాంధీజీ విశ్వసించారని సబ్‌కలెక్టర్ మృనాల్ శ్రేష్ట అన్నారు. అంటరానితనం నిర్మూలన, గ్రామీణ పరిశుభ్రత, సామాజిక సమానత్వం, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి ఆదర్శమన్నారు.

### ఆశయాల ఆచరణే నిజమైన నివాళి

స్వచ్ఛత, సమానత్వం, పేదల సంక్షేమం, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ జీవితంలో ఆచరించాలని అధికారులు సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమవంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమాల్లో ఐటీడీఏ ఏపీవో జనరల్ డేవిడ్, ఈఈ మధుకర్, జీసీడీవో అలివేలు మంగతాయారు, డీఎస్వో ప్రభాకర్‌రావు, మేనేజర్ ఆదినారాయణ, డీఏవో భగవాన్‌రెడ్డి, వివిధ విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మా గాంధీ జయంతి వేడుకలు

**సారపాకలో గాంధీజీ**

**విగ్రహానికి పూలమాల వేసి నివాళులు**

సారపాక, ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను బూర్గంపహాడ్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం సారపాక ప్రధాన కూడలిలో ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపెల్లి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పూలపెల్లి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. సత్యం, అహింస, సత్యాగ్రహం అనే సిద్ధాంతాలను ఆయుధాలుగా చేసుకుని శాంతియుత మార్గంలో దేశ స్వాతంత్ర్య ఉద్యమాన్ని ముందుకు నడిపిన మహనీయుడు మహాత్మా గాంధీ అని కొనియాడారు. స్వదేశీ ఉద్యమం, దండియాత్ర, 1930లో ఉప్పు సత్యాగ్రహం, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం వంటి కీలక పోరాటాల ద్వారా బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా దేశ ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చారని తెలిపారు. గాంధీజీ ఆశయాలు, సత్యం-అహింస సిద్ధాంతాలు నేటి తరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈకార్యక్రమంలో సారపాక మేజర్ గ్రామపంచాయతీ సర్పంచ్ గుగులోత్ కిషోర్ శివరాం నాయక్, ఐఎన్టీయూసీ రాష్ట్ర నాయకులు మారం వెంకటేశ్వరరెడ్డి, ఐటీసీ పీఎస్‌పీడీ ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి, శ్రమశక్తి అవార్డు గ్రహీత యారం పిచ్చిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి వారాల వేణు, దిశా కమిటీ చైర్మన్ బానోత్ మురళీకృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బెల్లంకొండ వాసుదేవరావు, తెలంగాణ ఉద్యమకారుడు దాసరి సాంబయ్యతో పాటు తిరుపతి చంటి, గోపిరెడ్డి ఓబుల్ రెడ్డి, దేవిరెడ్డి వెంకట్రామిరెడ్డి, మల్లి కృష్ణ, ఎండీ యాకూబ్ పాషా, మల్లాది వీర్రాజు, గుంటక శేషిరెడ్డి, పందిళ్ల రాజశేఖర్ రెడ్డి, నాగోతు భాస్కరరావు, నాగ్ సింధు, కాకాటి కొండయ్య, పాటి నారాయణరెడ్డి, గుదే కృష్ణ, గోరింట్ల సతీష్, చంచలపు శ్రీనివాసరావు, ముదిగొండ వీరన్న, ఆవుల వెంకటరమణమ్మ, గుర్రం సురేష్, సానికొమ్ము వెంకటరామిరెడ్డి, పాలకుర్తి ప్రభాకర్, ఇరప నరసింహారావు, భూక్య లక్ష్మణ్, రాయి కృష్ణ, ఆంగోత్ రఘు తదితరులు పాల్గొని గాంధీజీకి నివాళులర్పించారు.

# తాగునీటి వినియోగంపై ప్రజలకు అవగాహన

**మిషన్ భగీరథ నీటి ప్రాముఖ్యత**

**వివరించిన అధికారులు**

దుమ్ముగూడెం :ప్రభాతవార్త (అక్టోబర్ 2)



దుమ్ముగూడెం మండలంలోని నర్సాపురం పంచ్థాయతీలో శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకొని మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో హర్ గర్ జల్ జల అర్బన్ దివాస్ కార్యక్రమం జరిగింది ఈ కార్యక్రమంలో భాగంగా మిషన్ భగీరథ శాఖ అధికారులు త్రాగునీటి వినియోగంలో తీసుకోవలసిన జాగ్రత్తలు మిషన్ భగీరథ నీటి యొక్క ప్రాముఖ్యతను మినరల్ నీటికి మిషన్ భగీరథ నీటికి ప్రమాణాలలో గల వ్యత్యాసాన్ని రెసిడ్యువల్ క్లోరిన్ మరియు బల్బు టెస్టుల ద్వారా గ్రామస్తులకు అవగాహన కల్పించారు నరసాపురం గ్రామపంచాయతీలో ఉన్న అన్ని ఇళ్లకు నల్ల కలెక్షన్లు ఉన్నాయని అవి పనిచేస్తున్నాయని వివరించారు త్రాగునీటి విషయంలో తీసుకోవలసిన జాగ్రత్తలు బాధ్యతలతో కూడిన ప్రతిజ్ఞను అధికారులు గ్రామస్తులతో చేయించారు గ్రామ సర్పంచ్ కుంజ కనకరత్నం మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని నరసాపురం గ్రామపంచాయతీలో ఏర్పాటు చేసినందుకు మిషన్ భగీరథ శాఖ వారికి ధన్యవాదాలు తెలిపారు ఇటువంటి కార్యక్రమాలు భవిష్యత్తులో వివిధ శాఖల నుంచి నర్సాపురం పంచాయతీలో చేయదలుచుకుంటే తమ పూర్తి సహకారం ఉంటుందని అని సర్పంచ్ అధికారులకు భరోసా కల్పించారు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుంజ కనకరత్నం ఉప సర్పంచ్ రావులపల్లి రవికుమార్ మిషన్ భగీరథ డిఇ రవితేజ ఏఈ ఉపేంద్ర ల్యాబ్ సిబ్బంది రామకృష్ణ రఘు శ్రీను పంచాయితీ సిబ్బంది మరియు నరసాపురం గ్రామ పంచాయతీ ప్రజలు పాల్గొన్నారు.

# విద్యార్థులు ప్రయోగాలు చేయడం దేశ భవిష్యత్తుకు మార్గం

**భారత అంతరిక్ష శాస్త్రవేత్త,**

**డీ.ఆర్.డీ.ఓ మాజీ చైర్మన్ సతీష్ రెడ్డి**

**అట్టహాసంగా హార్వెస్ట్ లో యంగ్**

**ఇన్నోవేటర్స్ అవార్డ్స్‌వేడుకలు**

ఖమ్మం విద్యా విభాగం అక్టోబర్ 2 ప్రభాత వార్త:




హార్వెస్ట్ విద్యాసంస్థ తన 25 సంవత్సరాల అద్భుతమైన ప్రస్థానాన్ని గర్వంగా జరుపుకుంటున్న రజతోత్సవ వేడుకలలో భాగంగా శుక్రవారం 2026 యంగ్ ఇన్నోవేటర్స్ అవార్డ్షి వేడుకలు పాఠశాలలో అట్టహాసంగా నిర్వహించారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించే లక్ష ్యంతో హార్వెస్ట్ విద్యాసంస్థల ఆధ్వర్యంలో ఇంట్రామ్యూరల్ కాంపిటీషన్స్ అక్టోబర్ 2న గాంధీ జయంతిని పురస్కరించుకొని ఖియంగ్ ఇన్నోవేటర్స్ ఎ వరల్డ్ ఆఫ్ సైన్స్ఖి పేరిట ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఖియంగ్ ఇన్నోవేటర్స్ ఎ వరల్డ్



ఆఫ్ సైన్స్ఖి వేడుకలకు భారత అంతరిక్ష శాస్త్రవేత్త, డీఆర్డీఓ మాజీ చైర్మన్, జాతీయ భద్రతా మండలి సభ్యుడు డాక్టర్ జి.సతీష్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా హాజరవగా, ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వందిత్ పాముర , క్వెస్ట్ ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ డాక్టర్ కె. నాగమణి, సునోసాల్ సి ఇ. ఓ హిమాంసు, హార్వెస్ట్ గ్రూప్ ఆఫ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్, ప్రిన్సిపాల్ ఆర్. పార్వతిరెడ్డి ముఖ్యఅతిధులుగా విచ్చేసి జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ జి.సతీష్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రశ్నించడం, ప్రయోగాలు చేయడం, కొత్త ఆలోచనలకు రూపమివ్వడం ద్వారా భవిష్యత్తులో గొప్ప ఆవిష్కర్తలుగా ఎదగగలరని, విద్యతోపాటు కళలు, సృజనాత్మకతకు సమాన ప్రాధాన్యమిస్తూ విద్యార్థుల సమగ్ర వికాసానికి కృషి చేయాలని, స్ఫూర్తిదాయకమైన మాటలు విద్యార్థుల్లో నూతన ఆలోచనలకు ప్రేరణనిస్తాయని అని వారు పేర్కొన్నారు. మరో అతిథిగా విచ్చేసిన ఇండియన్ స్కూల్ ఆఫ్ బిజినెస్ (ఐఎస్బీ)లో ఇన్ఫర్మేషన్ సిస్టమ్స్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ వందిత్ పాముర మాట్లాడుతూ విద్యార్థులు పాఠ్యపుస్తకాలకే పరిమితం కాకుండా నూతన ఆలోచనలు, పరిశోధనాత్మక దృక్పథాన్ని అలవర్చుకోవాలని సూచించారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ పి.రవిమారుత్ ,




ప్రిన్సిపల్ ఆర్. పార్వతీరెడ్డి మాట్లాడుతూ "విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి, వారిని భావి శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే మా లక్ష ్యమన్నారు. పుస్తక జ్ఞానంతోపాటు ఆచరణాత్మక పరిజ్ఞానం, పరిశోధనాత్మక ఆలోచన, నూతన ఆవిష్కరణల పట్ల ఆసక్తిని పెంపొందించేందుకు హార్వెస్ట్ పబ్లిక్ స్కూల్ నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. వేడుకలో భాగంగా విద్యార్థులు ప్రదర్శించే ప్రత్యేక నృత్యరూపకం, సంగీత విభావరి ప్రేక్షకులను అలరించాయి. విద్యార్థులు, తల్లిదండ్రులు, హార్వెస్ట్, టెండర్రూట్స్, స్ప్రింగ్లోఫ్, సెడార్వ్యాలీ పిన్సిపల్స్, అకడమిక్ ఇంచార్జ్, ఉపాధ్యాయ సిబ్బంది, విద్యావేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి మానుకోవాలి

**జర్నలిస్టులకు ఇళ**

**స్థలాలు అందివ్వాలి**

**టిజేఎఫ్ జిల్లా ప్రధాన**

**కార్యదర్శి చిర్రా రవి డిమాండ్**

**ఖమ్మంలో ఆందోళన**

**బాట పట్టిన జర్నలిస్టులు**

**జర్నలిస్టుల సమస్యలు**

**పరిష్కరించాలని టిజేఎఫ్ పోస్టు**

**కార్డు ఉద్యమం**

**గాంధీ జయంతి నాడు**

**జర్నలిస్టుల నిరసన గళం**

ఖమ్మం అక్టోబర్ 2 ప్రభాత వార్త:

జర్నలిస్టుల పట్ల తెలంగాణ ప్రభుత్వం అనుసరిస్తున్న నిరక్ష ్య వైఖరి తక్షణమే మానుకోవాలని, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించకపోగా వారి పట్ల చిన్న చూపు చూడడం సరైనది కాదని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి చిర్రా రవి అన్నారు. టి యు డబ్ల్యూ జె (టీజేఎఫ్) రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా ఖమ్మం జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో జర్నలిస్టులు వారం రోజులు పాటు చేపట్టే పోస్ట్ కార్డు ఉద్యమాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఖమ్మం కేంద్రంలోని గాంధీ చౌక్ లో గాంధీ జయంతి సందర్భంగా జర్నలిస్టులు పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టి గాంధీ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి నేరుగా ఉత్తరాలు చేరే విధంగా జర్నలిస్టులు తమ సమస్యలను ప్రస్తావిస్తూ ఇళ్ల స్థలాలు వెంటనే ఇవ్వాలని, హెల్త్ కార్డులు మంజూరు చేసి అవి అన్ని ఆసుపత్రులలో అమలు అయ్యే విధంగా చూడాలని, అర్హులైన జర్నలిస్టులు అందరికీ అక్రిడేషన్ కార్డులు ఇవ్వాలని తదితర సమస్యలతో కూడిన ఉత్తరాలను నేరుగా ముఖ్యమంత్రి పేరుతో సీఎం కార్యాలయానికి బట్వాడా చేశారు. గాంధీ చౌక్ లోని గాంధీ విగ్రహం వద్ద నిరసన తెలిపిన అనంతరం జర్నలిస్టులు ర్యాలీగా మహిళా డిగ్రీ కళాశాల వద్ద ఉన్న పోస్ట్ ఆఫీస్ బాక్సుల్లో ఉత్తరాలను వేశారు. ఈ సందర్భంగా యూనియన్ ప్రధాన కార్యదర్శి చిర్రా రవి మాట్లాడుతూ... గత ప్రభుత్వం 23. 2 ఎకరాల స్థలానికి క్యాబినెట్ ఆమోదం పొంది జీవో తీసుకువచ్చిందని, ఖమ్మం జర్నలిస్టులకు నివాస స్థలాల కోసం ఈ స్థలాన్ని కేటాయించిందని కానీ రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక జర్నలిస్టులకు ఇవ్వాల్సిన ఇంటి స్థలాన్ని ఇవ్వకుండా తన వెయ్యి రోజుల పాలనను పండగల జరుపుకోవడం సరైదేనా అని ప్రశ్నించారు. ఎన్నికల ముందు జర్నలిస్టులకు ఇచ్చిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు హెల్త్ కార్డుల అంశంలో చిత్తశుద్ధి చూపించడం లేదని, గతంలో జారీ చేసిన హెల్త్ కార్డులు ఏ ఆసుపత్రిలో కూడా పనిచేయడం లేదని, హెల్త్ కార్డులు ఏ హాస్పిటల్ లో పనిచేస్తాయో ఆయా ఆసుపత్రుల వివరాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల సమస్యలు పరిష్కారం చేయకపోతే ప్రభుత్వ మనుగడ ప్రశ్నార్థకంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు మాట్లాడుతూ...

న్యాయబద్ధంగా జర్నలిస్టులకు రావాల్సిన ఇండ్ల స్థలాలు ఇవ్వకుండా కాలయాపన చేయడం మంచిది కాదని, తమకు అవసరం వచ్చినప్పుడు జర్నలిస్టులను ఒక పావుగా వాడుకొని కరివేపాకుల తీసివేయటం మంచి పద్ధతి కాదన్నారు. జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్నా కూడా జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేయలేని దుస్థితిలో మన మంత్రులు ఉండటం బాధాకరం అన్నారు. ఎన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేసిన వారి పాలనలో జర్నలిస్టు కాలనీకి శిలాఫలకం వేసి సంపూర్ణ సార్ధకత నిరూపించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మందులు ఉపేందర్, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్షులు యలమందల జగదీష్, నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ప్రెస్ క్లబ్ కోశాధికారి బిక్కి గోపి, ఉపాధ్యక్షులు ముత్యాల కోటేశ్వరరావు, పొన్నె బోయిన పానకాలరావు, పులి శ్రీను, రేపాక యాదగిరి, సీనియర్ జర్నలిస్టు ఉత్కంఠం శ్రీను, కె.వి, మీడియా ఇన్చార్జ్ తిరుపతిరావు, ఉల్లోజు రమేష్, గౌరీ శంకర్ ,మహిళ ప్రతినిధులు వంగూరి ఈశ్వరి, మాధవి, కిరణ్మయి, ఇస్సాంపల్లి వెంకటేశ్వర్లు, అప్పారావు, బత్తుల శంకర్, లింగయ్య, నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు,సాయి, రామకృష్ణ, కళ్యాణ్, ఎన్ టీవీ సాయి, పాశం వెంకటేశ్వర్లు, వెంపటి నాయుడు, బిక్షం, కీర 9 న్యూస్ రమేష్, రవి, శ్రీధర్, పప్పుల వేణుగోపాల్, వెంకన్న, సంగమేశ్వర ప్రసాద్ , నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.




## అండర్ 17 బాలుర ఫుట్ బాల్ ఎంపికలు

ఖమ్మం అర్బన్, అక్టోబర్ 2(ప్రభాత వార్త )



ఉమ్మడి ఖమ్మం జిల్లా అండర్ 17 బాలుర ఫుట్ బాల్ ఎంపికలు స్థానిక ఖమ్మం సెడార్ వాలీ స్కూల్ నందు అక్టోబర్ 4వ తేదీన జరుగునని ఆర్గనైజింగ్ సెక్రటరీ బియ్యని కృష్ణయ్య, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్ జి ఎఫ్ క్రీడల కార్యదర్శి బి. బావ్ సింగ్, ఖమ్మం జిల్లా జాయింట్ సెక్రటరీ లు వై.చిన్ని, కె.ఆదర్శ్ కుమార్ ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులు జనవరి 012010 తరువాత జన్మించి 6వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు చదువుతున్న క్రీడాకారులు అర్హులు. ఈ ఎంపికలకు హాజరై క్రీడాకారులు స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు జిరాక్స్, ఇంటర్మీడియట్ విద్యార్థులైతే పదవ తరగతి మార్క్స్ మెమో తీసుకుని రాగలరు. అక్టోబర్ 4వ తేదీ ఉదయం 10గంటలకు ఖమ్మం సెడార్ వాలీ స్కూల్ (కలెక్టర్ ఆఫీస్ ఎదురుగా) నందు రిపోర్ట్ చేయగలరని మరిన్నివివరాలకు 9949293600 నెంబర్ ను సంప్రదించగలరని ఆర్గనైజింగ్ సెక్రటరీ కృష్ణయ్య తెలియజేశారు.

## వేపకుంట్ల గ్రామం పంచాయతీ ఆఫీస్‌లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

రఘునాథపాలెం, ప్రభాతవార్త అక్టోబర్ 02:



మండల కేంద్రంలోని వేపకుంట్ల గ్రామ పంచాయతీ ఆఫీసులో గాంధీ జయంతి వేడుకలు నీ గ్రామ సర్పంచ్ శ్రీమతి పొట్లపల్లి రమాదేవి రాజా ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సర్పంచి రమాదేవి రాజా మాట్లాడుతూ అహింసను,ఆయుధంగా,సత్యమే మార్గంగా చేసుకుని కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన జాతిపిత మహాత్మా గాంధీ పేర్కొన్నారుసత్యం, అహింస, సహనం, మానవత్వం, సామాజిక బాధ్యత వంటి మహోన్నత విలువలను ఆచరించి, వాటి శక్తిని ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ గారి జీవితం యావత్ మానవాళికి స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు అలాగే 1869 అక్టోబర్ 2న గుజరాత్ లో పోర్ బందర్ లో జన్మనిచ్చారు మహాత్ముడి గాంధీజీ బాటలో నడవాలని సర్పంచ్ కోరారు ఉప సర్పంచ్ అశ్విని గురవయ్య, వార్డ్ మెంబర్ నేలల స్వప్న, అంగన్వాడిటీచర్ సుమలత, నాగమణి, ఆశా కార్యకర్తలు ప్రమీల, రాణి, పంచాయతి కార్యదర్శి అనిల్, గ్రామ పెద్దలు యువకులు పాల్గొన్నారు.

## కామంచికల్ కూలీల ఆటో ప్రమాద ఘటనపై మంత్రి పొంగులేటి విచారం

**క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు**

**అందించాలని వైద్యాధికారులకు సూచనలు**

**రఘునాథపాలెం ప్రభాతవార్త అక్టోబర్ 2:..** ఖమ్మం రూరల్ మండలం కామంచికల్ గ్రామానికి చెందిన కూలీలు రఘునాథపాలెం మండలంలోని పంగిడి సమీపంలో పత్తి తీసే పనులకు వెళ్లి ఆటోలో వస్తుండగా.. శుక్రవారం రఘునాథపాలెం పోలీస్ స్టేషన్ సమీపంలో లారీ ఢీకొన్న ప్రమాద ఘటన పట్ల రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో దొంతు సరుపు భారతమ్మ(55) అనే మహిళ మృతి చెందగా, మరో మహిళ పరిస్థితి విషయమంగా ఉండడం, 12 మంది కూలీలు గాయాల పాలయ్యారనే విషయం తెలుసుకుని..దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత వైద్యాధికారులతో ఫోన్లో మాట్లాడి..మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. క్షతగాత్రులు అంత త్వరగా కోలుకోవాలని, వారికి అన్ని రకాలుగా అండగా ఉంటామని పేర్కొన్నారు.




## గాంధీజయంతి సందర్భంగా సింగరేణిలో సర్వమత ప్రార్థనలు

కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



మహాత్మా గాంధీ 157వ జయంతిని పురస్కరించుకుని భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం సింగరేణి డిస్ట్రిక్ట్ హెడ్‌క్వార్టర్స్‌లోని చిల్డ్రన్స్ పార్క్‌లో సర్వమత ప్రార్థనలు నిర్వహించారు. దేశంలో శాంతి, సౌభ్రాతృత్వం వెల్లివిరియాలని ఆకాంక్షి స్తూ ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమానికి డీజీఎం (పర్సనల్) వెల్ఫేర్, సింగరేణి కాలరీస్ డిస్ట్రిక్ట్ కమిషనర్ బి. శివ కేశవ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా ప్రతి ఏటా సర్వమత ప్రార్థనలు నిర్వహించడం సంతోషకరమన్నారు. గాంధీజీ ఆశయాలను సాకారం చేసేలా జాతి, కుల, మత భేదాలకు అతీతంగా ఐకమత్యంతో జీవించాలని సూచించారు. అహింస, సేవా భావాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం చిల్డ్రన్స్ పార్క్ నుంచి సూపర్‌బజార్ 3 టౌన్ పోలీస్ స్టేషన్ సమీపంలోని మహాత్మా గాంధీ విగ్రహం వరకు స్కౌట్స్, గైడ్స్, రోవర్స్, రేంజర్స్, వివిధ పాఠశాలల విద్యార్థులతో ర్యాలీ నిర్వహించారు. గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో డీవైపీఎం కే. శివకుమార్, సీనియర్ పీఓ, అసిస్టెంట్ కమిషనర్ మండల శ్రీనివాస్, వెల్ఫేర్ పీపీ కే. వరప్రసాద్, బీఎస్‌జీ కోఆర్డినేటర్ పి. సాయి నిరంజన్, సీనియర్ రోవర్ స్కౌట్ లీడర్లు కొమరయ్య, వి. వెంకటస్వామి, ఎల్. గోపాలకృష్ణయ్య, రామస్వామి, భాగం శ్రీనివాసరావు, స్కౌట్ మాస్టర్లు, రోవర్ స్కౌట్ లీడర్లు, రేంజర్ టీం లీడర్లు, గైడ్ కెప్టెన్లు, స్కౌట్స్, రోవర్స్, విద్యార్థులు పాల్గొన్నారు.

## అహింసే ఆయుధం.. సత్యమే మార్గం

**యువత పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలకు చేరాలి**

**గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు**

కొత్తగూడెం ఎడ్యుకేషన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

అహింస, సత్యం, శాంతి మార్గాలను ఆయుధాలుగా చేసుకుని దేశ స్వాతంత్ర్యం కోసం మహాత్మా గాంధీ చేసిన పోరాటం నేటి తరానికి స్ఫూర్తిదాయకమని జిల్లా కేంద్ర గ్రంథాలయ చైర్మన్ పసుపులేటి వీరబాబు అన్నారు. జాతిపిత మహాత్మా గాంధీ 157వ జయంతి సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో శుక్రవారం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి చైర్మన్ పసుపులేటి వీరబాబు పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సోదరభావం, ఐక్యతతో సమాజంలోని ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ముందుకు సాగితే ఏ లక్ష్యాన్నైనా సాధించవచ్చన్నారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు. యువత కష్టపడి చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షి ంచారు. విద్యార్థులు పట్టుదల, క్రమశిక్షణతో చదివి మంచి ఫలితాలు సాధించి జిల్లాకు, జిల్లా కేంద్ర గ్రంథాలయానికి మంచి పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రేడ్2 గ్రంథపాలకురాలు ఎన్. లలితకుమారి, జి. మణిమృదుల, గ్రంథాలయ సిబ్బంది వినోద్, ఈశ్వరి, విద్యార్థినీ విద్యార్థులు, గ్రంథాలయ పాఠకులు తదితరులు పాల్గొన్నారు.



# గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం

**సత్యం, అహింస మార్గంలో పయనించాలి:**

**టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

జాతిపిత మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి, సహనం, సోదరభావం వంటి మార్గాలు నేటి సమాజానికి ఎంతో అవసరమని టీపీసీసీ సభ్యులు జేబీ శౌరి అన్నారు. గాంధీ జయంతి సందర్భంగా కొత్తగూడెం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జేబీ శౌరి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. తొలుత గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి సూపర్‌బజార్ ఎంజీ రోడ్డులోని మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జేబీ శౌరి మాట్లాడుతూ.. స్వాతంత్ర్య సమరంలో గాంధీజీ చేసిన పోరాటం, దేశానికి అందించిన సేవలు




చిరస్మరణీయమన్నారు. సమాజంలోని ప్రతి వర్గానికి సమానత్వం, సామాజిక న్యాయం, గౌరవం లభించాలనే లక్ష్యంతో ఆయన జీవితాంతం కృషి చేశారని తెలిపారు. గాంధీజీ ఆశయాలను యువత ఆదర్శంగా తీసుకుని దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. శాంతియుతమైన, స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని అన్నారు. సత్యం, అహింస మార్గంలో నడవడమే గాంధీజీకి అందించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎన్ఎస్‌యూఐ జిల్లా అధ్యక్షుడు అజ్మీర సురేష్ నాయక్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఆరిఫ్ ఖాన్, మాజీ కౌన్సిలర్ తంగేళ్ల లక్ష్మణ్, మాజీ చుంచుపల్లి మండల అధ్యక్షుడు బిక్షపతి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాము, కోటిరెడ్డి, దుగ్గి రాశి సమ్మయ్య, నిరంజన్, నిసార్, ఏలేటి వెంకటేశ్వర్లు, నరసయ్య, దామోదర్, పల్లి వేణు, భాను ప్రకాష్, ఏలూరి రాందాస్, మైనార్టీ నాయకులు ఎండీ ఫక్రుద్దీన్, షేక్ నయీమ్, యువజన నాయకులు కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీజీ ఆశయాల సాధనకు కృషి చేయాలి

**రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా లక్ష్మీదేవిపల్లి మండల కాంగ్రెస్ కార్యాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు తూము చౌదరి గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సత్యం, అహింస, శాంతి, సోదరభావం వంటి గాంధీజీ ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని కోరారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పూనెం శ్రీనివాస్, ఎండీ గౌస్ పాషా, తాటి తిరుమలేష్, సర్పంచ్ తాటి అనిత, తాటి బాలకృష్ణ, అజ్మీర లైలా, ఉప సర్పంచ్ మహేష్, బండా వెంకటేశ్వర్లు, యాసారపు నరసింహారావు, వారణాసి సురేష్, దాసలపూడి శివ తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల ఇంటి స్థలాల హామీ నెరవేర్చాలి

**జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

జర్నలిస్టులకు ఇంటి స్థలాలు కేటాయిస్తామని ఇచ్చిన హామీని ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని జైభీమ్ రావ్ భారత్ పార్టీ (జేబీపీ) స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అడ్వకేట్ యెర్రా కామేష్ డిమాండ్ చేశారు. శుక్రవారం కలెక్టరేట్ వద్ద జర్నలిస్టులు చేపట్టిన నిరసన దీక్షకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో జర్నలిస్టుల పాత్ర కీలకమన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఇంటి స్థలాల హామీని ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు కావస్తున్నా అమలు చేయకపోవడం సరికాదన్నారు. జర్నలిస్టులకు ఇంటి స్థలాలతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే జర్నలిస్టులు రాష్ట్రవ్యాప్త ఉద్యమానికి సిద్ధం కావాలని, వారి పోరాటానికి జేబీపీ పూర్తి మద్దతు ఇస్తుందని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి మాలోత్ వీరునాయక్, వినయ్, పుట్ట లాలిబాబు తదితరులు పాల్గొన్నారు.



## జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించాలి

**త్వరలో ఇళ్ల స్థలాల సమస్యకు పరిష్కారం:**

**సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా**

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా కోరారు. శుక్రవారం ఐడీఓసీ సమీపంలోని ధర్నా చౌక్ వద్ద టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారధులుగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, భద్రతకు ప్రభుత్వాలు ప్రాధాన్యం ఇవ్వాలన్నారు. ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డులు, సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. కొత్తగూడెంలో జర్నలిస్టుల ఇళ్ల కోసం ఇప్పటికే గుర్తించిన 10 ఎకరాల స్థలానికి త్వరలో రక్షణ గోడ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. మేయర్ మూడ్ గణేష్ మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్య త్వరలో పరిష్కారమయ్యే అవకాశం ఉందన్నారు. కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు తోట దేవిలక్ష్మి ప్రసన్న సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు, సీనియర్ పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



6వ బెటాలియన్ చాతకొండలో కమాండెంట్ పి.సి.వి. రమణ ఆదేశాల మేరకు అసిస్టెంట్ కమాండెంట్ ఏ.వి. రమణయ్య ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రి జయంతి వేడుకలు నిర్వహించారు. వారి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ మాట్లాడుతూ.. గాంధీజీ సత్యం, అహింస, శాంతి, సహనం వంటి విలువలు సమాజానికి మార్గదర్శకమన్నారు. లాల్ బహదూర్ శాస్త్రి నిరాడంబరత, దేశభక్తి, క్రమశిక్షణ, కర్తవ్యనిష్ఠ ప్రతి ఒక్కరికీ ఆదర్శమన్నారు. పోలీసు సిబ్బంది నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వర్తించి ప్రజలకు మెరుగైన సేవలందించాలని సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐలు జె. లెనిన్ బాబు, సీహెచ్‌వీ శ్రీనివాసరెడ్డి, జి.వి. రామారావు, బి. జానయ్య, ఆర్ఎస్ఐలు, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు దశల వారి ఉద్యమ పోరుకు సిద్ధం

## మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించిన జర్నలిస్టులు

**మధిర అక్టోబర్2 ప్రభాతవార్త**





తెలంగాణలో జర్నలిస్టులు ఎదుర్కొంటున్న ఏళ్లగా పరిష్కారానికి నోచుకోని సమస్యల పరిష్కారం దిశగా రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే ఐ జే యు) డిమాండ్ చేసింది. రాష్ట్ర కమిటీల పిలుపు మేరకు శుక్రవారం మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా మధిర పట్టణంలోని ఎస్సీ కాలనీలో ఉన్న మహాత్మా గాంధీ విగ్రహానికి జర్నలిస్టులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా సంఘం నాయకులు మాట్లాడుతూ, అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ ఇళ్ల స్థలాలు కేటాయించాలని, పెండింగ్‌లో ఉన్న అక్రిడియేషన్లను వెంటనే మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఆరోగ్య భద్రత కల్పించి కార్పొరేట్ స్థాయిలో ఉచిత వైద్యం అందించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వారి కుటుంబాలకు వర్తింపజేయాలని కోరారు. సమాజంలో ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు ప్రభుత్వాల దృష్టికి తీసుకువెళ్లే క్రమంలో జర్నలిస్టులు ఎన్నో ఇబ్బందులను ఎదుర్కొంటూ కీలక పాత్ర పోషిస్తున్నారని, అలాంటి వారి సంక్షేమానికి ప్రభుత్వం సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. జర్నలిస్టుల హక్కుల సాధన, సమస్యల పరిష్కారం కోసం అందరం కలిసి ఐక్యంగా పోరాడతామని స్పష్టం చేశారు. విధుల్లో ఉండే జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను అరికట్టేందుకు ప్రభుత్వం కఠినమైన చట్టాలు తీసుకురావాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే ఖమ్మం జిల్లా సహాయ కార్యదర్శి పాగి బాలస్వామి, జిల్లా కమిటీ సభ్యులు శ్రీరామోజు యోగేష్, పార్శపు అరుణ్, సీనియర్ జర్నలిస్టులు రావిరాల శశికుమార్, సుంకర సీతారాం, నాళ్ల శ్రీనివాసరావు, దుబాసి రాజేష్, వేములకొండ రాము, రావూరి కృష్ణప్రసాద్, పల్లపోతు ప్రసాద్రావు, తలారి రమేష్, వేముల నవీన్, వేల్పుల రామారావు, మిరియాల నరేష్, లిక్కి రవి, పబ్బతి జగదీష్, కోనా నరసింహారావు, చారుగుండ్ల లక్ష్మీనరసింహారావు, కోట వెంకట్, ఇరుగు పుల్లారావు, మంద అశోక్, తాళ్లూరి అప్పారావు తదితరులు పాల్గొన్నారు.




## జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలి

**చింతకాని ప్రభాత వార్త సెప్టెంబర్ అక్టోబర్ 2**



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్టు( టీయూడబ్ల్యూజే )జిల్లా కార్యవర్గ సభ్యులు గార్లపాటి రమేష్ డిమాండ్ చేశారు టి యు డబ్ల్యూ(ఐ జె యు )రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు శుక్రవారం చింతకాని టియుడబ్ల్యూజే ఆధ్వర్యంలో స్థానిక చింతకాని సెంటర్లో ఉన్న జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, అక్రిడేషన్ కార్డులు, ఆరోగ్య భద్రత, ఉచిత వైద్యం, సంక్షేమ పథకాలు తదితర అంశాలపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని కోరారు గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులకు ఎదురవుతున్న ఇబ్బందులను గుర్తించి వాటి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో జర్నలిస్టుల కీలక పాత్ర పోషిస్తున్నారని వారి సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పేర్కొన్నారు జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా పోరాడుతామని వారు తెలిపారు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను నివారించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజే మండల బాధ్యులు పెరిక నాగేశ్వరరావు మంద శివ, అలవాల వెంకట నరసయ్య చిట్టూరి నరేష్, అంబటి శాంతయ్య తూము నరసింహారావు గండారపు రామారావు జొన్నలగడ్డ మల్లేశ్వరి గడ్డం విజయ్ వేల్పుల కోటేశ్వరరావు పాల్గొన్నారు

## వయోవృద్ధులకు రైల్వే టికెట్ పై రాయితీని పునరుద్ధరించాలి

**మధిర అక్టోబర్ 2 ప్రభాతవార్త**



భారత రైల్వేలో కొనసాగిన సీనియర్ సిటిజెన్ల రిజర్వేషన్లను ప్రయాణ రాయతీలను పునరుద్ధరించాల్సిందిగా కోరుతూ శుక్రవారం జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ను కలిసి ఆల్ ఇండియా సీనియర్ సిటిజన్స్ కాన్ఫిడరేషన్ బాధ్యులు మాధవరావు నాగేశ్వరరావు వినతిపత్రం అందజేశారు. భారతదేశంలోని అన్ని జిల్లాల నుండి జిల్లా కలెక్టర్లు, రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా ప్రధానమంత్రి మోడీ దరఖాస్తులు దాఖలు చేయాలని ఇచ్చిన పిలుపులో భాగంగా వినతిపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు. అట్టి వినతి పత్రం ప్రభుత్వం ద్వారా ప్రధానమంత్రి పంపే ఏర్పాటు చేస్తామని జిల్లా కలెక్టర్ తెలిపారు. వయో వృద్ధులు ఎవరూ, రాయితీ వినియోగించుకునే నిమిత్తం ప్రయానించరనీ, ఆదాయాలు పరిమితమై, అన్ని ఖర్చులు విపరీతంగా పెరుగుతున్న, జీవిత అస్తమయ సమయంలో రైల్వే టికెట్ రాయితీల పునరుద్ధరణ వలన కొంత ఊరట కలుగుతుందనీ, ప్రధానమంత్రిగారు సకారాత్మకంగా పరిశీలించి తగుచేయూత నివ్వాలని కోరారు. సమాజ హితానికై, మాఫీ చేయబడుతున్న లక్షల కోట్ల బ్యాంకు రుణాలతో పోల్చినప్పుడు వయోవృద్ధుల రైల్వే టికెట్ల రాయితీ పునరుద్ధరణకై అయ్యే ఖర్చు చాలా స్వల్పమని, ప్రధానమంత్రి వయోవృద్ధుల పట్ల సానుభూతితో తగు నిర్ణయం గైకొనాలని కోరారు..

## తాళ్లపల్లి రాములు ఆశయ సాధనకు పాటుపడదాం..

**.చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 2..**



.సిపిఐ మాజీ సీనియర్ నాయకులు, తెలంగాణ సాయుధ పోరాట యోధులు తాళ్లపల్లి రాములు ఆశయ సాధనకు పాటుపడదామని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పావులూరీ మల్లికార్జున్ అన్నారు. శుక్రవారం ప్రొద్దుటూరు గ్రామంలో రాములు స్తూపం వద్ద పూలమాలు వేసిన వాళ్ళు అర్పించారు. మల్లికార్జున్ మాట్లాడుతూ ఆనాడు భూమికోసం భుక్తి కోసం విముక్తి కోసం నైజాంపై పోరాటం చేసి అనేక మంది కమ్యూనిస్టులు ప్రాణ త్యాగం చేశారన్నారు. నిజాం నిరంకుశ పాలనకు ఎదురొడ్డి వేల ఎకరాల భూమిని పంచిన చరిత్ర కమ్యూనిస్టులు దేనన అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని ఆయన అన్నారు. తాళ్లపల్లి రాముల ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి చేబ్రోలు ఇంద్రసేన, గ్రామ సిపిఐ నాయకులు తాళ్లపల్లి అజయ్ కుమార్ ,షేక్ పుల్లా సాహెబ్, కోటయ్య, సిద్ధ సాహెబ్ తాళ్లపల్లి రాములు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకం...

**చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 02**



గాంధీ ఆశయాలే సమాజానికి మార్గదర్శకమని ఆ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కన్నె బోయిన గోపి పేర్కొన్నారు మండల కాంగ్రెస్ పార్టీ, గాంధీ పథం ఆధ్వర్యంలో మహాత్మా గాంధీ 157వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు... ఈ సందర్భంగా మహాత్మా గాంధీ విగ్రహానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కన్నెబోయిన గోపి యాదవ్, మత్కేపల్లి ఏఎంసీ చైర్మన్ అంబటి వెంకటేశ్వరరావు, గాంధీ పథం నాయకులు పాసంగులపాటి కోటేశ్వరరావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో పోషించిన కీలక పాత్రను స్మరించుకున్నారు. గాంధీజీ బోధించిన సత్యం, అహింసా మార్గాలు నేటి సమాజానికి కూడా ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ ఆశయాలను యువత ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు. పెద్ద సంఖ్యలో పాల్గొన్న కాంగ్రెస్, టీడీపీ నాయకులు ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మడిపల్లి భాస్కర్, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి కొప్పుల గోవిందరావు, సర్పంచులు కిలారి మనోహర్, లోయ ఉపేందర్, బందేల నాగార్జున, ఆలస్యం బసవయ్య, పంది మురళి, నెల్లూరి కోటేశ్వరరావు, కంచుమర్తి రామకృష్ణ, టీడీపీ నాయకులు తేలుకుంట్ల శ్రీను, యడ్లపల్లి శ్రీనివాస్, బండి సైదీశ్వరరావు, ఆదినారాయణ, కూరపాటి రాము, సింగాల రవి, పెంటేల అప్పారావు, పరసగాని వెంకట్రావు, సతీష్, షాజహాన్, చేబ్రోలు ఉపేందర్, పగడాల నాగరాజు, దేశబోయిన వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

**మధిర అక్టోబర్2 ప్రభాతవార్త**



జ్ఞాతిపి త మహాత్మా గాంధీ జయంతి వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ కార్యాలయాలు విద్యాసంస్థలు రాజకీయ పార్టీల కార్యాలయాలలో మహాత్ముని చిత్రపటానికి నాయకులు ఉద్యోగులు అధికారులు నివాళులర్పించారు. మధిర మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పారుపల్లి విజయకుమార్, మధిర పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తలుపుల వెంకటేశ్వర్లు గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ. సత్యం, అహింస, శాంతి మార్గాలను.. ప్రపంచానికి చాటిన మహాత్మా గాంధీ జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమన్నారు. ఈ కార్యక్రమంలో మధిర మున్సిపాలిటీ చైర్‌పర్సన్ సామినేని సుజాత రామనాథం, వైస్ చైర్మన్ కోనాధని కుమార్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి కర్నాటి రామారావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి మిర్యాల వెంకటరమణ గుప్తా, జిల్లా కాంగ్రెస్ నాయకులు వేమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, పాటిబండ్ల సత్యంబాబు, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు తూమాటి నవీన్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, వివిధ హోదాల్లోని కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేద విద్యార్థులకు తోడ్పాటు అభినందనీయం

**కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

విద్యార్థినుల ఉన్నత ఎదుగుదలకు తోడ్పడే సేవా కార్యక్రమాలు సమాజానికి ఎంతో ఆదర్శనీయమని, విద్యార్థులు తమకు లభించే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలనిఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. ఎస్ఆర్డిజి పాఠశాలలో సంక్షేమ వసతి గృహ విద్యార్థినులకు వస్త్రాల పంపిణీ శుక్రవారం నిర్వహించారు. కూనంనేని మాట్లాడుతూ.. పేద విద్యార్థులు కష్టపడి చదువుకుని సమాజంలో ఉన్నత స్థాయికి ఎదగడమే నిజమైన విజయమన్నారు. సంక్షేమ వసతి గృహాల్లో చదివే విద్యార్థినులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అధికారులు అన్ని వేళలా నాణ్యమైన సౌకర్యాలు కల్పించాల్సిన బాధ్యత ఉందని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో ఎస్.కె. సాబీర్ పాషా, ⁼ మేయర్ మూడ్ గణేష్, వాసిరెడ్డి మురళి, వర్క అజిత్, ఎస్ కే షాహేద్, ఎం వినయ్, సంజయ్, దినేష్ పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు తీరుస్తాం: ఎమ్మెల్యే పాయం

## ఇండ్ల స్థలాలు,ఇందిరమ్మ ఇళ్లపై ఎమ్మెల్యే పాయం హామీ

**మణుగూరు, ప్రభాతవార్త అక్టోబర్ 02:**

నియోజకవర్గంలో పనిచేస్తున్న వర్కింగ్ జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి తాను సిద్ధంగా ఉన్నానని పినపాక ఎమ్మెల్యే పాయం




వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే ఐజేయూ) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు, శుక్రవారం పినపాక డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో యూనియన్ నాయకులు మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేశారు. ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు సానుకూలంగా స్పందిస్తూ... నియోజకవర్గంలోని అన్ని మండలాల వర్కింగ్ జర్నలిస్టులకు ఇండ్ల



స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. సొంత స్థలాలు ఉన్న జర్నలిస్టులకు రెండవ విడతలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయిస్తామని, స్థలాలు లేనివారికి రెవెన్యూ అధికారులతో మాట్లాడి ఏజెన్సీ నిబంధనల ప్రకారం స్థలాలు కేటాయించి ఇండ్లు ఇప్పిస్తామని హామీ ఇచ్చారు. సమాజంలో ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ జర్నలిస్టులు కీలక పాత్ర పోషిస్తున్నారని కొనియాడారు. మండల స్థాయి సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తానన్నారు. అలాగే అర్హులైన విలేకరులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా పూర్తి సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీయూడబ్ల్యూజే (ఐజేయూ) పినపాక ప్రింట్ మీడియా డివిజన్ కమిటీ అధ్యక్షుడు పింగిళి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, కోశాధికారి సనప భరత్, సహాయ కార్యదర్శి కనుకు రమేష్, సీనియర్ నాయకులు ఈరెల్లి కిషోర్, మల్లిడి భాస్కర్, జిల్లా కమిటీ సభ్యులు బిల్లా నాగేందర్, తోట అశోక్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కమిటీ కార్యదర్శి జిన్నే ఉపేందర్, కోశాధికారి రవికిరణ్, దాసరి వెంకట్, కమిటీ



సభ్యులు శ్రీరామ్ బృహస్పతి, కొల్లు నాగేశ్వరరావు, నక్క సురేష్, వుల్లోజు బాబూరావు, జిల్లేపల్లి ప్రకాష్, కీసర సుధాకర్ రెడ్డి, కట్ట శ్రీను, ముక్కు మహేష్ రెడ్డి, దుర్గం ప్రేమ్ కుమార్, పందెం గంగరాజు, సురేందర్ రెడ్డి, విజయ్,తూము సత్యం, సుధీర్, గద్దల ఏడుకొండలు, అన్నెబోయిన సతీష్, ఏకాంబరం, కూరపాటి సతీష్, సాబీర్ పాషా, నాగార్జున చారి, కంభంపాటి రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్లరావు, మురళి, మల్లిడి లోకేష్, మిట్టపల్లి శ్యామ్, ప్రేమ్, అక్కినపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలి :ఎమ్మెల్యే పాయం

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 02:**

మహాత్మా గాంధీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించి ఆయన ఆశయాల సాధనకు కృషి చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం గాంధీ జయంతిని పురస్కరించుకుని మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో శాంతి, సహనం, సోదరభావం ఎంతో అవసరమని, విభేదాలను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని సూచించారు. గ్రామ స్వరాజ్యం, సామాజిక సమానత్వం, స్వదేశీ పరిజ్ఞానానికి గాంధీజీ ఎంతో ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సేవారంగంలో ముందుండాలని కోరారు.



సమానత్వంతో కూడిన సమాజ నిర్మాణంలో భాగస్వామ్యమవ్వడమే గాంధీజీకి ఇచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పిరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు, జిల్లా ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల భద్రతకు జాతీయ చట్టం తేవాలి

**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్02:**

జర్నలిస్టుల భద్రతకు జాతీయ చట్టం తీసుకురావాలని, పక్కా గృహాలు మంజూరు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే ఐజేయు ) పినపాక డివిజన్ కమిటీ డిమాండ్ చేసింది. దేశవ్యాప్త నిరసనల్లో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో నిరసన తెలిపి,స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నేతలు మాట్లాడుతూ.. నూతన మీడియా కమిషన్ ఏర్పాటు చేయాలని, రద్దు చేసిన వర్కింగ్ జర్నలిస్ట్ చట్టబద్ధ హక్కులను పునరుద్ధరించాలని, కొత్త వేతన మండలి, హెల్త్ కార్డులు మంజూరు చేయాలని కోరారు. జర్నలిస్టులకు పక్కా ఇళ్లు, పిల్లల పాఠశాల ఫీజుల్లో 50 రాయితీ జీవో ఇవ్వాలని, దాడులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పినపాక నియోజకవర్గం అధ్యక్షులు పింగిళి వెంకట్, జిల్లా ఉపాధ్యక్షులు మార్తి శ్రీనివాసరావు, పినపాక ప్రింట్ మీడియా డివిజన్ ఉపాధ్యక్షులు మహేష్ రెడ్డి, కోశాధికారి సనప భరత్, సహాయ కార్యదర్శి కనుకు రమేష్, సీనియర్ నాయకులు ఈరెల్లి కిషోర్, మల్లిడి భాస్కర్, విజయరావు, మురళి, జిల్లా కమిటీ సభ్యులు బిల్లా నాగేందర్, తోట అశోక్ కుమార్, ఎలక్ట్రానిక్ మీడియా డివిజన్ కార్యదర్శి జిన్నే ఉపేందర్, కోశాధికారి రవి కిరణ్, ఆర్గనైజింగ్ సెక్రటరీ దాసరి వెంకట్, కమిటీ సభ్యులు శ్రీరామ్ బృహస్పతి, కొల్లు నాగేశ్వరరావు, నక్క సురేష్, వుల్లోజు బాబూరావు, జిల్లేపల్లి ప్రకాష్, యూనియన్ సభ్యులు కీసర సుధాకర్ రెడ్డి, కట్ట శ్రీను, ముక్కు మహేష్ రెడ్డి, దుర్గం ప్రేమ్ కుమార్, పందెం గంగరాజు, సురేందర్ రెడ్డి, తూము సత్యం, సుధీర్, గద్దల ఏడు కొండలు, అన్నెబోయిన సతీష్, ఏకాంబరం, కూరపాటి చలపతిరావు, సాబీర్ పాషా, నాగార్జున చారి, కంభంపాటి రాజేంద్రప్రసాద్, జొన్నలగడ్డ వెంకటేశ్వర్రావు, మల్లిడి లోకేష్, మిట్టపల్లి శ్యామ్, ప్రేమ్, అక్కినపల్లి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గాంధీ జయంతి వేడుకలు

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 02:**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలు మండల వ్యాప్తంగా శుక్రవారం నిర్వహించారు. గ్రామ పంచాయతీల్లో సర్పంచ్‌లు, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, అధికారులు,సిబ్బంది పాల్గొని గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.మండల అధికారిక కార్యాలయాల వద్ద కూడా అధికారులు,సిబ్బంది సమక్షంలో జయంతి కార్యక్రమాలు చేపట్టి గాంధీజీ సేవలను స్మరించుకున్నారు.అదేవిధంగా వివిధ రాజకీయ పార్టీల కార్యాలయాల్లో ఆయా పార్టీల మండల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తల ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరిగాయి.వ్యాపార వర్గాల తరపున ఎస్కే టీ గ్రూప్ ఆధ్వర్యంలో దోసపాటి పిచ్చేశ్వరరావు నేతృత్వంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వక్తలు మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్య ఉద్యమంలో గాంధీజీ పోషించిన పాత్రను కొనియాడారు. సత్యం,అహింస,శాంతి, సత్యాగ్రహం వంటి సిద్ధాంతాలను ఆయుధాలుగా మలచుకుని బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా ప్రజలను ఏకతాటిపైకి తీసుకువచ్చిన మహనీయుడిగా గాంధీజీని స్మరించారు.సామాన్య ప్రజలను స్వాతంత్ర్య ఉద్యమంలో భాగస్వాములను చేయడంలో ఆయన చూపిన నాయకత్వం చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందన్నారు.గాంధీజీ ఆలోచనలు కేవలం స్వాతంత్ర్య పోరాటానికే పరిమితం కాకుండా సామాజిక సమానత్వం,గ్రామ స్వరాజ్యం, పరిశుభ్రత,స్వయం సమృద్ధి,పేదల సంక్షేమం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చాయని పేర్కొన్నారు. ప్రస్తుత సమాజంలో పెరుగుతున్న విభేదాలు, అసమానతల నేపథ్యంలో గాంధీజీ బోధించిన శాంతి,సహనం, సోదరభావం,పరస్పర గౌరవం మరింత అవసరమని అభిప్రాయపడ్డారు.యువత గాంధీజీ జీవిత చరిత్రను,ఆయన సిద్ధాంతాలను తెలుసుకుని సమాజ నిర్మాణంలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.అనంతరం పలువురు నాయకులు,అధికారులు, ప్రజాప్రతినిధులు,వ్యాపారవేత్తలు, పంచాయతీ సిబ్బంది,వివిధ సంఘాల ప్రతినిధులు,యువత, స్థానిక ప్రజలు గాంధీజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను స్మరించుకున్నారు.




## ఘనంగా గాంధీ జయంతి వేడుకలు.



**పినపాక, ప్రభాత వార్త, అక్టోబర్ 02.**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పేరం వెంకటేశ్వర్లు ఇ బయ్యారం ఎక్స్ రోడ్ లో గల పార్టీ కార్యాలయంలో నాయకులతో కలిసి మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పేరం వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మహాత్మా గాంధీ అహింస,సత్యాగ్రహం అనే మార్గాలను అనుసరిస్తూ దేశ స్వాతంత్ర్య ఉద్యమానికి నాయకత్వం వహించి, కోట్లాది భారతీయుల్లో స్వాతంత్ర్య స్ఫూర్తిని రగిలించిన మహనీయుడని అన్నారు.గాంధీజీ ఆశయాలు,సత్యం, అహింస,సేవా భావం ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు.కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ డీసీసీ ఉపాధ్యక్షులు, గోడిశాల రామనాథం డీసీసీ కాంగ్రెస్ పార్టీ ఆర్గనైజేషన్ సెక్రటరీ, బోడ రమేష్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,ముఖ్య నాయకులు, సర్పంచులు,ఉప సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నార్మల్ డెలివరీ....ఆపై సిజేరియన్..!

### కవల పిల్లల ప్రాణాలు కాపాడిన వైద్యులు
### తల్లి, ఇద్దరు బిడ్డలు క్షేమం



**మణుగూరు, ప్రభాతవార్త, అక్టోబర్ 02:**

ప్రత్యేకంగా రెండు వేర్వేరు ఆసుపత్రుల వైద్య బృందాలు అర్ధరాత్రి వేళ చూపిన సమయస్ఫూర్తి, సమన్వయం ఒకే ప్రసవంలో ఉన్న తల్లి, కవల పిల్లల ప్రాణాలను కాపాడాయి. మండలం పగిడేరు గ్రామానికి చెందిన గిరిజన మహిళ బి. భీమమ్మ ఈ నెల 1న రాత్రి తీవ్ర అస్వస్థతతో మణుగూరు ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చింది. పరీక్షించిన వైద్యులు ఆమె తీవ్ర రక్తహీనత, అధిక రక్తపోటుతో బాధపడుతున్నట్లు గుర్తించారు. ఎటువంటి ముందస్తు పరీక్షలు చేయించుకోని ఈ హైరిస్క్ కవలల గర్భధారణ కేసులో రాత్రి 11 గంటలకు మొదటి శిశువు మగ బిడ్డ1.6 కేజీలకు నార్మల్ డెలివరీ చేశారు. రెండో బిడ్డ కోసం భద్రాచలానికి తరలింపు రెండో శిశువు లోపల అడ్డుపడిపోవడంతో అత్యవసరంగా శస్త్రచికిత్స చేయాల్సి వచ్చింది. మణుగూరులో అవసరమైన బీ + రక్తం, ఐసీయూ సదుపాయాలు లేకపోవడంతో, వెంటనే సమాచారమిచ్చి భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడి వైద్యులు తక్షణం స్పందించి ఈ నెల 2 అర్ధరాత్రి 12:30 గంటలకు సిజేరియన్ ద్వారా రెండో శిశువు ఆడ బిడ్డ2.2 కేజీలను సురక్షితంగా బయటకు తీశారు.అత్యవసర పరిస్థితుల్లో సమన్వయంతో వ్యవహరించి తల్లి, కవలలను కాపాడిన మణుగూరు వైద్యులు డాక్టర్ శ్రీనిధి, డాక్టర్ వంశీ, డాక్టర్ సుప్రియ, నర్సింగ్ సిబ్బందిని, భద్రాచలం వైద్యులు డాక్టర్ పూజ, డాక్టర్ మల్లేష్, డాక్టర్ విజయరావు, డాక్టర్ సాయి కిషోర్, సిబ్బందిని జిల్లా వైద్య సేవల సమన్వయకర్త డాక్టర్ జి. రవి బాబు అభినందించారు. ప్రస్తుతం తల్లి, ఇద్దరు పిల్లలు క్షేమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# జర్నలిస్టుల సంక్షేమం పాలకుల బాధ్యత

**ఇల్లందుఅర్బన్, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభంగా నిలుస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణ పట్ల పాలకులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సీనియర్ జర్నలిస్టు గడ్డం వెంకటేశ్వర్లు, తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఇల్లందు డివిజన్ అధ్యక్షుడు నర్సి, కార్యదర్శి శ్రావణ్ రెడ్డి డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకురావడంలో నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు వృత్తిపరమైన భద్రతతో పాటు సామాజిక భద్రత కల్పించడం ప్రభుత్వ బాధ్యత అని స్పష్టం చేశారు గాంధీ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం కోసం నిరసన కార్యక్రమం నిర్వహించారు. జగదాంబ కేంద్రం నుంచి జర్నలిస్టులు భారీ ర్యాలీగా బయలుదేరి ఆమ్‌బజార్‌లోని మహాత్మా గాంధీ విగ్రహం వద్దకు చేరుకున్నారు. అక్కడ శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసి, జర్నలిజం విలువలను కాపాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేస్తామని ప్రతిజ్ఞ చేశారు.అనంతరం జర్నలిస్టుల ప్రతినిధి బృందం గాంధీ విగ్రహానికి వినతిపత్రం







సమర్పించింది. అక్కడి నుంచి తహసీల్దార్ కార్యాలయానికి చేరుకుని కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం రెవెన్యూ అధికారికి జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలు, న్యాయమైన డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు మాట్లాడుతూ అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులందరికీ నివేదిక ప్రకారం ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు, ఇంటి నిర్మాణానికి అవసరమైన ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు అందుతున్న వైద్య సౌకర్యాలను మరింత మెరుగుపరిచి, కార్పొరేట్ ఆసుపత్రుల్లోనూ వైద్యం అందే విధంగా ఆరోగ్య కార్డుల సౌకర్యాన్ని పటిష్టం చేయాలని కోరారు. ప్రయాణ సౌకర్యార్థం రైల్వే పాసులను పునరుద్ధరించి జర్నలిస్టులకు అందుబాటులోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. ప్రజా సమస్యలను నిరంతరం వెలుగులోకి తీసుకువస్తూ రాత్రింబవళ్లు విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టుల సంక్షేమాన్ని నిర్లక్ష్యం చేయడం సరికాదన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లపై ప్రభుత్వం తక్షణమే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని కోరారు. సమస్యలు పరిష్కారం కాకపోతే భవిష్యత్తులో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా, డివిజన్ కమిటీల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు, యూనియన్ సభ్యులు గుడివాడ శ్రీనివాస్, ఎల్. వీరమోహన్, సుమంత్, ఎం.డి. పాషా, నరేష్, అన్నారపు వెంకటేశ్వర్లు, పసుమర్తి లక్ష్మణరావు, వీరన్న, ప్రశాంత్, సందీప్, మహేందర్ రెడ్డి, దేవిరెడ్డి, చందు, రమణ, విజ్ఞాన్, నటరాజ్, చారి, రామకృష్ణ, సర్వేష్, దస్రు, షేక్ సలీం తదితరులు పాల్గొన్నారు.

# డా. సతీష్ ఖండేల్వాల్‌కు ప్రతిభా పురస్కారం

**ఇల్లందుఅర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లా సంక్షేమ శాఖ అధికారి స్వర్ణలత లెనీనా ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి డీఆర్డీఓ విద్యా చందన, డీఆర్ఓ పద్మావతి, జెడ్పీసీఈఓ నాగలక్ష్మి, డీపీఓ అనూష, సీనియర్ సిటిజన్ అసోసియేషన్ అధ్యక్షుడు నాగేశ్వరరావు తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వచ్ఛంద సంస్థల విభాగంలో సామాజిక సేవా



రంగంలో విశేష కృషి చేస్తున్న అఖిల విశ్వ గాయత్రీ పరివార్ హరిద్వార్ ఇల్లందు శాఖ జిల్లా సమన్వయకర్త డా. సతీష్ ఖండేల్వాల్‌కు ప్రతిభా పురస్కారం అందజేసి ఘనంగా సత్కరించారు. సామాజిక సేవా కార్యక్రమాల ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను గుర్తించి ఈ పురస్కారం అందించినట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన వృద్ధుల ఆశీస్సులను అధికారులు, అతిథులు స్వీకరించారు. వృద్ధుల సంక్షేమం, వారి భద్రత, సామాజిక గౌరవం కోసం ప్రభుత్వం పలు సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని అధికారులు పేర్కొన్నారు. వృద్ధుల సమస్యలను గుర్తించి వారికి అవసరమైన సహకారం అందించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు ముందుకు రావాలని సూచించారు.

# పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత పరిశుద్ధ కార్మికులదే

**ఇల్లందు, అక్టోబర్ 2, ప్రభాతవార్త:** పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచే బాధ్యత పరిశుద్ధ కార్మికులదేనని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం ఇల్లందు మున్సిపల్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కార్మికుల ఆరోగ్యం, భద్రతను దృష్టిలో ఉంచుకొని అందరికి పిపిఈ కిట్లు పంపిణీ చేస్తున్నామన్నారు. ఇల్లందు



పరిశుభ్ర బాధ్యత కార్మికులపై ఎంత ఉందో, పట్టణ ప్రజానీకంపై కూడా ఉందని గుర్తు చేశారు. మన ఇల్లందు పట్టణాన్ని సుదరీకరణ పట్టణంగా మన ప్రజా ప్రభుత్వంలో తీర్చి దిద్దుకుందామని పేర్కొన్నారు. ముందుగా గాంధీ జయంతిని పురస్కరించుకొని గాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ దొడ్డ కిరణ్ మిత్ర డానియల్, కమిషనర్ సందీప్, వైస్ చైర్మన్ పెండెల రాజు, అధికారులు, కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇల్లందుకు ప్యాసింజర్ రైలు పునరుద్ధరించాలి డోర్నకల్ పుష్‌పుల్‌ను ఇల్లందు వరకు పొడిగించాలి

### రైల్వే జీఎం, డీఆర్ఎంలకు రైలు సాధన కమిటీ వినతి

**ఇల్లెందు అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** ఇల్లందుకు ప్యాసింజర్ రైలు సేవలను పునరుద్ధరించాలని రైలు సాధన కమిటీ ప్రతినిధులు దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ, డీఆర్ఎం డాక్టర్ గోపాలకృష్ణన్‌ను కోరారు. గాంధీ జయంతి సందర్భంగా మహబూబాబాద్ రైల్వే స్టేషన్‌లో నిర్వహించిన స్వచ్ఛత కార్యక్రమానికి హాజరైన అధికారులను కమిటీ కన్వీనర్ కంచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇల్లందుకు గతంలో ప్యాసింజర్ రైలు సౌకర్యం ఉండేదని కమిటీ ప్రతినిధులు తెలిపారు. ప్రస్తుతం రైలు సేవలు లేకపోవడంతో ప్రజలు ఇతర ప్రాంతాల రైల్వే స్టేషన్లపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. నియోజకవర్గంలో సుమారు మూడు లక్షల జనాభా ఉండగా, విద్య, వైద్యం, ఉద్యోగ, వ్యాపార అవసరాల కోసం ప్రతిరోజూ వేలాది మంది ఖమ్మం, వరంగల్, హైదరాబాద్, విజయవాడ తదితర ప్రాంతాలకు రాకపోకలు సాగిస్తున్నారని వివరించారు. పుష్‌పుల్‌ను పొడిగించాలని విజ్ఞప్తి ప్రజల రాకపోకల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రస్తుతం డోర్నకల్ జంక్షన్‌లో నైట్ హాల్ట్ చేస్తున్న పుష్‌పుల్ రైలును ఇల్లందువరకు పొడిగించాలని కోరారు. ఇల్లందులో ఇప్పటికే రైల్వే స్టేషన్, ట్రాక్ అందుబాటులో ఉన్నందున రైలు సేవలను పునరుద్ధరిస్తే ప్రజలకు ప్రయాణ సౌకర్యం కలగడంతో పాటు రైల్వేకు ఆదాయం సమకూరుతుందన్నారు. సర్వే నిర్వహించి రైలు పొడిగింపుపై సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తామని తెలిపినట్లు కమిటీ ప్రతినిధులు వెల్లడించారు. కార్యక్రమంలో కంచర్ల శ్రీనివాస్, షేక్ యాకూబ్ పావలి, ప్రభునాథ్ యాదవ్, కనుకుల సత్యం, కొడారి రాజేందర్, అవుదుర్తి శంకర్, వంజాల వేణుగోపాల్, సుజిత్ కుమార్, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా రక్తదాన శిబిరం





**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 02, ప్రభాతవార్త:** ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని బీజేపీ చేపట్టిన సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా ఇల్లందు నియోజకవర్గ పరిధిలో పార్టీ నేతలు నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతమైంది. ఈ కార్యక్రమానికి జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మోదీ గుజరాత్ ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా 25 ఏళ్లపాటు ప్రజాసేవ అందిస్తూ దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పేర్కొన్నారు. 'సబ్ కా సాత్.. సబ్ కా వికాస్' నినాదంతో దేశ ప్రతిష్ఠను ప్రపంచస్థాయిలో పెంచుతున్నారని అన్నారు. పార్టీ పిలుపు మేరకు దేశవ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇల్లందులో రక్తదాన శిబిరాన్ని విజయవంతం చేసిన పార్టీ నేతలు, కార్యకర్తలు, యువత, అభిమానులను అభినందించారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ మావునూరి మాధవ్, రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యుడు దోమల మహేశ్వర్, రాష్ట్ర గిరిజన మోర్చా నాయకుడు భూక్యా శ్రీనివాస్, సీనియర్ నాయకుడు మిరియాల వెంకటేశ్వర్లు, జిల్లా ఉపాధ్యక్షుడు బలగాని గోపికృష్ణ, జిల్లా కార్యదర్శి సేనాపతి మురళీకృష్ణ, రాష్ట్ర మహిళా మోర్చా నాయకురాలు పెద్దబోయిన సునీత, పట్టణ అధ్యక్షురాలు సుచిత్ర పాసి, శిరీష, కార్యదర్శి రాజ్‌కుమార్ పాసి, టేకులపల్లి మండల అధ్యక్షుడు శంభు నాయక్, బయ్యారం మండల అధ్యక్షుడు నాయిని శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

## పోరాట ఫలితం.. మున్సిపల్ కార్మికులకు పీపీఈ కిట్లు,



**ఇల్లందు అర్బన్, అక్టోబర్ 02, ప్రభాత వార్త :** తెలంగాణ ప్రగతిశీల మున్సిపల్ వర్కర్స్ యూనియన్-టీయూసీఐ అనుబంధం ఆధ్వర్యంలో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఇచ్చిన సమ్మె నోటీసు నేపథ్యంలో అధికారులు స్పందించారు. మున్సిపల్ కార్మికులకు యూనిఫాం చీరలు, కొబ్బరి నూనె, మాస్కులు, ఆప్రాన్లు, బూట్లు, పీపీఈ కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా టీయూసీఐ జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ పావలి మాట్లాడుతూ.. యూనియన్ పోరాటం కారణంగానే కార్మికుల ఒక్కొక్క డిమాండ్ పరిష్కారానికి నోచుకుంటోందన్నారు. పీఆర్సీ ఏరియర్స్‌తో పాటు పారిశుద్ధ్య కార్మికులకు రక్షణ పరికరాలు అందించడం హర్షణీయమన్నారు. కార్మికులకు ప్రతినెలా జీతం చెల్లింపుతో పాటు పీఎఫ్, ఈఎస్ఐ కట్ అయిన వివరాల చిట్టీలు అందించాలని కోరారు. కార్మికులకు ఉపాధి కల్పించాలని, మృతిచెందిన కార్మికుల కుటుంబాలకు పీఆర్సీ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేశారు. పీపీఈ కిట్లు, ఇతర సామగ్రి అందజేసిన మున్సిపల్ చైర్మన్, పాలకవర్గం, కమిషనర్, అధికారులకు యూనియన్ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో భారతి, ఉమా, సంజీవ్, బోయపోతుల వెంకన్న, జలంధర్ రెడ్డి, వీరస్వామి, అరుణ, దుర్గ, యశోద, నాంచారి, భాగ్యమ్మ, వరలక్ష్మి, నాగమణి, రాజమ్మ, పుష్ప, స్వప్న, శంకర్, అనిల్, మైబు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన ప్రతీ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు

**ఎమ్మెల్యే జారె ఆదినారాయణ**

**దమ్మపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు అశ్వారావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని పార్కలగండి, పట్వారిగూడెం, అంకంపాలెం గ్రామాల్లో నిర్వహించిన కార్యక్రమాల్లో పాల్గొని స్మార్ట్ రేషన్ కార్డులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఆర్లపెంట గ్రామపంచాయతీ కార్యాలయం నందు విబిజి రాంజీ గ్రామసభ ద్వారా గ్రామపంచాయతీల అభివృద్ధి కోసం నిర్వహిస్తున్న సమగ్ర ప్రాణాళికలను వివరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆహారం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం రేషన్ దుకాణాల ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ చేస్తోందన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ రేషన్ కార్డులు అందేలా ప్రభుత్వం



చర్యలు చేపడుతోందని తెలిపారు. ప్రజలకు చెందాల్సిన ప్రభుత్వ పథకాలు అర్హులైనవారికి అందేలా నిరంతరం కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ క్రమంలో హర్ ఘర్ జల్ కార్యక్రమంలో పాల్గొని నీటి విలువను ప్రజలకు వివరించారు. నీరు ఎంతో విలువైనదని రాబోయే తరాలకు నీటిని కాపాడి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. నీటిని అవసరమైన మేరకే వినియోగిస్తూ వృథా కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. నియోజకవర్గ ప్రజలు సురక్షితమైన మంచినీటిని మాత్రమే తాగాలని కలుషిత నీటి కారణంగా అనారోగ్యానికి గురికాకుండా జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ప్రతి ఇంటి పరిసరాల్లో మురుగునీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పేర్కొన్నారు. అనంతరం ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా లబ్ధిదారులకు మంజూరైన చెక్కులను అందించి వారి ప్రస్తుత ఆరోగ్య వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కక్కిరాల రమేష్, తహశీల్దార్, డిప్యూటీ కలెక్టర్ మద్దినేని మురళి, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఆర్ ఐ లు, సర్పంచులు కూరం అర్జున్ రావు, మోకాళ్ళ గురుమూర్తి, కొమరం సుశీల, మడకం వరలక్ష్మి, కాక రమేష్, వాసం శ్రీను, చిన్నశెట్టి యుగంధర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా మహాత్మగాంధీ జయంతి వేడుకలు

**దమ్మపేట, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

దమ్మపేట మండల కేంద్రంలో గల గాంధీ బొమ్మ సెంటర్ వద్ద గాంధీ విగ్రహానికి శుక్రవారం గాంధీ జయంతి పురస్కరించుకొని పంచాయతీ సర్పంచ్ పగడాల రమాదేవి రాంబాబు, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, పాలక వర్గ సభ్యులు పూల దండలు వేసి మహాత్ముని స్మరించుకున్నారు. తదనంతరం ఆర్యవైశ్య సంఘం మండల, పట్టణ సభ్యులు మహాత్ముడి విగ్రహంకు పూలమాలలు వేసి, కొబ్బరి కాయలు కొట్టి పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ భారతదేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యం కోసం తన జీవితాన్ని అంకితం చేసిన ధన్యజీవి మహాత్ముడు అని, శాంతి, సహనం, సత్య మార్గంలో పయనిద్దాం అనే వారు గాంధీజీ అని, సమానత్వం, గ్రామ స్వరాజ్యం, స్వావలంబన, స్వచ్ఛత సాధించి, ఆ మహాత్ముని ఆశయాల సాకారానికి కృషి చేద్దాం అని నినాదాలు చేశారు. మద్యపాన నిషేధం



అనేది మహాత్మా గాంధీజీ ఆశయం అని, సమాజంలో నైతిక విలువలను పెంపొందించడానికి, పేదరికాన్ని నిర్మూలనకు మద్యం మహమ్మారికి దూరంగా ఉండాలని ఆకాంక్షించారు. కానీ మన దమ్మపేటలో ఇండ్ల మధ్య, బడులు, గుడుల వద్ద మద్యం దుకాణాలతో మహిళలు, పిల్లలు, వృద్ధులు, యువత, చదువు కునే పిల్లలకు ఆటంకం కల్గుతుంది అని, కూలీ పని చేసుకునే సామాన్యులు మద్యం దుకాణాలను ఇండ్ల వద్ద 24 గంటలు తెరిచి మద్యం అమ్మడంతో ఆర్థికంగా, ఆరోగ్యంగా చితికిపోతున్నారు అని, తొలగించాలి అని పలుమార్లు అధికారులకు, ప్రజావాణి కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, ప్రజలు పిర్యాదులు ఇచ్చినప్పటికీ అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో శుక్రవారం గ్రామ పెద్దల సమక్షంలోమహాత్మా గాంధీ విగ్రహం కు వినతి పత్రం ఇచ్చి నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దారా యుగంధర్, మాజీ ఉప ఎంపీపీ మల్లికార్జునరావు, గ్రామ పెద్దలు అత్తుం వెంకటేశ్వరరావు, మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు అత్తులూరి సతీష్, వార్డు సభ్యులు పానుగంటి లక్ష్మణ్ గౌడ్, దారా రాము, రూపా రాంబాబు, గొళ్ళ భవాని కృష్ణ యాదవ్, దాసరోజు రామారావు, గ్రామస్తులు పసుమర్తి మురళి, పాకనాటి శ్రీను దారా శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# అన్యాక్రాంతమోతున్న ప్రభుత్వ భూమిని ఆపాలి

**బిఆర్ఎస్ నాయకుల డిమాండ్**

**దమ్మపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త:**

అధికార పార్టీకి చెందిన కొందరి ప్రోత్సాహంతో వ్యక్తులు కోర్టులో కేసు నడుస్తున్నప్పటికీ ప్రభుత్వ భూమిలో అక్రమ నిర్మాణాలు నిర్వహిస్తున్నారని బీఆరఎస్ నాయకులు ఆరోపించారు. శుక్రవారం జరిగిన సమావేశంలో మాజీ ఉపసర్పంచ్ దారా యుగంధర్, మండల అధ్యక్షులు దొడ్డా రమేష్‌లు మాట్లాడుతూ మండల కేంద్రంలో రెవెన్యూ కార్యాలయానికి పక్కనే ఓ వ్యక్తి అధికార పార్టీకి చెందిన మరో వ్యక్తి ప్రోత్సాహంతో అక్రమంగా షాపులను నిర్మిస్తూ రెవెన్యూశాఖ ఆదేశాలను సైతం బేఖాతర్ చేస్తున్నారని ఆరోపించారు. నిర్మాణ పనులు చేస్తున్న వారిని ప్రశ్నించగా యజమాని అధికారుల అనుమతి ఉందని చెప్పారని చెప్పడం వెనుక ఆ శాఖ అధికారుల ఆంతర్యమేమిటో అర్థంకావడంలేదని అన్నారు. ఆ స్థలంలో వివాద భూమిపై ఇప్పటికే కోర్టులో కేసు నడుస్తుందని... కోర్టు ఆదేశాన్ని సైతం



ధిక్కరించి ఇలా అక్రమంగా షాపుల కోసం నిర్మాణాలు చేయడం ఏమిటని ప్రశ్నిస్తూనే తమ వద్ద ఉన్న కోర్టు ఆధారాలను విలేకరులకు చూపించారు. తహశీల్దార్ అనుమతి ప్రభుత్వ భూమికి ఎలా ఉంటుందని ప్రశ్నిస్తూ అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించాలని రెవెన్యూ అధికారులకు సూచించారు. రెవెన్యూ కార్యాలయం పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో కాకుండా దమ్మపేట ఆకినేపల్లి సరిహద్దు సమీపంలో 40 ఎకరాల మేరకు సరిహద్దులను సైతం మార్చేవిధంగా అక్రమ నిర్మాణానికి తెరదించుతున్నారనే సమాచారం తమ వద్ద ఉందని, ఈవిషయంపై కూడా అధికారులు దృష్టి సారించి అక్రమ నిర్మాణాలకు అడ్డుకట్ట వేయాలని అన్నారు. ఈ సమావేశంలో బీఆరఎస్ నాయకులు గాజుబోయిన ఏసుబాబు, రావూరి వీరయ్య, వెలుగోటి మహేష్, దారా రాము, ఉయ్యాల లక్ష్మీనారాయణ, రూప రాంబాబు, తాళ్ల వెంకటేశ్వర్లరావు, పాశం ప్రసాద్, కాసిని శ్రీను, మద్దెల పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.






## నాల్గొవ వార్డులో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో శుక్రవారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వార్డు పరిధిలోని ప్రజలు జ్వరాలతో బాధపడుతున్నారన్న సమాచారం తెలుసుకున్న కౌన్సిలర్ కట్టా సింధూజ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వైద్య సిబ్బంది వార్డు పరిధిలో గల ప్రభుత్వ పాఠశాల ఆవరణలో వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి జ్వర పీడితులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో వైద్య సిబ్బంది గతిక గోపాలరావు, ఎఎనఎం భూలక్ష్మి, ఆశా కార్యకర్త స్రవంతి, ప్రభావతి తదితరులు పాల్గొన్నారు.

## స్టేషనలో మొబైల్ షాప్ యజమానులకు అవగాహన సదస్సు

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



మొబైల్/సెల్ షాప్ యజమానుల సంఘం సభ్యులతో అశ్వారావుపేట పోలీసులు శుక్రవారం అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సెకండ్‌హ్యాండ్, గుర్తు తెలియని మొబైల్ ఫోన్ల కొనుగోలు సమయంలో తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలు, అనుసరించాల్సిన విధానాలపై మొబైల్ షాప్ యజమానులకు అవగాహన కల్పించారు. సెకండ్‌హ్యాండ్ మొబైల్ ఫోన్ కొనుగోలు చేసే ముందు విక్రేత పూర్తి పేరు, చిరునామా, మొబైల్ నంబర్, చెల్లుబాటు అయ్యే గుర్తింపు పత్రం వివరాలను తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. అలాగే మొబైల్ ఫోన్ యొక్క ఐఎంఇఐ నంబర్‌ను పరిశీలించి, సిఈఐఆర్ పోర్టల్ ద్వారా వెరిఫై చేసిన అనంతరం మాత్రమే కొనుగోలు చేయాలని సూచించారు. ఏదైనా అనుమానాస్పద మొబైల్ ఫోన్ ఏదైనా తమ వద్దకు వచ్చినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సంబంధిత విక్రేత వివరాలు, ఐఎంఈఐ నంబర్, కొనుగోలు రికార్డులు, సిసిటివి ఫుటేజ్ తదితర వివరాలను పోలీసులకు అందించి దర్యాప్తులో సహకరించాలని మొబైల్ షాప్ యజమానులకు సూచించారు.

## వ్యవసాయ కళాశాలలో మహాత్మగాంధీ జయంతి వేడుక

**అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

స్థానిక వ్యవసాయ కళాశాలలో శుక్రవారం మహాత్మగాంధీ 157వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలో డీన్ హేమంత్ కుమార్ గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, అధ్యాపకులు దీపక్ రెడ్డి, శ్రావిక, ఫిజికల్ డైరెక్టర్ కమల పాల్గొని విజయవంతం చేశారు.



# నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తయ్యేనా?

## నిధులు కొరతతో అసంపూర్తి పూర్తి పనులు

కారేపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త





సింగరేణి మండలంలో నూతనంగా గ్రామ పంచాయతీల నిర్మాణాలు చేపట్టి నెలలు దాటుతున్న ఇప్పటివరకు పూర్తి కాకపోవడంతో నేడు నిర్మాణాలలో పిచ్చి మొక్కలు మొలచి నిరుపయోగంగా మారాయి. నూతన పంచాయతీ కార్యాలయాల నిర్మాణాలు పూర్తవుతాయా అనే సందేహం వస్తుంది. ప్రభుత్వం ఎస్ డి ఎఫ్ నిధులు విడుదల చేస్తేనే నిర్మాణాలు పూర్తయి అవకాశాలు ఉన్నాయి. సంబంధిత కాంట్రాక్టర్లు మాత్రం మాకు నిధులు విడుదల చేస్తే వాటిని పూర్తి చేస్తామని పలువురు తెలుపుతున్నారు.గ్రామ పాలనలో కీలకమైన గ్రామ పంచాయతీలకు సొంత భవనాలు లేక ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రభుత్వ ఆదేశానుసారం గ్రామపంచాయతీ కార్యాలయాలు అద్దె భవనాలలో కొనసాగించవద్దని ఆయా పంచాయతీలలో పాఠశాలలో ఇతర శాఖల కార్యాలయాలు ఖాళీగా ఉంటే వాటిలో మార్చాలని ఆదేశించారు. ప్రస్తుతం కొన్ని గ్రామపంచాయతీ కార్యాలయాలు పాఠశాలలో నిర్వహిస్తున్నారు.సింగరేణి మండలంలో 41గ్రామ పంచాయతీలు ఉన్నాయి. వాటిలో 23 పంచాయతీలకు శాశ్వత కార్యాలయాలు ఉన్నాయి.ప్రారంభమైన పంచాయితీలు కార్యాలయాలు నిర్మాణంలో ఉన్న కూడా ఇప్పటివరకు నిధులు విడుదల కాకపోవడం తో సంబంధిత కాంట్రాక్టర్లు నిర్మాణ పనులు నత్త నడిపిన కొనసాగుతున్నాయి.గ్రామ పంచాయతీ భవనాల నిర్మాణానికి గతంలో బీఆర్ఎస్ సర్కారు రూ.20 లక్షల చొప్పున నిధులు మంజూరు చేసింది. ఆయా గ్రామాల్లో పనులను ప్రారంభించారు. మండలంలో 202223 సంవత్సరంలో 16 గ్రామపంచాయతీలకు నూతన భవన నిర్మాణాలకు నిధులు మంజూరు అయ్యాయి. అసంపూర్తి నిర్మాణాలలో ఒకటైన మంగళ్ తండా గ్రామపంచాయతీ నిర్మాణ కార్యాలయం గదులలో చెట్లు మొలిచి అద్వానంగా మారింది. నిర్మాణంలో ఉన్న పంచాయతీ కార్యాలయాల వద్ద పశువులను కట్టివేస్తున్నారు. పంచాయతీల భవన నిర్మాణ పనులు అసంపూర్తిగా ఆగిపోవడంతో అధికారులతో పాటు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.. కొత్త భవనాల నిర్మాణం పూర్తయితే గ్రామ స్థాయి పరిపాలన, డిజిటల్ సేవలు మెరుగుపడే అవకాశం ఉంది. గ్రామ సర్పంచి డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పంచాయతీ భవనానికి సంబంధించి ఏడు లక్షల రూపాయలు బిల్లులు వచ్చాయని మిగతా పనులు పూర్తి చేస్తే పంచాయతీ కార్యాలయం అం దు బా టు లో కి వస్తుందన్నారు. ఈ విషయమై అధికారులు త్వరితగతిన కార్యాలయం నిర్మాణ పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. పంచాయతీ భవనం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. నిర్మాణం పూర్తయినబజ్జ తండా పాత కమలాపురం గాదెపాడు మట్ల గూడెం గ్రామపంచాయతీ కార్యాలయాలు పూర్తయి ప్రస్తుతం పనిచేస్తున్నాయి. చిన్న మడంపల్లి గుట్ట కింద గుంపు పంచాయతీల నిర్మాణాలు పూర్తయిన ఇప్పటివరకు పూర్తి కాలేదు. దీంతో ఫినిషింగ్ పనులు నిలిచిపోయాయి .ఇప్పటివరకు పూర్తయిన నిర్మాణాలకు సంబంధిత కాంట్రాక్టర్లకు నిధులు విడుదల కాలేదు.చిన్నమడెం పల్లి గుంపల్లిగూడెం రావోజి తండా ఎర్రబోడు కొద్ది పనులు పూర్తి చేస్తే ప్రారంభించవచ్చు. కాగా మంగలి తండా గేట్ రేలకాయలపల్లి రూప్ లెవెల్ పూర్తయ్యాయి. మండలంలో ఇంకా స్థలాలు లభించక ఐదు పంచాయతీ కార్యాలయాలు ప్రారంభించలేదు. తెలిపారుఅసంపూర్తి నిర్మాణాల విషయమై ఐటీడీఏ ఏఈ మహేందర్ ను వివరణ కోరగా త్వరలోనే మిగతా నిర్మాణాలు పూర్తయ్యేల చూస్తామన్నారు. ప్రారంభం గానీ పంచాయతీల నిర్మాణాలకు స్థలం సమకూర్చేలా ఆయా గ్రామ పంచాయతీల సర్పంచులు చూడాలన్నారు.

# జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించాలి

వైరా టౌన్ అక్టోబర్ 2 (ప్రభాతవార్త)



వైరా నియోజకవర్గ కేంద్రంలో గాంధీ జయంతి సందర్భంగా. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు హెల్త్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని. టి యు డబ్ల్యు జే ఐ జె యూ ఆధ్వర్యంలో వైరా గాంధీ చౌక్ లోని మహాత్మ గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శాంతియుత ప్రదర్శన నిర్వహించారు. అనంతరం మహాత్మా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి జర్నలిస్టుల సమస్యలపై వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా టి యు డబ్ల్యు జె ఐజేయు జిల్లా నాయకులు మాట్లాడుతూ, దశాబ్దాల కాలంగా పనిచేస్తున్న జర్నలిస్టులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రతి జర్నలిస్టుకు ఇంటి స్థలం తో పాటు హెల్త్ కార్డులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టుల శాంతియుత ప్రదర్శన కార్యక్రమానికి ఆర్యవైశ్య మహాసభ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వనమా విశ్వేశ్వరరావు, ఆర్యవైశ్య సంఘం నాయకులు డాక్టర్ పెరుమాళ్ళ కృష్ణమూర్తి, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షులు చల్లా కృష్ణారావు, ఎమ్మార్పీఎస్ నాయకులు పూర్ణ కంటి రామారావు పలు సంఘాల నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో టి యు డబ్ల్యు జె ఐ జె యూ జిల్లా ఉపాధ్యక్షుడు ఏపూరి రాజారావు, జిల్లా నాయకులు ఎక్కిరాల శ్రీనివాసరావు, సూతకాని శ్రీకాంత్, పులి కృష్ణార్జునరావ్, షేక్ అతావుల్లా, యూనియన్ బాధ్యులు గద్వాల రవీందర్, గొల్లమందల బాబు, నల్లమోతు శ్రీనివాసరావు, ఎస్ లక్ష్మణ చారి, ఆత్మకూరు శేషగిరి, వెంకట్ అక్కి శెట్టి రవితేజ, చింతల వసంతరావు, నాగేశ్వరరావు కె నాగరాజు, వెంకట్, ఆదూరి ప్రభాకర్ రావు, మోదుగు వినోద్, మెరుగు కృష్ణ, మోదుగు గోవిందు, రేచర్ల నాగరాజు, జగదీష్ పలువురు జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలి

కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించడంతో పాటు ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా కార్యవర్గ సభ్యులు, కామేపల్లి ప్రెస్ క్లబ్ అధ్యక్షులు చిలుముల రమేష్, ప్రధాన కార్యదర్శి షేక్ ఇబ్రహీం, గౌరవ సలహాదారులు కోటగిరి రాము, సీనియర్ జర్నలిస్ట్ గుండ్ల సుధాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్,ఇండియన్ జర్నలిస్ట్ యూనియన్ (టియుడబ్ల్యూజే ఐజేయు ) జిల్లా కమిటీ పిలుపు మేరకు ప్రభుత్వం ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు, ఇతర సంక్షేమ పథకాలు అందించాలని డిమాండ్ చేస్తూ మండల కేంద్రమైన కామేపల్లి లో శుక్రవారం జర్నలిస్టులు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ మేరకు వినతి పత్రాన్ని జాతిపిత మహాత్మా గాంధీ విగ్రహానికి అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ సమాజ శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తున్న జర్నలిస్టులకు నేటికీ ఇళ్ల స్థలాలు, ఇండ్లు, హెల్త్ కార్డులు అందించకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.గత ప్రభుత్వాలు కూడా ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీలు ఇచ్చినా నేటికీ అమలుకు నోచుకోలేదన్నారు. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు ఇళ్ల స్థలాలు కేటాయించి, పక్కా ఇల్లు, ఆరోగ్య కార్డులు మంజూరు చేయాలని కోరారు.అనారోగ్య సమయంలో జర్నలిస్టుల కుటుంబాలకు ఆర్థిక భారం పడకుండా ఆరోగ్య కార్డుల ద్వారా వైద్య భరోసా కల్పించాలని పేర్కొన్నారు.జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు,ఆరోగ్య కార్డులు కల్పించడం ప్రభుత్వ బాధ్యతగా గుర్తించి తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో జర్నలిస్టులు, సీనియర్ జర్నలిస్టులు, ప్రెస్ క్లబ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




## గుర్తించిన పనుల తో కార్యాచరణ ప్రణాళి క

కారేపల్లి అక్టోబర్ 2ప్రభాతవార్త



వి బి జి రాంజీ గ్రామీణ ఉపాధి పథకంలో భాగంగా గ్రామాల్లో గుర్తించిన పనులకు కనుగుణంగా పంచాయతీల్లో మౌలిక వసతులే ప్రధాన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందిస్తున్నట్లు మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ నాయక్ అన్నారు. మండల పరిధిలోని మాదారం పంచాయతీ కార్యాలయంలో గురువారం గ్రామ సభ సర్పంచ్ ఉమా నరేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ఈ పథకం కింద ప్రతిపాదించిన .365 పనులు గ్రామీణ ప్రాంతంలో చేసుకొనుటకు వీలు కల్పించడం జరిగింది అన్నారు. రైతులు గ్రామ ప్రజలు ఇంకుడు గుంతలు పంట కాలువలు వ్యవసాయ భూములు చదును చేసుకొనుటకు వివిధ పనులు మనకు అందుబాటులో ఉన్నాయి అని తెలిపారు. గ్రామ ప్రజలు దరఖాస్తు చేసుకొని ఎవరికైతే ఉపాధి జాబ్ కార్డ్స్ లేని వారు ఉన్నారో వాళ్లు కొత్తగా జాబ్ కార్డ్స్ ని అప్లై చేసుకుంటే మంజూరు చేపిస్తామని ఈ యొక్క పథకం ద్వారా లబ్ధి పొందవలసిందిగా కోరారు. రైతులు గ్రామస్తులు సూచించిన పనుల పనులకు అనుగుణంగా తీర్మానం చేసి ఆమోదించినట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి విజయ్ కుమార్ ఉప సర్పంచ్ బానోత్ లాలుమంగా గ్రామ పెద్దలు పాపిని నాగేశ్వరరావు కాసాని గుర్రం నరసింహ రావు కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య తుమ్మాజు రామ్మూర్తి అజ్మీర రజిని శారద బాలాజీ వి భారతి బానోత్ నాగేష్ సౌందర్య బానోత్ కోటేశ్వరావు ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## బాధిత కుటుంబానికి బియ్యం నగదు వితర ణ



కారేపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త

సింగరేణి మండలం మాదారం గ్రామానికి చెందిన మూడు లక్ష్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమలరావు బియ్యం నగదును శుక్రవారం అందజేశారుస్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు, ఆదివారం జరగనున్న దశదినకర్మ కార్యక్రమానికి తన వంతు సహాయంగా కాంగ్రెస్ నాయకులు గుడిపూడి తిరుమల రావు 50 కిలోల బియ్యంతో పాటు3,000 ఆర్థిక సహాయం అందజేశారు.ఈ సందర్భంగా గుడిపూడి తిరుమల రావు మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ పేద ప్రజలకు అండగా ఉంటుంది. ఆపదలో ఉన్న కుటుంబాలకు చేయూతనివ్వడం మన బాధ్యత" అని తెలిపారు.కష్టకాలంలో ఉన్న నిరుపేద కుటుంబాలకు అండగా నిలవాలనే ఉద్దేశంతో, దశదినకర్మ కార్యక్రమానికి తన వంతు సహకారంగా బియ్యంతో పాటు ఆర్థిక సహాయం అందజేసినట్లు ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్, కాంగ్రెస్ నాయకులు కిలారి అప్పారావు, అజ్మీర నరేష్, కడియాల సుధాకర్, ధరావత్ వినోద్, నూకల మోహన్ రావు, కసాని లక్ష్మీనారాయణ, వార్డు సభ్యులు అజ్మీర బాలాజీ, అజ్మీర శారద, వాంకుడోత్ భారతి, అజ్మీర మోతీలాల్, అలాగే పోతనబోయిన రవి, బట్టు నర్సయ్య, రమేష్, అజ్మీర సునీత, మూడు మురళి, బానోతు భాస్కర్, జయ పద్మ తదితరులు పాల్గొన్నారు.

# గురువాయిగూడెంలో ఘనంగా గాంధీ జయంతి

**కూసుమంచి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త ) :**

భారతదేశ స్వాతంత్ర్య ఉద్యమంలో అహింసా మార్గం ని ఎంచుకొని బ్రిటిష్ వారిని తరిమి కొట్టిన ఘనత భారత జాతిపిత మహాత్మా గాంధీకే చెందుతుందని సర్పంచ్ బాణోత్ భిక్షం నాయక్ అన్నారు. శుక్రవారం గురువాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయం నందు సర్పంచ్ మాట్లాడుతూ గాంధీ జయంతిని పురస్కరించుకొని విబిజి రాంజీ పథకం గ్రామసభ నిర్వహించామని,. ఈ గ్రామ సభలో పథకం అమలులో పనుల వివరాలను చదివి వినిపించడం జరిగిందన్నారు. పంచాయతీ పరిధిలో శ్రమదానం నిర్వహించారు. పంచాయతీ సిబ్బందిని గ్రామస్తుల ఆధ్వర్యంలో సర్పంచ్ సన్మానించారు. గ్రామపంచాయతీ



సిబ్బంది అందిస్తున్న సేవలు వెలకట్టలేనివని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పాలిత్య కుశ, వార్డ్ మెంబర్లు బానోతు సతీష్ నాయక్, నాగిరెడ్డి, ఉమా, పాలకుర్తి దుర్గారావు, పుట్టపర్తి రమాదేవి, బానోత్ పద్మ, గ్రామ పెద్దలు పందిరి నర్సి రెడ్డి, బొజ్జ వెంకటరమణారెడ్డి, బొజ్జ వెంకట్ రెడ్డి, నాగిరెడ్డి



నారాయణరెడ్డి, మాజీ ఎంపీపీ ఎడవల్లి ముత్తయ్య, పుట్టపర్తి వెంకన్న, విద్యా కమిటీ చైర్మన్ బొల్లంపల్లి లక్ష్మీ, అంగనవాడి టీచర్ వెంకటలక్ష్మి, బానోతు సునీత, గ్రామ దీపిక డాక్టర్ నాగలక్ష్మి, ఆశా వర్కర్ వన్నాపురం సరిత, గ్రామ పెద్దలు చిన్న వీరయ్య, పుట్టపర్తి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో రూ.2 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యం

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**

ఈ ఏడాది జిల్లాలో 2.6 కోట్ల పని దినాలు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి (డీఆర్డీఓ) కొండపల్లి శ్రీరామ్ తెలిపారు. మండలం లోని కొత్తకొత్తూరు లో శుక్రవారం వీబీ జీ రాంజీ పథకం అవగాహాన సదస్సు ను నిర్వహించారు. గ్రామంలో ఏర్పాటు చేసిన విలేజ్ మ్యాప్ మరియు వనరుల మ్యాప్ లను పరిశీలించారు. వివిధ అంశాల పై అధికారులకు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతీ కుటంబానికి 125 రోజుల పని దినాలు, రోజుకు రూ.308లు కూలీ వేతనాలు అందేలా కార్యచరణ ను రూపొందించినట్లు తెలిపారు. కూలీలకు సరిపడ పనులు కల్పించేలా పనులు ఎంపిక చేస్తున్నట్లు తెలిపారు. దాదాపు జిల్లా వ్యాప్తంగా 6 వేల కోట్ల విలువైన పనులు కల్పించే విధంగా కసరత్తు చేస్తున్నట్లు తెలిపారు.



ప్రతీ ఇంటా ఇంకుడు గుంత, పోలానికి ఒక పంట కుంట, ఊరికో ఊట కుంట వంటి పనులు చేపట్టేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. చెరువులు పునరుద్ధరణ, బోర్ల రీచార్జీ వంటి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఎల్నినో ప్రభావం కారణంగా జలసిరి కార్యక్రమం ను చేపడుతున్నట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితులలో వ్యవసాయాధికారుల సూచనలు మేరకు సాగు చేయాలని సూచించారు. 18 ఏళ్ల నిండిన ప్రతీ ఒక్కరూ జాబు కార్డు కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. దరఖాస్తు చేసుకున్న 15 రోజులలో కార్డులు అందిస్తామన్నారు. జాబ్



కార్డు పొందిన ప్రతీ ఒక్కరూ పని కి రావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల వ్యవసాయాధికారి యం.రాధ, మండల పంచాయతీ అధికారి యం.శ్రీనివాసరావు, సర్పంచ్ కళావతి, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ, ఈజీఎస్ ఏపీవో అమ్మజాన్, ఈసీ శేషగిరిరావు, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# 12 గంటలు కరెంట్ ఇస్తున్నామని నిరూపిస్తారా,

**అప్రకటిత కోతలతో రైతుల జీవితాలతో చెలగాటం వద్దు**

**48 గంటలలో ప్రభుత్వం స్పందించకుంటే సత్తా చూపిస్తాం: బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండపల్లి**

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

12 గంటలు నిరంతరం విద్యుత్తు అందిస్తున్నామని చెప్పుకునే పాలకులు, అధికారులు ఏ గ్రామంలో ఇస్తున్నారో చూపించాలని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర మాజీ అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి డిమాండ్ చేశారు. అప్రకటిత విద్యుత్ కోతలను నిరసిస్తూ శుక్రవారం బిజెపి పార్టీ ఆధ్వర్యంలో నేలకొండపల్లి లోని ఫీజ్ ఆఫ్ కార్యాలయం ముందు నిరసన ఆందోళన కార్యక్రమం చేపట్టారు. అనంతరం విద్యుత్ ఏఈ కి వినతి పత్రం ను . అందించారు. ఈ సందర్భంగా కొండపల్లి శ్రీధర్ రెడ్డి



మాట్లాడుతూ వరంగల్ డిక్లరేషన్పేరుతో రైతులకు అనేక హామీలు ఇచ్చి మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కనీసం విద్యుత్ ను కూడ అందించలేకపోతున్నారని ఆయన చెప్పారు. అప్రకటిత కోతల వలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. 24 గంటలు అని చెప్పి గంటల తరబడి కోత విధిస్తుండటంతో పంటలు ఎండిపోతున్నాయని అన్నారు. ఇది రైతు వ్యతిరేక ప్రభుత్వ వైఖరికి నిదర్శమని విమర్శించారు. జిల్లా మంత్రులు విద్యుత్ సమస్య ను చక్కదిద్దాలని సూచించారు. 48 గంటలలో అప్రకటిత విద్యుత్ కోతలపై ప్రభుత్వం సమీక్ష నిర్వహించి రైతులకు నాణ్యమైనవిద్యుత్ ను నిరంతరం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే బీజేపీ సత్తా చూపిస్తామని ఆయన హెచ్చరించారు. రైతుల పంటలు ఎండిపోతుంతే బీజేపీ చూస్తు ఊరుకోదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బిజెపి నాయకులు గల్లా సత్యనారాయణ, షేక్. షరీఫుద్దీన్, అనంతు ఉపేందర్ గౌడ్, చావా కిరణ్, సంతోష్ రెడ్డి, మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు పాగర్తి సుధాకర్, జిల్లా, మండల నాయకులు మన్నె కృష్ణారావు, మల్లెబోయిన గోవిందరావు, సూరేపల్లి జ్ఞానరత్నం, మల్లేష్, పురాణం దివాకర్, కందరబోయిన వెంకటరమణ, సూరేపల్లి అనుసూయమ్మ, పిట్టల సూరిబాబు, కొండా హర్ష తదితరులు పాల్గొన్నారు.

## వాడ వాడల గాంధీ జయంతి వేడుకలు

**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మగాంధీ జయంతి వేడుకలు శుక్రవారం నేలకొండపల్లి మండలం నందు వాడ, వాడల ఘనంగా నిర్వహించారు. ప్రభుత్వ, ప్రవేట్, స్వచ్ఛంధ సంస్థల కార్యాలయాలలో గాంధీ చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండలం లోని కొత్తకొత్తూరు లో నేలకొండపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి బచ్చలకూరి నాగరాజు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, కొత్త కొత్తూరు సర్పంచ్ మాలోత్ కవిత, ఉప సర్పంచ్ వల్లాల రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు. అలాగే,.రాయగూడెం లో జరిగిన కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బోయిన వేణు, నాయకులు ఇరగదిండ్ల నాగరాజు, బోయిన నరసింహారావు, రాజబాబు, వీరబాబు, హుస్సేన్, కమలాకర్, బ్రహ్మం, రాములు తదితరులు పాల్గొన్నారు.




## వీజీపీపీ కార్యక్రమాలపై అవగాహన.



**.కూసుమంచి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త ) :**

జీళ్ళచెరువు గ్రామపంచాయతీలో సర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ నిర్వహించడం జరిగిందని ఏపీఓ బాబు తెలిపారు. ఈ గ్రామసభకు అడిషనల్ డి ఆర్ డి ఓ హాజరై వి బి జి రామ్ జి, వికసిత గ్రామపంచాయతీ ప్లానింగ్ (వీజీపీపీ) కార్యక్రమాలపై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామాభివృద్ధికి అవసరమైన పనులను సోషల్ మ్యాప్, రిసోర్స్ మ్యాప్ ప్రజల భాగస్వామ్యంతో గుర్తించి, వివిధ శాఖల కన్వర్జెన్స్ తో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై వివరించారు. గ్రామ ప్రజలు తమ గ్రామానికి అవసరమైన పనులపై చర్చించి, వాటిని ప్రణాళికలో చేర్చేందుకు సూచనలు అందించారు. గ్రామసభ అనంతరం గతంలో పెన్షన్లను సర్వే చేసిన అధికారుల ద్వారా సేకరించిన డేటాను ఆధారంగా చేసుకొని, పెన్షన్ లబ్ధిదారుల వివరాలను తిరిగి పరిశీలించి, పెన్షన్ల వెరిఫికేషన్ ప్రక్రియను నిర్వహించారు. లబ్ధిదారుల వివరాలు, అర్హత తదితర అంశాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వెంకటరమణ, ఏపీ ఓ బాబు , గ్రామ కార్యదర్శి రాజేష్, టెక్నికల్ అసిస్టెంట్, సంబంధిత అధికారులు, సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## క్యాంపు ఆఫీస్ లో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు



**.కూసుమంచి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త ) :**

దేశ స్వాతంత్రం కోసం గాంధీజీ చేసిన త్యాగాలను స్మరించుకుంటూ జయంతి వేడుకలను కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. గాంధీజీ చూపిన సత్యం, అహింస, స్వచ్ఛత, గ్రామ స్వరాజ్యం వంటి ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని నాయకులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఇంచార్జ్ భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బజ్జూరి వెంకటరెడ్డి, డీసీసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం డి హఫీజుద్దీన్, జిల్లా నాయకులు జొన్నలగడ్డ రవి కుమార్, మాజీ ఎంపీపీ జూకూరి గోపాలరావు, నాయకులు బొల్లంపల్లి సుధాకర్ రెడ్డి, ఇంటూరి పుల్లయ్య,చాట్ల పరుశురాం, సర్పంచులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల హక్కుల కోసం సమరశంఖం!

**అక్టోబర్ 2న దేశవ్యాప్త నిరసన కార్యక్రమాలు**

**అంబేద్కర్ విగ్రహం నుంచి గాంధీ విగ్రహం వరకు ర్యాలీ.. కలెక్టరేట్ వద్ద ధర్నా**

**ప్రజాస్వామ్య పరిరక్షణలో జర్నలిస్టుల పాత్ర కీలకం**

**జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి రాజకీయ పార్టీల నేతల సంఘీభావం**

**హక్కుల సాధనకు ఐక్యంగా పోరాడాలని పిలుపు**

**కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త:** జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, వారి సమస్యల పరిష్కారం, వృత్తిపరమైన భద్రత కల్పన లక్ష ్యంగా తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జాగు వెంకటరత్నం జునుముల రమేష్, సీనియర్ సభ్యులు దిద్దుకూరు రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు నవీన్ ,నాగచంద్ర ఆధ్వర్యంలో అక్టోబర్ 2న చేపట్టిన నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీలకు చెందిన నాయకులు సంఘీభావం తెలిపారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు రాజకీయాలకు అతీతంగా మద్దతు ప్రకటించారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలుస్తూ ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకొస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇవ్వాలని నాయకులు అభిప్రాయపడ్డారు.

జర్నలిస్టులకు తగిన రక్షణ కల్పించడం, అర్హులైన వారికి ఇళ్ల స్థలాలు, గృహ వసతి కల్పించడం, ఆరోగ్య భద్రతకు చర్యలు తీసుకోవడం, వృత్తి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను పరిష్కరించడం వంటి అంశాలపై యూనియన్ చేపట్టిన పోరాటానికి మద్దతు తెలిపారు. జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కొత్తగూడెం, పాల్వంచ, బూర్గంపాడు చంద్రుగొండ సుజాతనగర్ జూలూరుపాడు చెందిన జర్నలిస్టులు పోస్ట్ ఆఫీస్ సెంటర్ లో గల డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి అక్కడి నుంచి ర్యాలీగా బయలుదేరారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో అంబేద్కర్ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పోరాటం కొనసాగిస్తామని పేర్కొన్నారు.

అనంతరం ర్యాలీగా బయలుదేరి బస్టాండ్ వద్ద గల అమరవీల స్థూపం వద్ద నిరసన తెలుపుతూ నినాదాలు చేశారు అక్కడ నుండి త్రీటౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఉన్న మహాత్మా గాంధీ విగ్రహం వరకు చేరుకున్నారు. గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం వినతిపత్రం అందజేశారు. అనంతరం

అక్కడి నుంచి జర్నలిస్టులు బైక్ ర్యాలీగా కలెక్టర్ కార్యాలయం వైపు పయనించారు. కలెక్టరేట్ వద్ద ఏర్పాటు చేసిన ధర్నా చౌక్‌లో నిరసన కార్యక్రమం నిర్వహించారు. జర్నలిస్టుల హక్కులు, భద్రత, సంక్షేమం, గృహ వసతి, ఆరోగ్య పరిరక్షణ తదితర సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నిరసన అనంతరం జాయింట్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసి, జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరారు.

### రాజకీయాలకు అతీతంగా జర్నలిస్టుల పోరాటానికి మద్దతు :



### సాబీర్ భాష - సీపీఐ జిల్లా కార్యదర్శి:

కొత్తగూడెం నియోజకవర్గంలో జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కోసం ఎంఎల్ఏ కూనంనేని సాంబశివరావు అసెంబ్లీ లో పలుమార్లు ప్రస్తావించారని చెప్పారు. సింగరేణి హెడ్ ఆఫీస్ ప్రక్కకు 10 ఎకరాల స్థలాన్ని జర్నలిస్టుల ఇళ్ల కాలనీకి ఇచ్చేందుకు సిద్ధం చేసి పెట్టామని, ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు కోసం ఆ స్థలాన్ని వినియోగించాలని చూసినప్పటికీ ఇచ్చిన మాటకు కట్టుబడి ఆ స్థలాన్ని జాగ్రత్త చేస్తున్నామని తెలిపారు. ఎన్ని సమస్యలున్నా అన్ని రాజకీయ పార్టీలు ప్రజా సమస్యలపై అనేక వార్తలు రాస్తున్న జర్నలిస్టుల ఇళ్ల స్థలాల కేటాయింపు విషయంలో రాజకీయ పార్టీలన్నీ చిత్తశుద్ధితోనే ఉన్నాయని, బిపిఎల్ కోటాలో ఆ స్థలాన్ని కేటాయించేందుకు కృషి జరుగుతోందన్నారు. జర్నలిస్టుల సంఘాలు ఒక ప్రత్యే కమిటీగా ఏర్పడి అర్హులైన వారందరి పేర్లతో జాబితాను సిద్ధం చేసుకోవాలని తెలిపారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ ప్రజాస్వామ్య పరిరక్షణలో భాగమని, ప్రజా సమస్యలను నిర్భయంగా వెలుగులోకి తీసుకొచ్చే జర్నలిస్టులకు తగిన భద్రత, సంక్షేమ సదుపాయాలు కల్పించాలని సంఘీభావం తెలిపారు.

### మూడు గణేష్ - మున్సిపల్ మేయర్:

జర్నలిస్టులు ఇళ్ల స్థలాల సమస్య త్వరలో ఓ కొలిక్కివ వచ్చే అవకాశం ఉందన్నారు. కేటాయించిన స్థలానికి ముందుగా రక్షణ కల్పించేందుకు చర్యలు కొన సాగుతున్నాయని, జర్నలిస్టు సంఘాలన్నీ ఒక తాటి పైకి రావాలని సూచించారు. జర్నలిస్టులు సమాజానికి అందిస్తున్న సేవలను గుర్తించి, వారి వృత్తిపరమైన అవసరాలు, సంక్షేమ సమస్యల పరిష్కారానికి సంబంధిత ప్రభుత్వ యంత్రాంగం చొరవ చూపాలని ఆకాంక్షించారు.

### రాజు గౌడ్ - బీఆర్ఎస్ పాల్వంచ పట్టణ అధ్యక్షుడు:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ఐక్యంగా ముందుకుసాగాలని, వారి న్యాయమైన డిమాండ్లకు మద్దతు అందించాల్సిన అవసరం ఉందని సంఘీభావం ప్రకటించారు.

### బిక్షం - సిపిఐ మాస్ లైన్ నాయకుడు:

జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాల ని,వారి సమస్యల పరిష్కారం కోసం ప్రజాస్వామ్య బద్ధంగా జరిగే పోరాటాలకు మద్దతు అవసరమని పేర్కొన్నారు.

కామేష్ - జేబీపీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్: జర్నలిస్టుల సంక్షేమం, హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని, వారి డిమాండ్ల సాధనకు చేపట్టిన నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

### తోట దేవి ప్రసన్న - డీసీసీ అధ్యక్షురాలు:

జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని, తాను స్వయంగా సమస్యను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గత పాలకులు వదేళ్లపాటు జర్నలిస్టుల సమస్యలను గాలికొదిలేశారని యద్దేవా చేశారు.

ప్రజల గొంతుకగా పనిచేసే జర్నలిస్టులకు రక్షణతో పాటు సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందాలని, వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించాలని మద్దతు ప్రకటించారు.

### నాగ సీతారాములు:

జర్నలిస్టుల హక్కుల సాధనకు ఐక్యత అవసరమని, వృత్తిలో ఎదురవుతున్న ఇబ్బందులను పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు, ప్రభుత్వం స్పందించాలని సంఘీభావం తెలిపారు.

**కొత్వాల శ్రీనివాసరావు :** జర్నలిస్టుల సమస్యలను నిరక్ష్యంల్ల చేయకుండా పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని, వారి సంక్షేమం కోసం చేపడుతున్న ఉద్యమానికి తన మద్దతు ప్రకటించారు.

**మండే వీర హనుమంతు:** జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధనకు సమిష్టి కృషి అవసరమని, హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపారు.

### బైరెడ్డి ప్రభాకర్‌రెడ్డి - బీజేపీ జిల్లా అధ్యక్షుడు:

జర్నలిస్టులు ప్రజా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో కీలక పాత్ర పోషిస్తున్నారని అన్నారు. జర్నలిస్టుల హక్కులు, వృత్తిపరమైన భద్రత, సంక్షేమానికి ప్రభుత్వం తగిన ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. అర్హులైన జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు, ఆరోగ్య భద్రత వంటి సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. జర్నలిస్టుల న్యాయమైన డిమాండ్ల సాధన కోసం చేపడుతున్న పోరాటానికి బీజేపీ తరఫున తన సంఘీభావం ఉంటుందని తెలిపారు.

### జర్నలిస్టుల సంక్షేమంపై ప్రభుత్వం దృష్టి సారించాలి : (టీయూడబ్ల్యూజే-ఐజేయూ) జిల్లా అధ్యక్షుడు జాగు వెంకటరత్నం

ప్రజాస్వామ్యంలో నాలుగో స్తంభంగా భావించే మీడియా రంగంలో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక వృత్తిపరమైన, ఆర్థికపరమైన సమస్యలను











ఎదుర్కొంటున్న నేపథ్యంలో వాటి పరిష్కారానికి సమగ్ర చర్యలు అవసరమనే అభిప్రాయం వ్యక్తం చేశారు. జర్నలిస్టుల భద్రత, ఆరోగ్య పరిరక్షణ, గృహ వసతి, సంక్షేమం వంటి అంశాల్లో స్పష్టమైన కార్యాచరణ చేపట్టాలని కోరారు.

గిగేజూరి-ıరిగే ఆధ్వర్యంలో చేపట్టిన ఈ నిరసన కార్యక్రమానికి వివిధ రాజకీయ పార్టీల నాయకులు మద్దతు ప్రకటించడం జర్నలిస్టుల సమస్యలపై విస్తృత చర్చకు దోహదపడింది. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి, ఇచ్చిన హామీలను కార్యరూపంలోకి తీసుకురావాలని యూనియన్ నాయకులు, జర్నలిస్టులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు దుద్దుకూరి రామారావు, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్ష కార్యదర్శులు నవీన్, నాగచంద్ర, ఉపాధ్యక్షుడు ఈశ్వర్ ,ప్రింట్ మీడియా జిల్లా ఉపాధ్యక్షులు వందా సత్యానంద్, శంకర్, చంద్రశేఖర్, డివిజన్ అధ్యక్షులు అబ్బురామ్, కార్యదర్శి నక్క శ్యామ్సన్, పినపాక నియోజకవర్గ కార్యదర్శి బర్ల జోషి, జులూరు పాడు మండల కార్యదర్శి సిహెచ్ నర్సింహారావు, డివిజన్ జిల్లా కమిటీ సభ్యులు పురం శ్రీనివాస్, హరి, జాన్సన్ దేవిడ్, ఎలక్ట్రానిక్ మీడియా కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షుడు రాజేష్,శేఖర్, కొత్తగూడెం డివిజన్ ఉపాధ్యక్షుడు కోలా కుమార్ సహాయ కార్యదర్శి మురళి డివిజన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

---

## సత్యం.. అహింస.. శాంతి మార్గాల్లో పయనించాలి : కలెక్టర్ అంకిత్

# గాంధీ బాటలోనే సమాజ ప్రగతి

**కొత్తగూడెం, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జాతిపిత మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలని జిల్లా కలెక్టర్ అంకిత్ పిలుపునిచ్చారు. గాంధీ జయంతి సందర్భంగా శుక్రవారం ఐడీఓసీలో నిర్వహించిన కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్‌తో కలిసి గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. సత్యాగ్రహం, అహింసాయుత పోరాటంతో స్వాతంత్ర్య సాధనకు గాంధీజీ మార్గం సుగమం చేశారని అన్నారు. ఆయన సిద్ధాం తాలు దేశానికే కాకుండా ప్రపం చానికి మార్గ దర్శకంగా నిలిచాయని పేర్కొ న్నారు. క్రమశిక్షణ, నిజాయితీ, సేవాభావం, సామాజిక బాధ్యతలను అలవర్చుకోవాలని సూచించారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, సమానత్వ సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. యువత గాంధీజీ జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని దేశాభివృద్ధిలో చురుకైన పాత్ర పోషించాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, సీపీఓ సునీత, కలెక్టరేట్ ఏవో అనంత రామకృష్ణ, డీపీవో



అనూష, జిల్లా ఆడిట్ అధికారి శ్రీనివాస్, జిల్లా క్రీడల అధికారి పరంధామరెడ్డి, వివిధ శాఖల అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# పేదింటి ఆడబిడ్డ పెళ్లికి భరోసా ఇచ్చిన కేసీఆర్

## కల్యాణలక్ష్మి తో పేద కుటుంబాలకు ఆర్థిక అండ

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 02:**

పేదింటి ఆడబిడ్డ వివాహం అంటే గతంలో తల్లిదండ్రులకు ఆర్థికపరమైన ఎన్నో ఇబ్బందులు ఎదురయ్యేవని,పెళ్లి ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితులు ఉండేవని,అలాంటి కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక సహాయం అందించాలనే ఉద్దేశంతో కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రవేశపెట్టిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పేద కుటుంబాలకు అండగా నిలిచారని బిఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు గద్దల రామకృష్ణ అన్నారు.కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించిన కేసీఆర్‌కు కృతజ్ఞతగా అశ్వాపురం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్ వద్ద కేసీఆర్ చిత్రపటానికి గద్దల రామకృష్ణ ఆధ్వర్యంలో



పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద కుటుంబాల్లో ఆడబిడ్డ వివాహం ఒకప్పుడు తల్లిదండ్రులకు పెద్ద ఆర్థిక భారంగా మారేదని, వివాహ ఖర్చుల కోసం అప్పులు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు. ఆ సమస్యను దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వం నుంచి ఆర్థిక సహాయం అందించేలా ఈ పథకాలను రూపొందించారని తెలిపారు. కల్యాణలక్ష్మి,షాదీ ముబారక్ ద్వారా అనేక కుటుంబాలకు వివాహ సమయంలో ఆర్థిక తోడ్పాటు లభించిందని రామకృష్ణ పేర్కొన్నారు.ఆడబిడ్డ వివాహం తల్లిదండ్రులకు భారంగా కాకుండా ఉండాలనే ఉద్దేశంతో తీసుకొచ్చిన ఈ పథకాలు పేద కుటుంబాలకు ఉపయోగపడుతున్నాయని అన్నారు.ఆడబిడ్డల తల్లిదండ్రుల్లో ఆర్థిక భరోసా కల్పించడంతో పాటు, వివాహ సమయంలో ఎదురయ్యే ఇబ్బందులను కొంతవరకు తగ్గించేందుకు ఈ పథకాలు దోహదపడుతున్నాయని తెలిపారు. పేద కుటుంబాల సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేయాల్సిన అవసరం ఉందని,ఆడబిడ్డల కుటుంబాలకు ప్రభుత్వ సహాయం అందడం ద్వారా వారి తల్లిదండ్రులకు కొంత ఊరట కలుగుతుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ సెల్ అధ్యక్షుడు చల్లా రాజేష్,బీసీ సెల్ అధ్యక్షుడు భాగవతపు సతీష్, ముస్లిం మైనార్టీ నాయకుడు ఎస్కే నజీర్,యువజన నాయకులు మంద రాంబాబు,జరుపుల నరేష్, ఇరుగు కృష్ణతేజ,భరత్ నాయక్, గొలుసు వెంకటేష్, కుంజ సుదర్శన్, ఇరుగు గోపయ్య,రవి,కొంటూ రాకేష్,భానోత్ వీరభద్రం యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై విస్తృత సమావేశం...

## .అర్హులైన ప్రతి పట్టభద్రుడు ఓటరుగా నమోదు చేసుకోవాలి: లింగాల

**చింతకాని ప్రభాత వార్త అక్టోబర్ 2..**

.అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని మధిర నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జ్, మాజీ జెడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజ్ సూచించారు. శుక్రవారం మండల పరిధిలో తిరుమలాపురం గ్రామంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటర్ల నమోదుపై బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, పట్టభద్రులతో విస్తృత అవగాహన సమావేశం నిర్వహించారు..ముందుగా తిరుమలాపురం ప్రాథమికోన్నత పాఠశాల సమీపంలోని మహాత్మాగాంధీ, తెలంగాణ తల్లి, డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ సందర్భంగా లింగాల కమల్‌రాజ్ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల ఓటరు జాబితాకు, పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు జాబితాకు తేడా ఉంటుందని తెలిపారు. గతంలో ఏ పోలింగ్ కేంద్రంలో సాధారణ ఎన్నికల్లో ఓటు వేసినా, పట్టభద్రుల ఎమ్మెల్సీ





ఎన్నికలకు సంబంధించిన ప్రత్యేక ఓటరు జాబితాలో తమ పేరు ఉందో లేదో ప్రతి పట్టభద్రుడు పరిశీలించుకోవాలని సూచించారు ఆర్హత కలిగిన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేందుకు అవసరమైన అర్హతలు, దరఖాస్తు విధానం, అవసరమైన పత్రాలపై విస్తృతంగా అవగాహన కల్పించాలని నాయకులు సూచించారు. మండలంలోని 26 గ్రామాల్లో అర్హులైన పట్టభద్రులందరికీ సమాచారం చేరేలా గ్రామాల వారీగా ప్రచారం నిర్వహించాలని నిర్ణయించారు ఏన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుపై కూడా కమల్‌రాజ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. నిరుద్యోగులు, యువత, ఉద్యోగులకు ఇచ్చిన హామీలను ప్రభుత్వం పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని ఆరోపించారు. రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హత కలిగిన ప్రతి గ్రాడ్యుయేట్ తన ఓటు హక్కును నమోదు చేసుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో తిరుమలాపురం సర్పంచ్ చాపలమడుగు వీరబాబు, మాజీ సర్పంచ్ బండి రమాదేవి-రామారావు, కోమట్లగూడెం సర్పంచ్ కొండూరు పరిశుద్ధరావు, మాజీ సర్పంచులు తిరుపతి కొండల రావు చాట్ల సురేష్ పూర్ణయ్య నాయకులు మంకెన రమేష్, బొడ్డు రామచంద్రరావు, పొనుగంటి రత్నాకర్, వంకాయలపాటి సత్యం, లాయర్ బాబు, 26 గ్రామాల అధ్యక్షులు, వార్డు సభ్యులు, సొసైటీ డైరెక్టర్లు, వివిధ హోదాల్లోని ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పట్టభద్రులు, తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ గిరిజన సంఘం సింగరేణి మండల కమిటీ ఎన్నిక

**కారేపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త**

తెలంగాణ గిరిజన సంఘం (టీజీఎస్) కారేపల్లి మండల మహాసభ కారేపల్లి భాగం రామ నర్సయ్య భవన్ లో అజ్మీర శోభన్ నాయక్ అధ్యక్షతన జరిగింది. మహాసభలో 15 మందితో నూతన మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు తెలంగాణ గిరిజన సంఘం ఖమ్మం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం ప్రకటించారు. నూతన కమిటీ గౌరవ అధ్యక్షులుగా గాదేపాడు సర్పంచ్, సర్పంచుల సంఘం మండల అధ్యక్షులు భూక్యా రంజిత్ నాయక్, అధ్యక్షులుగా ఉసిరికాయలపల్లి మాజీ సర్పంచ్ బానోతు బన్సీలాల్ నాయక్, ప్రధాన కార్యదర్శిగా అజ్మీర శోభన్ నాయక్ ఎన్నికయ్యారు.సలహాదారులుగాలరామచంద్ర నాయక్, భూక్యా తోప్య నాయక్, ఉపాధ్యక్షులుగా భూక్యా రాంబాబు, ధరావత్ వినోద్ కుమార్, వాంకుడోత్ దళ్ సింగ్ నాయక్, సహాయ



కార్యదర్శులుగా కేలోత్ రవి నాయక్, మాళోత్ బాలు నాయక్, భూక్యా రమేష్, ధరావత్ రవికుమార్, కమిటీ సభ్యులుగా బానోత్ శ్రీను, బాలు తదితరులను ఎన్నుకున్నట్లు భూక్య వీరభద్రం తెలిపారు. గిరిజనతండా గ్రామపంచాయతీలను రెవెన్యూ గ్రామాలుగా గుర్తించి, సొంత గ్రామపంచాయతీ భవనాలను నిర్మించాలని, కారేపల్లి మండల కేంద్రంలో 50 పడకల ఆసుపత్రి నిర్మించాలని, మాణిక్యారం లేదా చీమలపాడు ప్రాంతంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్సీ) ఏర్పాటు, పోడు రైతులకు ఐటీడీఏ ద్వారా విద్యుత్ సౌకర్యం, బోర్లు మంజూరు, నిరుద్యోగ గిరిజన యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన, కారేపల్లి మండల కేంద్రంలో సేవాలాల్ విజ్ఞాన కేంద్రం ఏర్పాటు చేసి, ఇందుకోసం ప్రభుత్వం ఒక ఎకరం భూమి కేటాయించాలని తీర్మానించినట్లు తెలిపారు. గిరిజనులకు గిరిజన సంక్షేమ శాఖ ద్వారా పథకాలు అందటానికి ఖమ్మంలో ఐటీడీఏ ఏర్పాటు చేయాలని, కాంట్రాక్ట్ ప్రాతిపదికన పనిచేస్తున్న గిరిజన ఉద్యోగులను పర్మినెంట్, ఆశ్రమ పాఠశాలలు, గిరిజన తండాల్లో ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను వెంటనే భర్తీ వంటి గిరిజన సమస్యలపై మహాసభ చర్చించి తీర్మానాలను ఆమోదించిందని తెలిపారు. మహాసభ ఆమోదించిన తీర్మానాలను ప్రభుత్వం వెంటనే అమలు చేసి గిరిజనుల సమస్యలను పరిష్కరించాలని భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు.

## గాంధీ జయంతి నాడు మద్యపాన నిషేధ తీర్మానం

**అశ్వాపురం,ప్రభాతవార్త, అక్టోబర్ 02:**



మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా అశ్వాపురం మండలం అమెర్ధ గ్రామ పంచాయతీ కీలక నిర్ణయం తీసుకుంది.గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణలో నిర్వహించిన గ్రామసభలో గ్రామాన్ని మద్యరహితంగా తీర్చిదిద్దేందుకు సంపూర్ణ మద్య నిషేధం అమలు చేయాలని ఏకగ్రీవంగా తీర్మానించారు.గ్రామంలో మద్యం విక్రయాలు,బెల్ట్‌షాపులను అరికట్టాలని మహిళలు, గ్రామస్తులు కోరడంతో పాలక మండలి ఈ నిర్ణయం తీసుకుంది. మద్యం విక్రయాలకు పాల్పడే వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవడంతో పాటు,అక్రమ విక్రయాలపై సమాచారం అందించేందుకు మహిళా నిఘా కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించారు.ఈ సందర్భంగా సర్పంచ్ కోర్స కృష్ణ,ఉపసర్పంచ్ మేకల అంజిబాబు,వార్డు సభ్యులు మాట్లాడుతూ కుటుంబాల్లో ఆనందం,ప్రశాంతత నెలకొల్పేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు.తీర్మానాన్ని మహిళలు హర్షిస్తూ పంచాయతీ కార్యాలయం ఎదుట బాణసంచా కాల్చి,స్వీట్లు పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, వార్డు సభ్యులు కుంజా సుజాత, కారం సావిత్రి,తిరుపతమ్మ,పాయం నాగేశ్వరరావు,గ్రామపెద్దలు కిలారి శేషగిరిరావు,బోళ్ల ఖాదర్‌బాబు, మహిళలు,యువత,గ్రామస్తులు పాల్గొన్నారు.

మాదారం గ్రామపంచాయతీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు స్వాతంత్ర పోరాటా లో గాంధీ కీలక పా త్రఆశయాల సాధనకై పోరాడాలి సర్పంచ్ ఉమా నరేష్.. కారేపల్లి అక్టోబర్ 2 ప్రభాతవార్త భారత స్వాతంత్ర పోరాటంలో మహాత్మా గాంధీ కీలక పాత్ర పోషించాలని గాంధీ కలలు కన్నా గ్రామీణ స్వరాజ్యమే నేటి పంచాయితీలను మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ అన్నారు.సింగరేణి మండలం మాధరం గ్రామ పంచాయితీల లో గాంధీ జయంతి వేడుకలు శుక్రవారం పంచాయతీ కార్యాలయంలోసర్పంచ్ ఉమా నరేష్ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడు ఇంగ్లాండ్లో బారిష్టర్ విద్యా అభ్యసించాడాని ముంబైలో న్యాయవాద వృత్తిని చేపట్టాడని అన్నారు. భారతదేశంలో గాంధీజీ నీ జాతిపిత గా భావిస్తారని తెలిపారు. ఆయన అనుసరించిన సత్యంఅహింస మార్గాలను మనం ఆచరించాలని సూచించారు. స్వతంత్ర సంగ్రామంలో తాను అనుసరించిన సహాయ నిరాకరణ విదేశీ వస్త్ర బహిష్కరణ ఉప్పుసత్యాగ్రహం ఇంటి ఉద్యమాలతో స్వతంత్రం సాధించడం తో పాటు బ్రిటిష్ వారిపై పలు పోరాటాలతో పాటు గాంధీ పాత్ర కీలకమైనదని సర్పంచ్ కొనియాడారుఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ విజయ్ ఉప సర్పంచ్ బానోత్ లాలుమంగా గ్రామ పెద్దలు పాపిని నాగేశ్వరరావు కాసాని గుర్రం నరసింహా రావు కుర్ర శ్రీనివాసరావు బట్టు నరసయ్య తుమ్మూజు రామ్మూర్తి అజ్మీర రజిని శారద బాలాజీ వి భారతి బానోత్ నాగేష్ సౌందర్య బానోత్ కోటేశ్వరావు ఫీల్డ్ అసిస్టెంట్లు జానకి ఆశా వర్కర్లు అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు

## ముచ్చర్ల ఏన్కూర్ ప్రధాన రహదారికి తక్షణమే మరమ్మతులు చేయాలి

**కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

కామేపల్లి మండలం ముచ్చర్ల నుండి ఏన్కూర్ ప్రధాన రహదారి కి వెంటనే మరమ్మతులు చేయాలని కోరుతూ సిపిఎం ఆధ్వర్యంలో శుక్రవారం నడి రోడ్డుపై గాంధీ జయంతి వేడుకలు నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు.గాంధీ చిత్రపటానికి యుటిఎఫ్ రాష్ట్ర నాయకులు కుందూరు వెంకటరెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు.ఆ పార్టీ నేతలు,కార్యకర్తలు రోడ్డుపై శ్రమదానం చేసి గుంతలు పూడ్చి నిరసన వ్యక్తం చేశారు దుగ్గి కృష్ణ, బాదావత్ శ్రీను లు మాట్లాడుతూ దేశంలో మహాత్మా గాంధీ కోరుకున్నది ఇది కాదని గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి అయితే పట్టణ ప్రాంతాలు అభివృద్ధి అవుతాయని ప్రజలు అభివృద్ధి బాటలో పయనిస్తారని మహాత్ముడు కోరుకున్నా రని తెలిపారు. గత ఆరు సంవత్సరాల నుండి ఈ ప్రధాన రహదారి కి మరమ్మతులు చేయాలని తమ పార్టీ అనేక నిరసన కార్యక్రమాలు చేస్తూ అధికారులకు వినతి పత్రాలు ఇచ్చినా ఫలితం లేదని ఆరోపించారు.బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ పథకానికి మహాత్మా గాంధీ పేరుని తీసేసి రాంజీ పేరును ముందుకు తీసుకొచ్చి కార్మికుల నడ్డి విరిచే ప్రయత్నాలు చేస్తుందని వారు ఆరోపించారు.ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీ లను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సకినాల శ్రీను, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి ఆమంచి అంజయ్య, సిపిఎం నాయకులు మేడ నాగేశ్వరావు,సిఐటియు మండల నాయకులు కొత్తపల్లి ఉపేందర్,రాయల వీరభద్రం,వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మందుపాతర పేలుడులో కాలు కోల్పోయిన

# ఆదివాసీ యువకుడికి కృత్రిమ కాలు

### ఎస్సై పి రామారావు సహకారంతో కృత్రిమ కాలు ఏర్పాటు

వైరా టౌన్ అక్టోబర్ 2 (ప్రభాతవార్త)

ఒక్క అడుగు.. ఆ ఒక్క అడుగు అతని జీవితాన్నే మార్చేసింది. అడవిలో జీవనోపాధి కోసం వెళ్లిన ఓ నిరుపేద ఆదివాసీ యువకుడు అనుకోకుండా మందుపాతరపై అడుగు వేయడంతో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. క్షణాల్లోనే అతని కాలు ఛిద్రమైంది. ఆ తర్వాత ఆసుపత్రి ఆపరేషన్.. చివరకు కాలును తొలగించాల్సిన పరిస్థితి. అడవిలో వెదురు బొంగులు సేకరించి తడికలు, బుట్టలు అల్లుకొని అమ్ముకొని జీవనము కొనసాగించి అప్పటివరకు తన కాళ్లపై తాను నడిచిన బొగ్గుల కృష్ణ. ఆ రోజు నుంచి ఇతరుల సహాయం కోసం ఎదురుచూడాల్సి వచ్చింది. ఏడాదిన్నర పాటు ఇంటికే పరిమితమైన జీవితం ములుగు జిల్లా వెంకటాపురం మండలం ఇప్పగూడెం గ్రామానికి చెందినఆదివాసీ యువకుడు కృష్ణ. ఏడాదిన్నర క్రితం మార్చ్ 21 2025 సంవత్సరములో అటవీ వెదురు బొంగుల సేకరణ కోసం గ్రామస్తులతో పాటు కర్రేగుట్ట అటవీ ప్రాంతానికి వెళ్లాడు. గతంలో మావోయిస్టులు అమర్చిన మందుపాతరపై (ఐ ఈ డి)అనుకోకుండా అడుగు వేయడంతో జరిగిన పేలుడులో తీవ్రంగా గాయపడ్డాడు. వైద్యులు అతనికుడి కాలును తొలగించారు. అప్పటి నుంచి కృష్ణ జీవితం నాలుగు గోడల మధ్యే మిగిలిపోయింది. ఒకప్పుడు అడవికి వెళ్లి కుటుంబానికి ఆసరాగా నిలిచిన యువకుడు. ఇప్పుడు ఇంటి గడప దాటాలన్నా ఇతరుల సహాయం అవసరమయ్యే పరిస్థితి. ప్లాస్టిక్ కుర్చీ సాయంతో ఇల్లు కదలలేని, నిలబడలేని స్థితి. రోజువారీ పనులు చేసుకోవడం కూడా కష్టమైంది. కుటుంబం ఆర్థికంగా అత్యంత వెనుకబడినది కావడంతో గుడిసెలో భార్య ముగ్గురు పిల్లలతో పోషణ భారముగా మారింది.





కృత్రిమ కాలు ఏర్పాటు చేయించుకోవాలన్న కోరిక ఉన్నా. అది వారికి అందని కలగానే మిగిలిపోయింది. ఒక సమాచారం. ఒక చొరవ.. ఒక కొత్త ఆ శకృష్ణ పరిస్థితి గురించి తెలుసుకున్న వెంకటాపురం మండలానికి చెందిన కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ ఈ విషయాన్ని వైరా పట్టణ ఎస్ఐ పుష్పాల రామారావు దృష్టికి తీసుకువచ్చారు. కృష్ణ కష్టాలను విన్న రామారావు.. "కాలును కోల్పోయాడు. కానీ అతని జీవితంపై ఆశను కోల్పోకూడదు" అనే భావనతో అతనికి అండగా నిలిచేందుకు ముందుకొచ్చారు. కృష్ణకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయించే ప్రయత్నంలో విజయవాడకు చెందిన స్వచ్ఛంద సేవకుడు, రిటైర్డ్ విద్యుత్ ఉద్యోగి శ్రీనివాసరావును సంప్రదించారు. మానవత్వంతో స్పందించిన శ్రీనివాసరావు ఆర్థిక సహకారం అందించేందుకు ముందుకొచ్చారు. కృత్రిమ కాలుతో మళ్లీ కొత్త అడుగు శ్రీనివాసరావు సహకారంతో ఈవాల్యూ్యషన్ ప్రోస్థటిక్ లింబ్ సంస్థ ద్వారా జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన కృత్రిమ కాలును సుమారు 60 వేలు వ్యయముతో కృష్ణకు శుక్రవారం కాలు కొలతలతో విజయవాడ లో అమర్చారు. కృత్రిమ కాలు అమర్చిన తర్వాత కృష్ణ ముఖంలో కనిపించిన చిరునవ్వు. ఏడాది కాలంగా అతను అనుభవించిన బాధకు సమాధానంలా కనిపించింది. నిన్నటి వరకు కన్నీళ్లతో నిండిన కళ్లలో.. ఇప్పుడు భవిష్యత్తుపై ఆశ కనిపించింది. ఇకపై నెమ్మదిగా నడక సాధన చేసి తన పనులు తానే చేసుకోవాలని, కుటుంబానికి అండగా నిలవాలని కృష్ణ కోరుకుంటున్నాడు. ఈ సందర్భంగా తనకు అండగా నిలిచి కృత్రిమ కాలు అమర్చేందుకు చొరవ చూపిన వైరా పట్టణ ఎస్ ఐ పుష్పాల రామారావు ను కృష్ట కుటుంబ సభ్యులు శుక్రవారం పోలీస్ స్టేషన్ కు వచ్చి కలిసి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ రాజు, వాలంటీర్ స్వరూప పాల్గొన్నారు. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం కృష్ణకు కృత్రిమ కాలు ఏర్పాటు చేయించేందుకు ప్రత్యేక చొరవ చూపిన ఎస్ఐ పుష్పాల రామారావుకు, ఆర్థిక సహకారం అందించిన శ్రీనివాసరావుకు, ములుగు వెంకటాపురము నుండి విజయవాడ కు వాహన సౌకర్యం ఏర్పాటు చేసిన కాఫెడ్ సంస్థ కు కృష్ణ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు, ఆదివాసులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. పోలీసు ఉద్యోగం కేవలం శాంతిభద్రతల పరిరక్షణకే పరిమితం కాదని. ఆపదలో ఉన్న మనిషి కన్నీటిని తుడవడంలోనూ మానవత్వం ఉందని ఈ సేవా కార్యక్రమం చాటిచెప్పింది. ఒక పేలుడు అతని కాలును దూరం చేసింది. కానీ కొందరి మానవత్వం అతని జీవితంలో మళ్లీ ఆశను నింపింది. కన్నీళ్లతో మొదలైన కృష్ణ కథ. ఇప్పుడు చిరునవ్వుతో కొత్త అడుగు వేస్తోంది.

---

## స్పెషల్ ఎడ్యుకేషన్ ఉపాధ్యాయ భర్తీకి దరఖాస్తులు..

కొణిజర్ల అక్టోబర్ 02ప్రభాత వార్త:

సమగ్ర శిక్ష తెలంగాణ రాష్ట్ర ప్రాజెక్టు డైరెక్టర్ హైదరాబాద్ వారి మార్గదర్శకాల్లో భాగంగా మండల పరిధిలో పీఎంశ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగరాయపాలెం నందు.. ప్రత్యేక అవసరాలు గల విద్యార్థుల బోధనకై అర్హత కలిగిన స్పెషల్ ఎడ్యుకేషన్ టీచర్ ను తాత్కాలిక నియామకముపై నవంబర్ 2026 నుండి మార్చి 2027 వరకు పనిచేయుటకు దరఖాస్తులను కోరుచున్నారు. బీఈడీ స్పెషల్ ఎడ్యుకేషన్ చేసినవారు లేదా ప్రత్యేక అవసరాలు గల విద్యార్థులకు బోధన చేసే అర్హత గలవారు ఈ ఉపాధ్యాయ పోస్టుకు అర్హులు. అట్టి అర్హత కలవారు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సింగరాయపాలెం ప్రధానోపాధ్యాయుల వారికి తగిన అర్హతలతో కూడిన దరఖాస్తును నేటి నుండి 8102026 సాయంత్రం ఐదు గంటల లోపు అందజేయగలరని పూర్తి వివరాలకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మీ నారాయణ ను సంప్రదించండి.

## ఆర్థిక సహాయం అందజేసిన మేకల మల్లిబాబు యాదవ్



కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :

కామేపల్లి గ్రామానికి చెందిన పూజారి తాళ్లూరి జనార్ధన్ అనారోగ్య కారణాలతో తన కాలును కోల్పోయిన అప్పటి నుంచి ఇంటి వద్దనే బాధపడుతున్నారు. వారి పరిస్థితిని గమనించిన డీసీసీబీ డైరెక్టర్, మాజీ జెడ్పిటిసి మేకల మల్లిబాబు యాదవ్ మానవతా దృక్పథంతో ముందుకు వచ్చి తన వంతు సహాయంగా రూ.5,000 ను ఆర్థిక సహాయం గా అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కాంగ్రెస్ కార్యదర్శి షేక్ ఫత్తే మహమ్మద్, ఆర్ కె పురం సర్పంచ్ అజ్మీర ద్వాలి, ఇల్లందు మార్కెట్ డైరెక్టర్ జి.గబ్రునాయక్, సూదనపు కోటయ్య, చల్ల మల్లయ్య, కేశగాని శ్రీనివాస్ గౌడ్, కాలంగి చలమయ్య తదితరులు పాల్గొన్నారు. ఆపదలో ఉన్న వారికి మల్లి బాబు యాదవ్ అండగా నిలవడం, మానవత్వంతో సహాయం చేయడం అభినందనీయమని పలువురు పేర్కొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు 50 గ్రామ పంచాయతీలలో తీర్మానాలు

కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



బాల్య వివాహాలను నిర్మూలించాలని, బాల కార్మిక వ్యవస్థను అరికట్టాలని మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా గ్రామ సభల్లో తీర్మానాలు చేయించారు. ఏఐడీఎన్జీఓ సంస్థ, జస్ట్ రైట్ ఫర్ చిల్డ్రన్ సహకారంతో కామేపల్లి మండలం లోని 24 గ్రామ పంచాయతీలు, ఏన్కూరు మండలం లోని 26 గ్రామ పంచాయతీలు కలిపి మొత్తం 50 గ్రామ పంచాయతీల్లో ఈ తీర్మానాలు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. సంస్థకు చెందిన కమ్యూనిటీ సోషల్ మొబిలైజర్ జరపల రవీందర్ ఆధ్వర్యంలో రెండు మండలాల్లో విస్తృతంగా పర్యటించి, గాంధీ జయంతి సందర్భంగా వివిధ గ్రామసభల్లో బాల్య వివాహాల నిర్మూలన, బాల కార్మిక వ్యవస్థ నివారణపై అవగాహన కల్పిస్తూ తీర్మానాలు చేయించారు. గ్రామాల్లో ఎక్కడైనా బాల్య వివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే ప్రజలు వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని నిర్వాహకులు సూచించారు. బాలల భవిష్యత్తును కాపాడటం, వారికి విద్య అందేలా చూడటం ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. బాల్య వివాహాలు, బాల కార్మిక వ్యవస్థ లేని సమాజ నిర్మాణానికి ప్రజలు, ప్రజాప్రతినిధులు, అధికారులు సమిష్టిగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. గాంధీజీ ఆశయాలకు అనుగుణంగా బాలల హక్కులను పరిరక్షిస్తూ, బాల్య వివాహాల రహిత గ్రామాలుగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.

---

## ఎమ్మెల్యే కనకయ్య సహకారంతో

# కొమ్మినేపల్లి ని ఆదర్శవంతంగా అభివృద్ధి చేసుకుందాం

### మేకల మల్లిబాబు యాదవ్

కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:

గ్రామ పంచాయతీ ఎన్నికలలో ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాల్సిన అవసరం ఉన్నదని, ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో గ్రామ సమస్యలను పరిష్కరించుకొని ఆదర్శ గ్రామం గా ఏర్పాటు చేసుకుందామని మాజీ జెడ్పిటిసి, డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్, కొమ్మినేపల్లి సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జున రావు అన్నారు. శుక్రవారం కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో జరిగిన గ్రామసభలో ముఖ్యఅతిథిగా మల్లి బాబు యాదవ్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాలోనే అతిపెద్ద ఆదాయ వనరులు ఉన్న కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీలో ఏకగ్రీవంగా ఎన్నికలు జరుపుకొని దాదాపు పది నెలలు అవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో పది పడకల ఆసుపత్రి భవన నిర్మాణం, పశువుల వైద్యశాల భవనమును, రోడ్లపై నీరు నిలవకుండా డ్రైనేజీ ఏర్పాటును, దళితుల స్మశాన వాటికకు ప్రత్యేక ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, చెత్త డంపింగ్





యార్డ్ కోసం స్థలమును కొనుగోలు చేసి బయో కంపోస్టు తయారు చేయడం, గ్రంథాలయానికి నూతన భవన ఏర్పాటు, పదవి విరమణ చేసిన గ్రామ పంచాయతీ సిబ్బంది స్థానంలో కొత్త సిబ్బందిని నియమించుకోవడం వంటి గ్రామ ప్రజలకుఇచ్చిన హామీలు, నెరవేర్చకపోవడం, సమస్యలు ఎక్కడికక్కడే ఉండిపోవడం చాలా దురదృష్టకరమని, ఇక నుండైనా గ్రామ అభివృద్ధి పై పాలకవర్గం దృష్టి సారించాలని, మీకు పూర్తి సహాయ సహకారాలు అందించడానికి ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తో మాట్లాడి, వారి పూర్తి సహాయ సహకారాన్ని కోరదామని, ఈ విషయంలో నేను కూడా బాధ్యత తీసుకుంటానని హామీ ఇచ్చారు. అంతకుముందు కొమ్మినేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో 157 వ, గాంధీ జయంతి సందర్భంగా మేకల మల్లిబాబు యాదవ్ తో కూడి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుజ్జర్లపూడి రాంబాబు, జిల్లా కార్యదర్శి షేక్ ఫతే మహమ్మద్, జిల్లా నాయకులు తోటకూరి శివయ్య, జి.గబ్రు నాయక్ తదితరులు గాంధీ చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా" సర్ " కార్యక్రమాన్ని గ్రామంలో 100 విజయవంతం చేసినందుకు బిఎల్ఓ లు శంకర్, సొందుబి, అరుణ, పారిశుద్ధ్య సిబ్బందిని శాలువాలతో సత్కరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రటరీ జి.శంకర్, మాజీ సర్పంచ్ మూడు కృష్ణ ప్రసాద్, మాజీ ఉపసర్పంచ్ కొమ్మినేని శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వీరభద్రరావు, తోటకూరి భద్రయ్య, పాటిబండ్ల ప్రసాద్, భూక్యా నాగేంద్రబాబు, బాదావత్ నాగరాజు, శీలం పుల్లయ్య, దండగల దేవేంద్ర, దొడ్ల పరమేష్, బొమ్మ గాని శ్రీను, దేరంగుల తిరపయ్య, తురకబిక్షం, దిండిగల శబరి, జన్నారపు లింగయ్య, గ్రామ ప్రజలు, అంగన్వాడి టీచర్లు, పంచాయతీ సిబ్బంది, పాల్గొన్నారు

# జింకలగూడెంలో పోలీసుల కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**25 వాహనాలు సీజ్**

**ప్రతి ఇంటినీ క్షుణ్ణంగా తనిఖీ చేసిన పోలీసులు**

**అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు డీఎస్పీ**

**బూర్గంపహాడ్, ప్రభాత వార్త:**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఆదేశాల మేరకు పాల్వంచ డీఎస్పీ శ్రీ సతీష్ ఆధ్వర్యంలో బూర్గంపహాడ్ మండల పరిధిలోని జింకలగూడెం గ్రామంలో శుక్రవారం తెల్లవారుజామున పోలీసులు కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలకు అడ్డుకట్ట వేయడంతో పాటు అనుమానిత వ్యక్తుల కదలికలు, అక్రమ కార్యకలాపాలపై నిఘా పెంచే లక్ష్యంతో ఈ తనిఖీలు చేపట్టారు. పోలీసులు ప్రత్యేక బృందాలుగా ఏర్పడి గ్రామంలోని ప్రతి ఇంటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. గ్రామంలో అనుమానిత వ్యక్తులు ఎవరైనా ఉన్నారా, అక్రమ కార్యకలాపాలకు పాల్పడుతున్నారా అనే అంశాలపై ఆరా తీశారు. అదే సమయంలో వాహనాలను కూడా తనిఖీ చేసి, సరైన ధ్రువపత్రాలు లేని 25 వాహనాలను సీజ్ చేశారు. వాహనదారులు నిబంధనలు పాటిస్తూ అన్ని రకాల పత్రాలను వెంట ఉంచుకోవాలని పోలీసులు సూచించారు. ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో పాల్వంచ సీఐ సతీష్, బూర్గంపహాడ్ మండల ఎస్సైలు మేడా ప్రసాద్, నాగభిక్షం, రామ్మూర్తి, పాల్వంచ టౌన్ ఎస్సైలు నాగరాజు, విజయ, పాల్వంచ రూరల్ ఎస్సై సురేష్, ములకలపల్లి ఎస్సై మధుప్రసాద్‌తో పాటు డాగ్ స్క్వాడ్ సిబ్బంది, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు. అక్రమ కార్యకలాపాలపై సమాచారం ఇవ్వాలిఈ సందర్భంగా పాల్వంచ డీఎస్పీ సతీష్ మాట్లాడుతూ గ్రామాల్లో ఎవరైనా గంజాయి సేవించడం, గంజాయి లేదా ఇతర నిషేధిత పదార్థాలను అక్రమంగా రవాణా చేయడం, పశువుల అక్రమ రవాణాకు పాల్పడటం వంటి కార్యకలాపాలకు పాల్పడుతున్నట్లు సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలకు సూచించారు. ప్రజల సహకారంతో గ్రామాల్లో శాంతిభద్రతలను మరింత పటిష్ఠంగా పరిరక్షించవచ్చని తెలిపారు. మూఢనమ్మకాలకు దూరంగా ఉండాలిచేతబడి, బాణామతి వంటి మూఢనమ్మకాలను ప్రజలు నమ్మవద్దని డీఎస్పీ సూచించారు. మూఢనమ్మకాల పేరుతో ఎవరినీ వేధించడం, హింసించడం, ఇబ్బందులకు గురిచేయడం చేయరాదని స్పష్టం చేశారు. ఇలాంటి ఘటనలు తమ దృష్టికి వస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించాలివాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన అన్ని ధ్రువపత్రాలను తప్పనిసరిగా కలిగి ఉండాలని డీఎస్పీ సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కార్లు తదితర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నిబంధనలను పాటిస్తూ ప్రమాదాలను నివారించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని గాంధీ విగ్రహం ముందు నిరసన



**నేలకొండపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త**

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లోని గాంధీ విగ్రహం ముందు జర్నలిస్టులు శుక్రవారం నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజె (ఐజెయు) జిల్లా ఉపాధ్యక్షులు పోలంపల్లి నాగేశ్వరరావు మాట్లాడుతూ సమాజంలోని సమస్యలపై నిరంతరం పోరాడుతున్న జర్నలిస్టులు సొంత ఇళ్లు లేక ఇబ్బందులు పడుతున్నారని, గత ప్రభుత్వాల నుంచి ఇళ్ల స్థలాలు ఇస్తామని హామీ ఇస్తున్నా ఇప్పటి వరకు అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హులైన ప్రతి జర్నలిస్టులకు ఇళ్ల స్థలం, అలాగే హెల్త్ కార్డు లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు జర్నలిస్టులకు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యూజె జిల్లా కమిటీ సభ్యులు పెంటమళ్ల కోటయ్య, సీనియర్ జర్నలిస్టు అత్తులూరి హనుమంతరావు,, నాయకులు రేగూరి శ్రావణ్ కుమార్, వడ్డముడి వెంకటేశ్వర్లు, మల్లెబోయిన ఉపేందర్, నంద్యాల శివాజీ, పంబారవి, పి.సూర్య, పి. శ్రీనివాసరావు, టి. ఉపేందర్, సంజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గోపాల్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన 20 కుటుంబాలు

**కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త:**



తెలంగాణ రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ సభ్యులు రామ్ రెడ్డి గోపాల్ రెడ్డి సమక్షంలో కామేపల్లి, రామకృష్ణాపురం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖల ఆధ్వర్యంలో పాత లింగాల గ్రామంలో 20 బిఆర్ఎస్ కుటుంబాలు కాంగ్రెస్ పార్టీలో శుక్రవారం చేరాయి. బిఆర్ఎస్ పార్టీ కామేపల్లి గ్రామ శాఖ ఉపాధ్యక్షులు అజ్మీర కుమార్, మాజీ వార్డు సభ్యురాలు అజ్మీర ఉమాదేవి, అజ్మీర కృష్ణ, ఆర్కెపురం గ్రామానికి మాజీ వార్డ్ మెంబర్ అజ్మీర నగేష్, అజ్మీర రవి లు బిఆర్ఎస్ కు రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి గింజల నరసింహారెడ్డి వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారిని ఉద్దేశించి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని, ప్రజా పాలన లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. అందరూ కష్టపడి పనిచేసి రాబోయే గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ, అలాగే స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు, మాజీ ఎంపిటిసి సభ్యులు రామ్ రెడ్డి జగన్నాథ్ రెడ్డి, ఇల్లందు మార్కెట్ కమిటీ డైరెక్టర్ మా లోత్ బావు సింగ్, రామకృష్ణాపురం సర్పంచ్ అజ్మీర ద్వాలి చిన్న, కామేపల్లి మాజీ సర్పంచ్ అజ్మీర రాందాస్ నాయక్, నెమలిపురి సర్పంచ్ భూక్య బలరాం నాయక్, కామేపల్లి, రామకృష్ణాపురం గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సీతారాములు, సూధనపు కోటయ్య, యూత్ కాంగ్రెస్ నాయకులు అజ్మీర శివ, ఉప సర్పంచ్ అజ్మీర నాగమణి, రవి, పాలకవర్గ సభ్యులు ఏనూటి శ్రీను, ఉప సర్పంచ్ మల్లెల వసంతరావు, పొన్నెకల్లు గ్రామ శాఖ అధ్యక్షులు వల్లభనేని అశోక్, సురేష్, పర్షియా తదితరులు పాల్గొన్నారు.

# గాంధీజీ ఆశయాల సాధనకు గ్రామ స్వరాజ్యమే మార్గం

**ఎంపీడీవో సోంలాల్, ఏపీఎం వెంకట రామారావు**



**కామేపల్లి, అక్టోబర్ 2 ప్రభాతవార్త :**

జాతిపిత మహాత్మా గాంధీ జయంతి సందర్భంగా కామేపల్లి లో శుక్రవారం అజంతా మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే. ఉషశ్రీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఎంపీడీవో డి. సోంలాల్, తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ప్ ) ఏపీఎం ఎం. వెంకట్రామారావు మాట్లాడా రు. గాంధీజీ ఆశయాలను కొనసాగించేందుకు గ్రామాల్లో ప్రజల భాగస్వామ్యాన్ని మరింత పెంపొందించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామసభలను బలోపేతం చేయడం, స్థానిక సమస్యలను ప్రజల భాగస్వామ్యంతో పరిష్కరించుకోవడం, మహిళలకు సముచిత ప్రాధాన్యత కల్పించడం, పేద కుటుంబాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరచడం, స్వయం సహాయక సంఘాలను బలోపేతం చేయడం ద్వారా గ్రామ స్వరాజ్య సాధనకు కృషి చేయాలని పిలుపుని చ్చారు. పారిశుధ్యం, పరిశుభ్రమైన తాగునీరు, ఆరోగ్యం, విద్య, పోషణ, పర్యావరణ పరిరక్షణ, గ్రామీణ ఉపాధి, స్వావలంబన వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. గ్రామాల్లో అందుబాటులో ఉన్న సహజ, మానవ వనరులను సద్వినియోగం చేసుకుని ప్రతి కుటుంబం ఆర్థికంగా అభివృద్ధి చెందేలా సమిష్టిగా కృషి చేయాలని అన్నారు. తెలంగాణ గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో మహిళా స్వయం సహాయక సంఘాలు, గ్రామ సమాఖ్యలు గ్రామీణ పేదరిక నిర్మూలనలో కీలక పాత్ర పోషిస్తున్నాయని, గాంధీజీ కలలుగన్న స్వావలంబన గ్రామాల నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. "నా గ్రామం – నా బాధ్యత" అనే భావనతో ప్రతి పౌరుడు గ్రామాభివృద్ధిలో భాగస్వామి కావాలని, సత్యం, అహింస, సేవ, సమానత్వం, స్వావలంబన వంటి గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని ఆయన పేర్కొన్నారు. ఈ సమావేశంలో మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు కే.ఉషశ్రీ, కార్యదర్శి సరోజిని, కోశాధికారి శ్రావణి, సీసీలు చైతన్య, పుష్ప, సుభద్ర, సరోజిని, నాగమణి, ఉపేంద్ర, కౌసల్య, వంశీ పాల్గొన్నారు.

# ఘనంగా గాంధీ, శాస్త్రి జయంతి వేడుకలు

**భద్రాచలంక్రైమ్, ప్రభాతవార్త:**



మహాత్మా గాంధీ, మాజీ ప్రధాని లాల్‌బహాదూర్ శాస్త్రి జయంతి వేడుకలను భద్రాచలం మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఎంవీఐ సంగం పుల్లయ్య ఆధ్వర్యంలో గాంధీజీ, శాస్త్రిజీ చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్యాలయ సిబ్బంది ప్రార్థనలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంవీఐ సంగం పుల్లయ్య మాట్లాడుతూ గాంధీజీ చూపిన సత్యం, అహింసా మార్గాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. దేశ సేవలో లాల్‌బహాదూర్ శాస్త్రి అందించిన స్ఫూర్తి చిరస్మరణీయమన్నారు. ఆయన ఇచ్చిన "జై జవాన్.. జై కిసాన్" నినాదం నేటికీ ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. గాంధీజీ, శాస్త్రిజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని విధుల్లో నిబద్ధతతో పనిచేయాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సంస్థల పరిరక్షణకు పోరాడాలి

**భద్రాచలం క్రైమ్, అక్టోబరు 2(ప్రభాతవార్త):**

విద్యుత్ సంస్థలను ప్రభుత్వ ఆధీనంలోనే కొనసాగిస్తూ ప్రజలకు నాణ్యమైన సేవలు అందించాలని టీజీయూఈఈయూ రాష్ట్ర నాయకులు బొల్లి వెంకటరాజు డిమాండ్ చేశారు. విద్యుత్ రంగంలో ప్రైవేటీకరణ, కార్పొరేట్ సంస్థలకు ప్రాధాన్యం కల్పించే విధానాలను ఉద్యోగులు, కార్మికులు, ప్రజలు ఐక్యంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. నూతన విద్యుత్ చట్టం అమలుతో ప్రభుత్వ విద్యుత్ సంస్థలపై ప్రతికూల ప్రభావం పడే అవకాశం ఉందన్నారు. విద్యుత్ రంగం లాభాపేక్షతో కాకుండా ప్రజా అవసరాలను దృష్టిలో పెట్టుకుని పనిచేయాల్సిన రంగమని పేర్కొన్నారు. కార్మికులు పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను హరించే విధానాలను కేంద్ర ప్రభుత్వం ఉపసంహరించుకోవాలని కోరారు. ఉద్యోగ భద్రత, వేతనాలు, పని పరిస్థితుల పరిరక్షణకు కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యుత్ సంస్థల పరిరక్షణ, కార్మిక హక్కుల సాధన కోసం డిసెంబరు 1, 2, 3 తేదీల్లో ఢిల్లీలో నిర్వహించనున్న ఆందోళనలో విద్యుత్ ఉద్యోగులు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కె. బ్రహ్మాచారి, కొలగాని రమేష్, కునూరాజు శ్రీనివాస్, పులి గణేష్, వర్మ, కార్యదర్శి పదిలం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పామాయిల్ ఫ్యాక్టరీ వద్ద రైతు సంఘ నాయకుల ధర్నా

దమ్మపేట, అక్టోబర్ 2, ప్రభాతవార్త:



పామాయిల్ దిగుమతి సుంకాల తగ్గింపు ఫలితంగా టన్నుకు రూ.384 తగ్గటాన్ని నిరసిస్తూ శుక్రవారం తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో అప్పారావుపేట ఫ్యాక్టరీ ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని మేనేజర్ నాగబాబుకు అందజేశారు. ఈ సందర్భంగా దొడ్డాలక్ష్మీ నారాయణ మాట్లాడుతూ పాలకులు అవలంబిస్తున్న వ్యవసాయ వ్యతిరేక విధానాలు ఫలితంగా అనేక రకాల పంటలకు గిట్టుబాటు ధర లేని పక్షంలో దమ్మపేట అశ్వారావుపేట మండలాల్లో గత 40 సంవత్సరాల నుండి సామాన్య రైతు నుండి పెద్ద రైతుల వరకు పామాయిల్ పంట ను నమ్ముకుని సాగు చేస్తున్నారని అన్నారు. మోడీ అవలంబిస్తున్న తిరోగమన వ్యవసాయ విధానాల వలన నేడు పామాయిల్ సాగు ప్రమాదంలో పడిందని, ట్రంపు చెప్పినట్లు మోడీ మనదేశంలో వ్యవసాయ రంగంలో దిగుమతి సుంకాలు పూర్తిగా ఎత్తివేయడానికి నిర్ణయించుకున్నారని ఫలితంగా పామాయిల్ రేటు పతనావస్థలో ఉన్నదని అన్నారు. పామాయిల్ రంగాన్ని రక్షించడం కోసం రైతులంతా ఐక్యంగా ఉద్యమించటమే మార్గమన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి శ్రీనివాసరావు, పిట్టల అర్జున్, మురహరి రఘు, రామకృష్ణ, బాబూరావు, నరేంద్ర పాల్గొన్నారు.

# కేసీఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

దమ్మపేట, అక్టోబరు 2 ప్రభాతవార్త:



పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాల ద్వారా ఆర్థిక భరోసా కల్పించి నేటికీ 12సంవత్సరాలు ఐన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కేసీఆర్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తూ బిఆర్ఎస్ జిల్లా మాజీ అధ్యక్షులు రేగ కాంతారావు, నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరావు సూచన మేరకు దమ్మపేట మండల కేంద్రంలో మాజీ మండల అధ్యక్షులు దొడ్డా రమేష్ ఆధ్వర్యంలో కేసీఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం చేసారు. ఈ క్రమంలో నాయకులు మాట్లాడుతూ తెలంగాణలో నిరుపేద ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక సహాయం అందించి, బాల్య వివాహాలను అరికట్టేందుకు మాజీ ముఖ్యమంత్రి కెసిఆర్ 2014లో అక్టోబర్ 2న "కళ్యాణ లక్ష్మి" పథకాన్ని ప్రారంభించారన్నారు. ఈ పథకం ద్వారా లబ్ధిదారులకు ఒకే విడతలో రూ. 1,00,116 ఆర్థిక సహాయాన్ని ప్రభుత్వం అందించిందన్నారు. మరల కెసిఆర్ ముఖ్యమంత్రి ఐతే తప్ప తెలంగాణ బిడ్డల బాధలు పోవని, ముఖ్యమంత్రిగా కెసిఆర్ రావాలని ఎవత్ తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారని తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జున రావు, మాజీ ఉప సర్పంచ్ దారా యుగుందర్, మాజీ మండల ఉపాధ్యక్షులు గాజుబోయిన యేసు బాబు, రావూరి వీరయ్య, దారా శ్రీనివాసరావు, వెలుగోటి మహేష్, దారా రాము, ఉయ్యాల. లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

అశ్వారావుపేట రూరల్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలు ప్రవేశపెట్టి 12 సంవత్సరాలు పూర్తి కావస్తున్న నేపథ్యంలో అశ్వారావుపేట రింగ్ రోడ్‌లోని తెలంగాణ తల్లివిగ్రహం వద్ద మాజీ సిఎం కేసిఆర్ చిత్రపటానికి శుక్రవారం పాలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని అశ్వారావుపేట మండల బిఆర్ఎస్ పార్టీ కోర్డినేటర్ జూపల్లి రమణారావు ఆధ్వర్యంలో నిర్వహించగా నాయకులు మాట్లాడుతూ పేద కుటుంబాల్లోని ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించిన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ వంటి సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు మందపాటి మోహన్ రెడ్డి, యుఎస్ ప్రకాష్ రావు, సంక ప్రసాద్, నారం రాజశేఖర్‌చిప్పనపల్లి బజరయ్య తదితరులు పాల్గొన్నారు.

# అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న

## జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అని జేబీపీ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ యెర్రా కామేష్ అన్నారు. శుక్రవారం అశోక్‌నగర్ 3వ వార్డులో గణపతి నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా యువత ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ.. గణపతి ఉత్సవాల ముగింపులో అన్నదానం నిర్వహించడం అభినందనీయమన్నారు. కులమతాలకు అతీతంగా ప్రజలు పాల్గొనడం సంతోషకరమని, ఇలాంటి సేవా కార్యక్రమాలతో ప్రజల్లో ఐక్యత, సోదరభావం పెంపొందుతాయని తెలిపారు. యువత మరిన్ని సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గంధం మల్లికార్జునరావు, మాలోత్ వీరునాయక్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

## డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు

పాల్వంచ టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు తెలిపారు. శుక్రవారం పాల్వంచ కలెక్టరేట్ ధర్నాచౌక్‌లో టీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో జర్నలిస్టులు చేపట్టిన ఆందోళనకు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్నతో కలిసి కొత్వాల సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక చిన్న పత్రికలు, ఎంప్యానెల్‌లో ఉన్న ఎలక్ట్రానిక్ మీడి యా జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డులు అందుతున్నాయని పేర్కొన్నారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ నాయకులు జాగు వెంకటరత్నం, జనుమాల రమేష్, ఎస్. శ్రీనివాసరావు, బీవీ రమణారెడ్డి, అబ్బురాం, శంకర్‌తో పాటు కాంగ్రెస్ నాయకులు, జర్నలిస్టులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ప్రజా ప్రభుత్వం అండగా నిలుస్తుంది

## డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హామీ

కొత్తగూడెం టౌన్, అక్టోబర్ 2 ప్రభాతవార్త:



జర్నలిస్టుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని డీసీసీ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న హామీ ఇచ్చారు. జర్నలిస్టుల యూనియన్ జేఏసీ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ వద్ద నిర్వహించిన ధర్నాకు తోట దేవి ప్రసన్నతో పాటు కాంగ్రెస్ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పేద జర్నలిస్టుల కుటుంబాలకు ఇంటి స్థలాలు, అక్రిడిటేషన్ కార్డులు, ఇన్సూరెన్స్ తదితర సమస్యలను రాష్ట్ర గృహనిర్మాణ, రెవెన్యూ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగ సీతారాములు, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంతరావు, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు వీకెటి కార్తీక్, వై. శ్రీనివాస్ రెడ్డి, మంద హనుమంతు, ఎం. పెద్దబాబు, వై. వెంకటేశ్వరరావు, కొండా వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

## పక్కా ప్రణాళికలతోనే గ్రామాభివృద్ధి

## అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందాలి

## అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

ములకలపల్లి, అక్టోబర్ 2 (ప్రభాతవార్త):



మహాత్మా గాంధీ ఆశయాలు, సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు సమన్వయంతో పనిచేసి గ్రామాలను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లాలని అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పిలుపునిచ్చారు. గాంధీ జయంతిని పురస్కరించుకుని గురువారం ములకలపల్లి మండలంలోని జగన్నాధపురం రైతువేదిక, సీతాయిగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రభుత్వం నూతనంగా ప్రారంభించిన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీతో పాటు 'వి.బి.జి.రామ్.జి' గ్రామసభలను నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.గ్రామాల అభివృద్ధికి అవసరమైన అంశాలను ముందుగానే గుర్తించి ప్రత్యేక ప్రణాళికలు రూపొందించాలని ఎమ్మెల్యే సూచించారు. ప్రజలు, ప్రజాప్రతినిధులు కలిసి రూపొందించిన అభివృద్ధి ప్రణాళికలను తన దృష్టికి తీసుకువస్తే వాటి అమలుకు పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో రాజకీయాలకు తావులేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాల ఫలాలు అందేలా అధికారులు, ప్రజాప్రతినిధులు బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు.

**గుడిసెలు లేని నియోజకవర్గమే లక్ష్యం:**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో ఎలాంటి స్వార్థ ప్రయోజనాలకు తావులేకుండా నిజమైన పేదలకు ఇళ్లు అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గాన్ని గుడిసెలు లేని నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ లక్ష్య సాధనకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు.

**విద్య, వైద్యానికి ప్రాధాన్యత:**

అనంతరం కమలాపురం, గుట్టగూడెం గ్రామపంచాయతీల్లో నిర్వహించిన గ్రామసభల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ప్రజల జీవన ప్రమాణాలతో ముడిపడి ఉన్న విద్య, వైద్య రంగాలకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో అవసరమైన వసతులు కల్పించి నాణ్యమైన విద్య అందేలా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. గ్రామాల్లో మెరుగైన వైద్య సేవలు అందించడంతో పాటు ప్రతి ఇంటికీ పరిశుభ్రమైన తాగునీరు అందించేందుకు 'హర్ ఘర్ జల్' కార్యక్రమాన్ని వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మండల అధ్యక్షులు జహీర్, తాండ్ర ప్రభాకర్‌రావు, కారం సుధీర్, సర్పంచులు కుంజా వినోద్, కారం చంద్రలేఖ, రాములు, తహసీల్దార్ స్వాతిబిందు, ఎంపీడీవో సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మీ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాగమయి

పెనుబల్లి, అక్టోబర్ 2, ప్రభాతవార్త



పెనుబల్లి మండలం మండాలపాడు గ్రామానికి చెందిన లబ్ధిదారులు రాచూరి వెంకటరమణ, పగిడిపల్లి వెంకటరమణ, పొద్దుటూరి జ్యోతి లకు కల్యాణ లక్ష్మీ పథకం ద్వారా మంజూరైన చెక్కులను సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు ఎమ్మెల్యే కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూపేద, మధ్యతరగతి కుటుంబాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తూ సంక్షేమ పథకాలను సమర్థవంతంగా అమలు చేస్తోందని తెలిపారు.అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండాలపాడు సర్పంచ్ గాయం రమేష్, జిల్లా దిశ కమిటీ సభ్యులు కిషోర్ పోతురాజు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి

**సిపిఎం, సిఐటియు డిమాండ్**

పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ




సాక్షి గా సిఐటియు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ధర్నా ప్రదర్శన కార్యక్రమం నిర్వహించారు. సిపిఎం వి. ఎం.బంజర్ టౌన్ కార్యదర్శి చిట్టి మొదల కృష్ణ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో సిపిఎం ఖమ్మం జిల్లా కమిటీ సభ్యులు చలమల విఠల్ రావు పాల్గొని మాట్లాడుతూ, కేంద్ర ఎన్నికల ప్రధాన కమిషనర్ జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలి అని డిమాండ్ చేశారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ గా ఉండి సర్ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వం బిజెపికి తొత్తుగా పనిచేసే, భారత ప్రజాస్వామ్యానికి కీలకమైన ఓటు హక్కును రద్దు చేసే, లక్షలాది ఓట్లను రద్దు చేసిన దానిలో ప్రధమ భూమిక వహించిన జ్ఞానేష్ కుమార్ తక్షణమే రాజీనామా చేసి, ఎలక్షన్ కమిషన్ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి తప్పుకోవాలని డిమాండ్ చేశారు. సిపిఎం, వి.ఎం.బంజర్ టౌన్ కార్యదర్శి చిట్టి మొదల కృష్ణ, సిపిఎం మండల కమిటీ సభ్యుడు నల్లమల అరుణ్ ప్రతాపు, సిఐటియు హమాలి యూనియన్ నాయకులు మిద్దె స్వామి, మల్లెల వెంకటేశ్వరరావు, కలకోట అప్పారావు, నాగయ్య, నరసింహారావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు .

## రాథోని లిఫ్ట్ ను రైతులతో కలిసి ప్రారంభించిన కనగాల సాంబశివరావు

పెనుబల్లి, అక్టోబర్ 02, ప్రభాతవార్త

పెనుబల్లి మండల కేంద్రంలోని రాథోని లిఫ్ట్ ను తెలుగుదేశం పార్టీ రాష్ట్ర నాయకులు కనకాల సాంబశివరావు శుక్రవారం రైతుల సమక్షంలో ఘనంగా పున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రాథోని లిఫ్ట్ ట్రాన్స్ఫార్మర్లను పగలకొట్టి రెండుసార్లు దొంగలు ఎత్తుకెళ్లటం చాలా దురదృష్టకరమని ప్రభుత్వం నుంచి రావాల్సిన ట్రాన్స్ఫార్మర్లు ఆలస్యం కావడం, ఈ సమయంలో రైతులకు మరింత నష్టం జరుగుతుందని అన్నారు. అయితే ప్రస్తుతం రాథోని ఆయకట్టు రైతులు సుమారు 1500 నుంచి 2000 వేల ఎకరాలు వరి సాగు చేస్తున్నారని ఏ ఒక్క ఎకరం కూడా ఎండిపోకుండా ఉండాలనే లక్ష్యంతో స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి దంపతులకు, సమాచారం ఇచ్చి వారి అనుమతి మేరకు 2 లక్షల 50 వేల రూపాయల సొంత నిధులతో



750 కే.వి ట్రాన్స్ఫార్మర్ అద్దెకు తెప్పించి ఏర్పాటు చేయటం నాకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. ఇంతలో సాగర్ కాలవలో నీళ్ల ఆగిపోవడం వల్ల ఈ విషయాన్ని రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు దృష్టికి తీసుకువెళ్లగా వెంటనే గోదావరి జలాలను సాగర్ కాలువకు అనుసంధానించి నీటినివిడుదల చేయడం జరిగిందని ,ఇలా ఉండగా అప్పటికే వందల సంఖ్యలో ఉన్న రైతులందరూ, కమిటీ సభ్యులు కలిసి 2.50 లక్షల సొంత నిధులతో ట్రాన్స్ఫార్మర్ అద్దెకు ఇప్పించిన దాత కనగాల సాంబశివరావు చేతుల మీదుగా ప్రారంభప చేశారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ, ఎలక్ట్రికల్ సిబ్బంది, గంగదేవి పాడు రైతులు, పెనుబల్లి రైతులు. వి ఎం బంజర రైతులు, ఎద్ద బంజరు రైతులు, రామచంద్ర రావు బంజర్ రైతులు, బయన్నగూడెం రైతులు, వారి వారి ప్రతినిధులు, రాథోని లిఫ్ట్ ఆయకట్టు రైతులు, కమిటీ సభ్యులు.., రైతు ప్రతినిధులు, పొన్నగంటి వాణిపతిరావు, అన్నపురెడ్డి శ్రీనివాస్ (ఎఎస్ఆర్), జిల్లెల్ల శ్రీనివాస్ (జెఎస్ఆర్), మాంజా, కమిటీ ఉపాధ్యక్షులు చిలుకు బత్తుల చెన్నారావు, కమిటీ సభ్యులు, బొర్రా మల్లయ్య, వంగా ప్రసాద్, అన్నపురెడ్డి లక్ష్మయ్య , జిల్లెల్ల నరసింహస్వామి, బొర్రా రవి, బొర్రా బాబు. లిఫ్ట్ ఆపరేటర్ అన్నపురెడ్డి మారేశ్వరరావు, వంగా కృష్ణారావు, తెలుగుదేశంనాయకులు, రాజేశ్వరరావు, ఎం డి బాబు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, ఇతర అన్ని రాజకీయ పక్షాల రైతులు, కార్యకర్తలు, అభిమానులు, ఆయకట్టు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కల్లూరు మున్సిపాలిటీలో ఘనంగా గాంధీ జయంతి వేడుకలు

కల్లూరు, అక్టోబర్ 02, ప్రభాతవార్త



జాతిపిత మహాత్మా గాంధీజీ జయంతిని పురస్కరించుకుని కల్లూరు మున్సిపాలిటీ కార్యాలయంలోవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ ఛైర్మన్ దారావత్ మోహన్ నాయక్ , మున్సిపల్ కమిషనర్ జి. సాయి కృష్ణ రెడ్డి మహాత్మా గాంధీజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ దారావత్ మోహన్ నాయక్ మాట్లాడుతూ, మహాత్మా గాంధీజీ చూపిన సత్యం, అహింస, శాంతి మార్గాలు ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. గాంధీజీ కలలుగన్న స్వచ్ఛమైన, పరిశుభ్రమైన సమాజాన్ని నిర్మించేందుకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రజల భాగస్వామ్యంతోనే పట్టణాన్ని మరింత పరిశుభ్రంగా, అభివృద్ధి చెందిన మున్సిపాలిటీగా తీర్చిదిద్దగలమని పేర్కొన్నారు. కమిషనర్ సాయి కృష్ణ రెడ్డి మాట్లాడుతూ గాంధీజీ స్వచ్ఛతకు ఎంతో ప్రాధాన్యత ఇచ్చారు. పరిశుభ్రత అనేది కేవలం పారిశుద్ధ్య సిబ్బంది బాధ్యత మాత్రమే కాదు.. ప్రతి పౌరుడి బాధ్యత అని అన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడంతో పాటు తడి, పొడి చెత్తను వేర్వేరుగా అందించి మున్సిపాలిటీకి సహకరించాలని ప్రజలను కోరారు. గాంధీజీ ఆశయాలను ఆచరణలో పెట్టడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. అనంతరం మున్సిపల్ అధికారులు, సిబ్బంది గాంధీజీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని పట్టణ అభివృద్ధి, పారిశుద్ధ్య పరిరక్షణలో సమష్టిగా పనిచేయాలని ప్రతిజ్ఞ చేశారు. వైస్ ఛైర్మన్ శీలం కోటేశ్వరి కృష్ణారెడ్డి, కౌన్సిలర్స్ జిల్లెల్ల స్వాతి, బీరెల్లి మాధవరావు, దాసరి సుధారాణి, పెద్దబోయిన లక్ష్మీ నరసింహారావు, యాసా నాగమణి శ్రీకాంత్, ఉబ్బన రాంబాబు,గుండ్ల పుల్లారావు, మున్సిపల్ అధికారులు, మేనేజర్ నందిశెట్టి నాగేశ్వరరావు, మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## దమ్మపేటలో వీబీజీరామ్‌జీ పథకంపై గ్రామసభ

దమ్మపేట, రూరల్ అక్టోబర్ 02 ప్రభాత వార్త :

దమ్మపేట గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం వీబీజీ రామ్ జీ పథకంపై గ్రామసభ నిర్వహించారు. సర్పంచ్ పగడాల రమాదేవి, ఉప సర్పంచ్ ఆంగోతు శ్రీనివాసరావు, కార్యదర్శి కొల్లు దుర్గారావు అధ్యక్షతన జరిగింది. తొలుత గాంధీ జయంతిని పురస్కరించుకుని మహాత్మా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా సర్పంచ్ రమాదేవి మాట్లాడుతూ గ్రామ స్వరాజ్యమే మహాత్మా గాంధీ ఆశయమని, గ్రామాలు స్వయం సమృద్ధి సాధించే దిశగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. అనంతరం నూతన ఉపాధి హామీ పథకంలోని మార్పులు, పని దినాల పెంపు, వేతనాలు, గ్రామాల్లో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, కొత్తగా ఉపాధి కార్డుల మంజూరు తదితర అంశాలను కార్యదర్శి దుర్గారావు, ఫీల్డ్ అసిస్టెంట్ వెంకటేష్ వివరించారు.గ్రామసభలో ప్రధానంగా దమ్మపేట బస్టాండ్ అభివృద్ధి అంశం చర్చకు వచ్చింది. విశాలమైన బస్టాండ్ నిర్మించాలని, అనుమతులు లేకుండా నిర్మించిన పెట్రోల్ బంకు నిర్మాణాలను కోర్టు ఆదేశాల మేరకు తొలగించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు. భవిష్యత్తులో బస్సుల రాకపోకలు పెరిగే అవకాశం ఉన్నందున ప్రయాణికులకు, ముఖ్యంగా మహిళలకు భద్రత కల్పించేలా బస్టాండ్‌ను అభివృద్ధి చేయాలని వినతిపత్రాలు అందజేశారు.ఈ అంశంపై కాంగ్రెస్ నాయకుడు చిన్నశెట్టి యుగంధర్ మాట్లాడుతూ బస్టాండ్ అభివృద్ధికి ఎమ్మెల్యే జారే ఆదినారాయణ రూ.90 లక్షలు సమకూర్చారని, బస్టాండ్‌లో అసాంఘిక కార్యకలాపాల నివారణకు ప్రహరీ నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు.పగడాల రాంబాబు మాట్లాడుతూ బస్టాండ్‌లోని పెట్రోల్ బంకు తొలగింపు తమ పరిధిలో లేదని, అది ఆర్టీసీ సంస్థ పరిధిలోని అంశమని పేర్కొన్నారు.అప్పికుంట చెరువు వరద నీరు మోడల్ కాలనీ, గాయత్రి నగర్, అర్బన్ కాలనీ జంక్షన్ రోడ్లను ముంచకుండా కాలువ నిర్మించి రాంజికుంట మీదుగా కోమలచెరువుకు మళ్లించాలని గట్ల నాగరాజు కోరారు.ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, గ్రామస్తులు, అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, పత్రికా విలేకరులు తదితరులు పాల్గొన్నారు.



## కల్యాణ లక్ష్మికి 12 ఏళ్లు.. పేదల సంక్షేమంలో కేసీఆర్ ముద్ర

**కాంగ్రెస్ పాలనలో పథకం అమలుపై నిర్లక్ష్యం: మెచ్చా నాగేశ్వరరావు**

దమ్మపేట రూరల్ అక్టోబర్ 2 ప్రభాత వార్త :

పేదింటి ఆడబిడ్డల పెళ్లిళ్లకు ఆర్థిక భరోసా కల్పించిన కల్యాణ లక్ష్మి పథకం ప్రారంభమై 12 ఏళ్లు పూర్తయిన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ అశ్వారావుపేట నియోజకవర్గ ఇంచార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు మాట్లాడారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకం ద్వారా ఇప్పటివరకు 12.71 లక్షల కుటుంబాలకు రూ.11,130 కోట్ల ఆర్థిక సహాయం అందిందన్నారు.నిరుపేద కుటుంబాల ఆడబిడ్డల పెళ్లిళ్లకు అండగా నిలవాలనే లక్ష్యంతో 2014 అక్టోబర్ 2న కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాలను ప్రారంభించారని గుర్తుచేశారు. తొలుత రూ.51 వేలుగా ఉన్న ఆర్థిక సాయాన్ని రూ.1,00,116కు పెంచిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిదేనన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన తులం బంగారం హామీని అమలు చేయకుండా పేదలను నిరాశకు గురిచేస్తోందని విమర్శించారు.



మరోవైపు కల్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలో జాప్యం వల్ల గడువు ముగిసిన చెక్కులు అందుతున్న ఘటనలు లబ్ధిదారులను ఇబ్బందులకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.ప్రభుత్వం వెంటనే పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించి, గడువు ముగిసిన చెక్కుల స్థానంలో కొత్త చెక్కులు లేదా నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు తులం బంగారం అందించాలని, లేనిపక్షంలో పేదల పక్షాన బీఆర్ఎస్ ఉద్యమం చేపడుతుందని మెచ్చా నాగేశ్వరరావు హెచ్చరించారు.